# భారత శక్తి®

Published from Hyderabad, Kadapa, Guntur, Kurnool, Khammam, Vijayawada & Warangal

సంపుటి - 20 | సంచిక - 255 | హైదరాబాద్ | శనివారం 04-04-2026 | పేజీలు : 12 | వెల : 1.00



11లో

ఇంధన కొరతతో 4 గంటలకే ఆఫీస్ క్లోజ్..
బంగ్లాదేశ్ కీలక నిర్ణయాలు





## సంజు శాంసన్ రియల్ ప్లేయర్
## పీఎం మోదీ 11లో

- టీ20 ప్రపంచకప్‌లో అద్భుత ప్రదర్శన చేసిన సంజూ శాంసన్‌పై ప్రధాని మోదీ ప్రశంసలు
- కీలక నాకౌట్ మ్యాచ్‌లలో శాంసన్ అత్యుత్తమ ఆటతీరు కనబరిచాడని కొనియాడిన ప్రధాని
- టోర్నీలో 321 పరుగులతో ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్‌గా నిలిచిన సంజూ
- ఒకే ఎడిషన్‌లో అత్యధిక పరుగులు చేసిన భారతీయుడిగా కోహ్లీ రికార్డు బద్దలు

## 2047 నాటికి తెలంగాణను
# టెక్స్‌టైల్ రాజధానిగా మారుస్తాం

- టెక్స్‌టైల్ రంగంలో పెట్టుబడిదారులకు పూర్తి సహకారం అందిస్తామని సీఎం హామీ
- తెలంగాణలో తయారైన వస్త్రాలను ప్రపంచమంతా ధరించేలా చేస్తామన్న రేవంత్
- సినిమా పరిశ్రమ అవసరాలను స్థానికంగా తీర్చేలా ప్రోత్సాహం
- నాణ్యమైన పత్తి, మానవ వనరులు రాష్ట్రానికి ప్రధాన బలమని వెల్లడి

11లో





11లో

## అమెరికా ఎఫ్35 యుద్ధ విమానం కూల్చివేత?
# పైలట్ కోసం ముమ్మర గాలింపు

- ఇరాన్‌లో కూలిపోయిన ఎఫ్-35 పైలట్ కోసం అమెరికా గాలింపు
- బ్లాక్ హాక్ హెలికాప్టర్లతో వెదుకులాట.. విఫలమైన ప్రయత్నాలు
- అమెరికా పైలట్‌ను ఇరాన్ దళాలు అదుపులోకి తీసుకున్నట్లు కథనాలు
- రెండో అమెరికా ఎఫ్-35 ఫైటర్ జెట్‌ను కూల్చివేసినట్లు ప్రకటించిన ఇరాన్
- గత వారం కూడా ఎఫ్-16, డ్రోన్‌ను కూల్చివేసినట్లు తెలిపిన ఐఆర్‌జీసీ

## ఇరాన్ 'హిట్ లిస్ట్
# గల్ఫ్ దేశాల్లో వణుకు!

- అమెరికా దాడుల్లో తమ అతిపెద్ద వంతెన కూలిపోయిందన్న ఇరాన్
- ప్రతీకారంగా 8 గల్ఫ్ వంతెనల హిట్‌లిస్ట్ విడుదల చేసిన వైనం
- సౌదీ, యూఏఈ, కువైట్, ఖతార్‌లోని కీలక వంతెనలే లక్ష్యం
- పశ్చిమాసియాలో మరింత ముదురుతున్న యుద్ధ వాతావరణం

11లో



## కేరళలో రేవంత్ ప్రచారంపై
# కిషన్ రెడ్డి ఫైర్!



- కేరళలో రేవంత్ రెడ్డి గొప్పలు పలికారన్న కిషన్ రెడ్డి
- బీజేపీపై అక్కడ తప్పుడు ప్రచారం చేశారని ఆగ్రహం
- తెలంగాణకు ఏం చేశారని కేరళ వెళ్లి ప్రచారం చేశారని నిలదీత

11లో

# అమరావతికి దేశమంతా జై..
## వైసీపీ ఒక్కటే నై!



- అమరావతికి చట్టబద్ధత కల్పిస్తూ పార్లమెంట్ ఆమోదం
- నేడు ఉండవల్లిలో సీఎం చంద్రబాబు మీడియా సమావేశం
- వైసీపీ మినహా అన్ని పార్టీలు బిల్లుకు మద్దతు ఇచ్చాయని తెలిపిన చంద్రబాబు
- సహకరించిన ప్రధాని మోదీ, అమిత్ షాకు కృతజ్ఞతలు
- ఇకపై అమరావతిని ఎవరూ ఏమీ చేయలేరని స్పష్టం చేసిన సీఎం

11లో



11లో

## కార్బైడ్ మామిడిపై
# సజ్జనార్ హెచ్చరిక

- కృత్రిమంగా పండిస్తున్న మామిడి పండ్లతో జాగ్రత్తగా ఉండాలని సజ్జనార్ హెచ్చరిక
- కాల్షియం కార్బైడ్ వాడకం వల్ల తీవ్ర ఆరోగ్య సమస్యలని వెల్లడి
- సహజ, కల్తీ పండ్ల మధ్య తేడాలను గుర్తించాలని ప్రజలకు సూచన

## వాట్సాప్‌లో
# తెలంగాణ సర్కార్ సేవలు

- తెలంగాణలో ప్రభుత్వ సేవల కోసం ప్రత్యేక వాట్సాప్ చాట్‌బాట్ ప్రారంభం
- 80969 58096 నంబర్‌కు 'హాయ్' అని పంపితే సేవలు పొందే వీలు
- ప్రస్తుతం అందుబాటులోకి మీసేవ, హాల్ టికెట్లు, పన్నుల చెల్లింపు సేవలు
- వివిధ శాఖల సేవలను ఒకే వేదికపైకి తెచ్చి ప్రజలకు సులభతరం చేసే యోచన

11లో



భారత శక్తి

## రాష్ట్రాల్లో చట్టంగా మారుతున్న యూసీసీ

దేశవ్యాప్తంగా పలు రాష్ట్ర అసెంబ్లీలు యూనిఫాం సివిల్ కోడ్ బిల్లుకు వరుసగా ఇప్పుడు అది చట్టంగా మారనుంది. ఉమ్మడి పౌర స్మృతి (యూసీసీ) అవసరంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడారు.ఒకే కుటుంబంలో ఇద్దరికి భిన్నమైన నిబంధనలు వర్తించకూడదు. అసలు ఒకే ఇంట్లో రెండు విధానాలు ఎలా సాధ్యం?" అని ప్రధాని మోదీ ప్రశ్నించారు. ఒకవేళ ఒకే ఇంట్లోని కుటుంబంలో ఇద్దరు వ్యక్తులకు రెండు రకాల చట్టాలుంటే, ఆ ఇల్లు నడవదు" అని అన్నారు.చట్టం కూడా సమానత్వం గురించే మాట్లాడుతుందన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని మోదీ అన్నారు.ఈ బిల్లు మహిళలకు ప్రయోజనకరమని ప్రజావేదికల పైనా, మీడియాతోనూ, శాసనసభలోనూ మంత్రులు పదేపదే చెబుతున్నారు. ఈ బిల్లు ఆమోదం పొందాక, గుజరాత్‌లో మహిళల స్థితిగతులు, లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌ల గురించి కూడా చర్చ మొదలైంది.ఈ బిల్లు వల్ల మహిళలకు పెద్దగా ప్రయోజనం ఉండదని, పైగా సామాజిక సమస్యలు పెరుగుతాయని కొందరు నిపుణుల అభిప్రాయం. మరోవైపు, అణగారిన వర్గాల మహిళలకు ఈ బిల్లు వల్ల మేలు జరుగుతుందని మరికొందరు అంటున్నారు.యూనిఫాం సివిల్ కోడ్ బిల్లులో మహిళల కోసం ఉన్న ముఖ్యమైన నిబంధనలు ఏమిటి, వారికి ఎలాంటి కొత్త హక్కులు కల్పించబోతున్నారు?నిపుణులు ఏమంటున్నారు?ప్రతి మహిళకు వారసత్వ ఆస్తిలో సమాన వాటా లభిస్తుంది. మతం ఆధారంగా మహిళల కోసం ఎటువంటి ప్రత్యేక నిబంధనలు ఉండవుసామాజిక సంప్రదాయాల ప్రకారం ఇచ్చే విడాకులు కాకుండా, కోర్టు ద్వారా మంజూరయ్యే విడాకులు మాత్రమే చెల్లుబాటు అవుతాయి.వివాహం ప్రతి మతంలో వారి ఆచారాల ప్రకారం చేసుకోవచ్చు, కానీ వివాహం రిజిస్ట్రేషన్ చేయించుకోవడం తప్పనిసరి.లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌లో ఉన్న మహిళను భాగస్వామి వదిలేస్తే, ఆమెకు భరణం పొందే హక్కు ఉంటుంది, వారికి పుట్టిన బిడ్డకు వారసత్వ హక్కులు లభిస్తాయి.వారసత్వ ఆస్తికి సంబంధించి ఎటువంటి వీలునామా రాయకపోతే స్థిరాస్తులు, చరాస్తులలో మహిళకు సమాన హక్కు లభిస్తుంది.ఏ మతంవారైనా సరే ఒక భార్య ఉండగా రెండో వివాహం చేసుకోకూడదనే నియమం తీసుకొచ్చారు.భర్త విడిచిపెట్టిన మహిళలకు న్యాయం చేసే అంశం కూడా ఈ బిల్లులో ఉంది.కోర్టు ద్వారానే కచ్చితంగా విడాకులు తీసుకోవాలనే నిబంధన గురించి రిటైర్డ్ జడ్జి జ్యోత్స్నా యాజ్ఞిక్ మాట్లాడారు."యూనిఫాం సివిల్ కోడ్‌లో సామాజిక పద్ధతుల్లో ఇచ్చే విడాకులను అంగీకరించే బదులు, కోర్టు ద్వారానే విడాకులు తీసుకోవడం తప్పనిసరి చేశారు. అయితే ప్రస్తుత పరిస్థితిని గమనిస్తే, ఫ్యామిలీ కోర్టులలో ఇప్పటికే విడాకుల కేసులు భారీగా పెండింగ్‌లో ఉన్నాయి. అటువంటప్పుడు రాబోయే రోజుల్లో విడాకుల కేసుల భారం మరింత పెరుగుతుంది" అన్నారు యాజ్ఞిక్."ప్రస్తుతం చాలా కులాల్లో సామాజిక పద్ధతుల్లో జరిగే విడాకులు ఇకపై చెల్లకుండా పోతాయి. దీనివల్ల ఫ్యామిలీ కోర్టుల్లో కేసుల పరిష్కారానికి ఎక్కువ సమయం పడుతుంది. కొన్ని కేసుల్లో తక్కువ వయసున్న అమ్మాయిలు లేదా అబ్బాయిల విడాకుల పిటిషన్లు సరైనవే అయినప్పటికీ, ఇటువంటి పరిస్థితుల్లో కేసులు సుదీర్ఘకాలం కొనసాగుతాయి. దీనివల్ల విడాకుల తర్వాత తిరిగి వివాహం చేసుకునే అవకాశం చాలామందికి తగ్గిపోతుంది" అని జ్యోత్స్నా యాజ్ఞిక్ చెప్పారు."చాలా సమాజాలలో 'లేఖణి', 'సాటాపాటా' వంటి ఆచారాలు ఇంకా కొనసాగుతున్నాయి. ఇటువంటి సంప్రదాయ పద్ధతుల ద్వారా జరిగే విడాకుల ప్రక్రియ దుర్వినియోగమవుతున్నట్లు 2021 చివరిలో గుజరాత్ హైకోర్టులో జస్టిస్ జేబీ పార్దీవాలా, జస్టిస్ నానావతి ధర్మాసనం గుర్తించింది. అయినప్పటికీ, నేటికీ ఈ పద్ధతులు కొనసాగుతున్నాయి. తక్కువ చదువుకున్నవారు, ఆత్మగౌరవం కోసం విడాకులు తీసుకునే మహిళలు ఈ పద్ధతుల ద్వారా విడాకులు పొందినా స్వల్ప కాలంలోనే మరో వివాహం చేసుకోగలుగుతున్నారు. ఇప్పుడు కోర్టులలో ఇటువంటి కేసుల భారం పెరిగి, న్యాయమూర్తుల సంఖ్య తక్కువగా ఉంటే, కొన్ని కులాలకు చెందిన మహిళలు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుంది" అని ఆమె అభిప్రాయపడ్డారు."మహిళలకు అత్యంత ప్రమాదకరమైన నిబంధన ఏదైనా ఉందంటే, అది లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌కు గుర్తింపునివ్వడమే. ఈ సంబంధాలను రిజిస్ట్రేషన్ చేసుకోవడం తప్పనిసరి చేశారు. గతంలో లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌లో ఉండేవారు సమాజానికి భయపడేవారు. కానీ ఇప్పుడు బహిరంగంగా, చట్టబద్ధంగా ఇటువంటి సంబంధాల్లో ఉండవచ్చు. కొత్త తరంలో లివ్-ఇన్ రిలేషన్‌షిప్‌లకు ఈ విధంగా గుర్తింపు లభిస్తే, సమాజాన్ని ఏకంగా ఉంచే వివాహ వ్యవస్థ బలహీనపడిపోతుంది. ఇది రాబోయే రోజుల్లో ప్రమాదకరం'' అని న్యాయవాది పూజా ప్రజాపతి అభిప్రాయపడ్డారు"లివ్-ఇన్ రిలేషన్‌షిప్ ద్వారా జన్మించిన బిడ్డకు కూడా హక్కులు కల్పించే అంశం ఈ చట్టంలో ఉంది. ఈ సంబంధాల వల్ల కలిగే పిల్లల విషయంలో స్త్రీ, పురుషుల మధ్య కొత్త చట్టపరమైన వివాదాలు తలెత్తుతాయి. లివ్-ఇన్‌లో ఉన్న మహిళపై ఆరోపణలు వస్తే, కొత్త గొడవలు మొదలయ్యే అవకాశం ఉంది. దీనివల్ల మహిళలకు ఎక్కువ నష్టం కలగవచ్చు. అంతేకాకుండా, 18 నుంచి 21 ఏళ్ల లోపు యువతీ యువకులు లివ్-ఇన్ రిజిస్ట్రేషన్ చేయించుకుంటే వారి తల్లిదండ్రులకు సమాచారం అందించాలనే నిబంధన ఉంది. దీనివల్ల కొత్త సామాజిక సంఘర్షణలు మొదలవుతాయి. ఈ యూనిఫాం సివిల్ కోడ్ వల్ల దీర్ఘకాలంలో ప్రయోజనం కంటే వివాహ వ్యవస్థకే ముప్పు పొంచి ఉంది'' అని చెప్పారు.యూనిఫాం సివిల్ కోడ్ ద్వారా విడాకుల కేసుల్లో మహిళలకు తక్షణమే భరణం అందడం, వివాహం జరిగిన ఏడాది తర్వాతే విడాకుల కేసు దాఖలు చేయాలనే నిబంధనలు మంచి పరిణామాలే. అయితే, మహిళలకు దీనివల్ల ఏవో పెద్దఎత్తున ప్రయోజనాలు కలుగుతాయని మాత్రం అనిపించడం లేదు" అని పూజా ప్రజాపతి అన్నారు.

# అమరావతిలో లెక్క తప్పిన వైసీపీ

విజయవాడ, ఏప్రిల్ 2, (

ఆంధ్రప్రదేశ్ రాజధానిగా అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుపై వారం రోజులుగా చర్చలు జరుగుతున్నాయి. దీనిపై కూటమి పార్టీలు చాలా దూకుడుగా రాజకీయంగా ఎత్తులు వేస్తూ గేమ్‌లో పైచేయి సాధించాయి. కానీ ఈ విషయంలో వైసీపీ మాత్రం మరోసారి సెల్ఫ్‌గోల్స్‌తో మరోసారి అబాసుపాలైంది. అమరావతి అనే ఎమోషన్‌ను క్యారీ చేయడంలో కూటమి పార్టీలు ముఖ్యంగా టీడీపీ విజయవంతం అయిందని చెప్పవచ్చు. ఈ విషయంలో విధానం అంటూ లేకుండా వైసీపీ తీవ్రంగా విమర్శలు పాలైంది. ఈ బిల్లు పార్లమెంట్‌లో చర్చకు వచ్చే సందర్భంలో కూడా తన వాదనను బలంగా చెప్పలేకపోయింది. అన్ని పార్టీలు ముక్తకంఠంతో అమరావతికి జై కొడితే ఒక్క వైసీపీ మాత్రమే తన స్టాండ్ ఏంటో చెప్పలేక చతికిలపడింది. అమరావతి చట్టబద్ధత బిల్లుపై రాజ్యసభలో చర్చ జరుగుతున్న టైంలో శివసేన ఎంపీ ప్రియాంక చతుర్వేదీ మాట్లాడుతూ, టీడీపీ లీడర్లంతా గ్యాలరీల్లో ఉన్న విషయాన్ని గుర్తు చేశారు. మంత్రి నారా లోకేష్‌తోపాటు లోక్‌సభ ఎంపీలంతా కూడా అక్కడ కూర్చొని చర్చ జరుగుతున్న తీరును పరిశీలించారు. ఇది చూడటానికి సాధారణ విషయమే కావచ్చు కానీ, ప్రియాంక చతుర్వేదీ మాట్లాడుతూ అమరావతిపై వారికి ఉన్న ఎమోషన్ ఎలాంటిదో అంటూ కితాబు ఇచ్చారు. దీని అక్కడ ఉన్న వారంతా చప్పట్లు కొడుతూ స్వాగతించారు. బిల్లు ఆమోదం పొందిన తర్వాత అందరూ లేచి సభకు నమస్కరించారు. హర్షధ్వానాలు చేశారు. అక్కడి వారంతా జై అమరావతి అంటూ నినాదాలు చేశారు. ఈ మొత్తం ఎపిసోడ్‌లో అమరావతి అనే ఎమోషన్‌ను పార్లమెంట్‌లో క్యారీ చేయడంలో కూటమి పార్టీలు, ముఖ్యంగా టీడీపీ విజయవంతం అయ్యింది. అందుకే అన్ని పార్టీలు బిల్లుకు మద్దతు ఇచ్చారు. ఎన్డీఏ, ఇండి కూటమి పార్టీలు అన్నీ జై అమరావతి అని నినదించాయి. ఇంతటి కీలకమైన ఘట్టంలో వైసీపీ పాత్ర లేకుండా పోయింది. దీనికి ఆ పార్టీ కన్ఫ్యూజన్ స్టాండే కారణం. సందర్భానుసారం స్టాండ్ మారుస్తూ అటు పార్టీ క్యాడర్‌ను, ఇటు ప్రజలను డైలమాలో పడేసింది. అసలు అమరావతిని వ్యతిరేకిస్తున్నారో చెప్పలేదు. సమర్థిన్నారో చెప్పడం లేదు. తాము అధికారంలో ఉన్నప్పుడు ఎత్తున్న మూడు రాజధానులకు కట్టుబడి ఉన్నామనే విషయంపై కూడా క్లారిటీ ఇవ్వలేదు. ఇప్పుడు కొత్తగా మావిగన్ అంటూ సరికొత్త పల్లవి అందుకుంది. రోజుల వ్యవధిలోనే రకరకాల రంగులు మార్చి అటు సభల్లో ఇటు ప్రజల్లో చులకనైంది. తెలంగాణ ఏర్పాటుకు టీడీపీ వ్యతిరేకమా అనుకూలమా అంటే పార్టీ అధిష్ఠానం నాడు రక్కున సమాధానం చెప్పలేని పరిస్థితి. 2009లో తెలంగాణకు జై కొట్టిన తర్వాత మళ్లీ ప్లేట్ మార్చింది. ఇక్కడ ఆంధ్రప్రాంతంలో జై సమైక్యాంధ్ర నినాదం, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర కోవాలని కోరడం, చంద్రబాబు రెండు కళ్ల సిద్ధాంతం ఇలా భిన్నమైన స్టాండ్‌తో జనాలను కన్ఫ్యూజ్ చేసింది. అదే తర్వాత తెలంగాణ పార్టీ తుడిచిపెట్టుకుపోవడానికి ఒక కారణం అయ్యింది. అయితే చివరకు క్లైమాక్స్‌లో మాత్రం తెలంగాణకు అనుకూలంగా లెటర్ ఇచ్చి తెలంగాణకు జై కొట్టినా ప్రయోజనం లేకపోయింది. ఆ పార్టీపై ప్రజలకు అనుమానం అలానే ఉండిపోయింది. ఇప్పుడు వైసీపీ అదే స్థితిలో ఉంది. 2019కు ముందు అమరావతికి జగన్‌తోపాటు పార్టీ నేతలంతా జై కొట్టారు. అధికారంలోకి వస్తే టీడీపీ చేసిన దానికంటే ఎక్కువ చేస్తామనీ హామీలు ఇచ్చారు. అయితే అధికారంలోకి వచ్చిన తర్వాత ప్లేట్ ఫిరాయించింది. మూడు రాజధానులు అంటూ సరికొత్త మ్యూజిక్ స్టార్ట్ చేసింది. అంతే రాజధాని ప్రాంత రైతులంతా



రోడ్లపైకి వచ్చారు. అధికారంలో ఉన్న వైసీపీ నాడు వారికి పోటీగా మూడు రాజధానులు కావాలనే వాదనలో అమరావతిలోనే ప్రత్యేక ధర్నా శిబిరాన్ని ఏర్పాటు చేసింది. కనీసం అక్కడి రైతులతో మాట్లాడి వారి సమస్యలేంటీ, మూడు రాజధానుల విధానం ఎందుకు ఎంచుకున్నామో అనే విషయాన్ని వివరించే ప్రయత్నం చేయలేదు. ఉక్కుపాదం మోపి ఉద్యాన్ని అణచివేయాలని చూశారు. వారిపై తీవ్రమైన విమర్శలు చేశారు. వ్యక్తిత్వ హననానికి పాల్పడ్డారు. ఇలా చేసి వారిపై సానుభూతి వచ్చేలా చేశారు. అప్పటి వరకు రాజధాని రైతులు గురించి పెద్దగా పెట్టించుకోని వారంతా కూడా తెలుసుకోవడం మొదలు పెట్టారు. డబ్బులు తీసుకోకుండా ప్రభుత్వంపై నమ్మకం భూములు ఇచ్చిన రైతుల పట్ల ప్రభుత్వం ఇలా ప్రవర్తిస్తుందా అనేలా వైసీపీ చేసింది. దీంతో అప్పటి వరకు లేని ఒక ఎమోషన్ కనెక్షన్ వారితో ఏర్పడింది. వీటికి తోడు వైసీపీ ఎత్తుకున్న మూడు రాజధానులను ముందుకు తీసుకెళ్లేందుకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. వైజాగ్‌లో రుషి కొండను బద్దలు కొట్టి కట్టుకున్న ప్యాలెస్ కూడా నెగెటివ్ భావన వచ్చింది. 2024 ఎన్నికల్లో మూడు రాజధానులను ప్రజలు తిరస్కరించారనే విషయాన్ని కూడా వైసీపీ అంగీకరించడం లేదు. అలాగనే మూడు రాజధానులకు ఇప్పటికీ కట్టుబడే ఉన్నామని చెప్పడానికి కూడా ముందుకు రావడం లేదు. ఎన్నికల వరకు మూడు రాజధానులు అంటూ ప్రచారం చేసిన ఆ పార్టీ తర్వాత సైలెంట్ అయిపోయింది. అమరావతిలో అభివృద్ధి జరగడం లేదని సన్నాయి నొక్కులు నొక్కడం మొదలు పెట్టింది. ఇప్పుడు తేల్చుకోవాల్సిన వచ్చిన సందర్భంలో కూడా అసెంబ్లీకి వెళ్లకుండా, పార్లమెంట్‌లో వాదన గట్టిగా వినిపించకుండా తేలిపోయింది.అమరావతికి అనుకూలంగా ఉన్నామంటూనే బిల్లును వ్యతిరేకిస్తున్నామని అటూఇటూ కాని స్టేట్మెంట్‌తో అబాసుపాలైంది. లోక్‌సభలో, రాజ్యసభలో రెండింటిలో అన్ని పార్టీలు అమరావతి వర్ధిల్లాలంటూ దీవిస్తుంటే వైసీపీ మాత్రం శాపనార్థాలు పెట్టి బయటకు వచ్చేసింది. అన్నింటికి తోడు జగన్ చేసిన మావిగన్ కూడా తీవ్ర విమర్శలకు ట్రోలింగ్‌కు గురైంది. చంద్రబాబు విమర్శించినట్టు అమరావతి అనడం కూడా జగన్‌కు ఇష్టం లేదని అందుకే పూటకో నినాదం చేస్తున్నారని అన్నట్టుగానే వారి తీరు ఉంది. ఇలా అడుగడుగునా తప్పుల మీద తప్పులు చేస్తూ అమరావతి ప్రాంతానికే కాకుండా ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాలకు వైసీపీ దూరంగా జరిగిపోయింది. అందుకు భిన్నంగా టీడీపీ. అమరావతి రాగం ఎత్తుకున్నప్పటి నుంచి వారి పార్టీ లీడర్లంతా ఒకటే మాటపై ఉన్నారు. జగన్ మూడు రాజధానుల ఎత్తుగడను కూడా లెక్క చేయకుండా అన్ని ప్రాంతాల్లో ఒకే నినాదం ఉండేలా చూసుకున్నారు. ప్రభుత్వంపై నమ్మకంతో రాజధానికి పైస ఆశించకుండా రైతులు భూములు ఇచ్చిన విషయాన్ని ప్రపంచం దృష్టికి తీసుకెళ్లారు. తాత్కాలికంగా అని చెప్పి కొన్ని బిల్డింగ్స్ ఏర్పాటు చేశారు. దీనికి తోడు టీడీపీ నేతలు ఎవరూ ప్రాంతంలో ఇళ్లు నిర్మించుకోవడానికి ప్రయత్నించ లేదు. విజిటింగ్ లీడర్స్ అంటూ విమర్శలు ఎదురైనా వాటిని తట్టుకొని నిలబడ్డారు. అక్కడ వైజాగ్‌లో జగన్ తన కోసం ప్యాలెస్ రెడీ చేసుకోవడం, ఇక్కడ చంద్రబాబు తనకంటూ ఇంటిని నిర్మించుకోకపోవడం కూడా కలిసి వచ్చింది. సంక్షోభంలోనే అవకాశాలు వెతుక్కునే చంద్రబాబు అమరావతి రైతుల ఉద్యమం, నాటి ప్రభుత్వం వారిని చిత్రవధ చేసిన పరిణామాలను తనకు రాజధానికి అనుకూలంగా ప్రజలను ఏకం చేయడానికి చేసుకున్నారు.అమరావతి రైతులను టీడీపీ వదిలేస్తుందని ప్రచారం చేసిన వైసీపీ అక్కడి రైతులను పట్టించుకోకుండా తప్పుల మీద తప్పులు చేసింది. రైతులను పట్టించుకోదని విమర్శలు ఎదుర్కొన్న టీడీపీ మాత్రం వారిని నమ్ముకొని, ఉద్యమాలు చేసి సెంటిమెంట్‌ను రాజేసి రాష్ట్ర ప్రజలందరితో జై అమరావతి అనేలా చేసింది. రాష్ట్ర ప్రజలతోనే యావత్ దేశ ప్రజలతో ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి మాత్రమే అని నినదించేలా చేసింది. అమరావతి నినాదాన్ని పట్టుకొని టీడీపీ వంద మెట్లు పైకి ఎగబాగితే, పూటకో నినాదంతో వైసీపీ మరింత కిందికి జారిపోయింది.

## చిత్తూరు-తచ్చూరు మధ్య గ్రీన్‌ఫీల్డ్ హైవే

తిరుపతి, ఏప్రిల్ 3,

ఏపీలో ఆరు లైన్ల గ్రీన్‌ఫీల్డ్ హైవే రెడీ అయ్యింది.. ఈ మేరకు అధికారులు ట్రయల్ రన్ నిర్వహించారు. చిత్తూరు నుంచి తమిళనాడులోని తచ్చూరు వరకు 116 కిలోమీటర్ల హైవే అందుబాటులోకి రానుంది. ఈ హైవే 116 కిలోమీటర్లలో ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే ఏకంగా 95 కిలోమీటర్లు ఉంది. ఈ హైవేను బెంగళూరు- చెన్నై ఎక్స్‌ప్రెస్ హైవేకి అనుసంధానం చేశారు అధికారులు.ఆంధ్రప్రదేశ్‌లో మరో గ్రీన్‌ఫీల్డ్ హైవే అందుబాటులోకి రానుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు సొంత జిల్లా చిత్తూరు నుంచి తమిళనాడును కనెక్ట్ చేసే.. చిత్తూరు-తచ్చూరు గ్రీన్‌ఫీల్డ్ హైవేపై ట్రయల్ రన్ నిర్వహించారు. ఎన్‌హెచ్ఏఐ అధికారులు ఈ హైవేపైకి వాహనాలను అనుమతించారు. ఈ హైవేలో సుమారు 100 కి.మీ వేగంతో వెళితే దాదాపు గంటన్నరలోనే తమిళనాడుకు, పోర్టుకు చేరుకోవచ్చని అధికారులు అంచనా వేశారు. త్వరలోనే ఈ హైవేపైకి వాహనాలను పూరిస్థాయిలో అనుమతించనున్నారు.. టోల్ రుసుము వసూలు చేయనున్నారు. ఈ హైవే మొత్తం 116 కిలోమీటర్లు ఆరు లైన్లుగా ఉంటే.. ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే 95 కిలో మీటర్లు ఉంది.. మిగిలిన 21 కిలోమీటర్లు తమిళనాడులో ఉంది.చిత్తూరులోని మాపాక్షి దగ్గర ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవే ప్రారంభమవుతుంది.. ఆ తర్వాత గంగాధర నెల్లూరు, ఎస్ఆర్‌పురం, నగరి మీదుగా కొనసాగుతుంది. అక్కడి నుంచి తమిళనాడులోని ఎంటరై ఊతుకోట్టై వరకు.. మళ్లీ అక్కడి నుంచి కట్టుపల్లి పోర్టు వరకు హైవే ఉంది. ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేను కర్ణాటక నుంచి వచ్చే భారీ వాహనాలు తమిళనాడులోని పోర్టుకు చేరుకునేందుకు వీలుగా నిర్మించారు. ఈ హైవేలో ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు చిత్తూరు, గంగాధరనెల్లూరు, శ్రీరంగరాజపురం, నగరి దగ్గర మాత్రమే ఉంటాయి.నగరి, ఎస్ఆర్‌పురం, అనుపల్లె, అరతల, నరసింహాపురం, పల్లిపట్టు, ఊతుకోట, కుమారరాజపేట, వీరకావేరిరాజపురం, పొందవాక్కం దగ్గర ఇంటర్ చేంజ్‌లు ఉంటాయి. ఈ హైవే దాదాపుగా పనులన్నీ పూర్తి కావడంతో ట్రయల్ రన్ నిర్వహించారు. త్వరలోనే ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేపైకి వాహనాలను అనుమతించనున్నారు. ఈ గచిత్తూరు- తచ్చూరు గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణ పనుల్ని 2022లో రూ. 4వేల అంచనా వ్యయంతో నాలుగు ప్యాకేజీలుగా విభజించారు. ఈ గ్రీన్‌ఫీల్డ్ హైవేను బెంగళూరు- చెన్నై ఎక్స్‌ప్రెస్ హైవేకి కనెక్ట్ చేశారు. ఈ హైవేతో చెన్నై, బెంగళూరు వెళ్లేవారికి ఊరట దక్కింది.బెంగళూరు- చెన్నై ఎక్స్‌ప్రెస్ హైవే కూడా చిత్తూరు మీదుగా వెళుతోంది. ఇప్పటికే ఈ హైవేలో బెంగళూరు- వి.కోట మధ్య రాకపోకలకు అనుమతించారు. మొగిలి ఘాట్ దగ్గర పనులు పెండింగ్‌లో ఉన్నాయని అధికారులు చెబుతున్నారు. సెప్టెంబర్ లోపు ఆ పనులు పూర్తి చేయాలని భావిస్తున్నారు. చిత్తూరు జిల్లాలో ఎంట్రీ, ఎగ్జిట్ పాయింట్లు.. బైరెడ్డిపల్లె మండలం కమ్మనపల్లె, బంగారుపాళ్యం మండలం మొగిలి, గుడిపాల మండలం రామాపురం దగ్గర ఉన్నాయి.

=====================

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

కరీంనగర్ ఏప్రిల్ 3,

కరీంనగర్ - పెద్దపల్లి బైపాస్ బొమ్మకల్ ఫ్లైఓవర్ వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ఆగి ఉన్న లారీని కారు వేగంగా వెనుకనుంచి ఢీకొట్టింది. ఘటనలో కారులో వున్న ఇద్దరు మృతి చెందారు. ఒకరి పరిస్థితి విషమంగా వుంది. మరోక వ్యక్తికి స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాద సమయంలో కారులో నలుగురు ప్రయాణికులు వున్నారు. గాయాపడిని వారిని పోలీసులు ఆసుపత్రికి తరలించారు.

=============================

## దక్షిణ కోస్తా రైల్వే జోన్లోకి కొత్తగా ఏడు రైల్వేస్టేషన్లు

విశాఖపట్నం ఏప్రిల్ 3,

విశాఖపట్నం కేంద్రంగా ఏర్పాటైన దక్షిణ కోస్తా రైల్వే జోన్కు తూర్పు కోస్తా రైల్వే జోన్లోని ఖుర్దా డివిజన్ పరిధిలోని 7 రైల్వేస్టేషన్లను కలిపారు. ఇచ్ఛాపురం నుంచి పలాస వరకు ఉన్న 7 రైల్వేస్టేషన్లను దక్షిణ కోస్తా రైల్వే జోన్లోకి బదిలీచేస్తూ రైల్వే బోర్డు ఆదేశాలు జారీ చేసింది. ఈ మేరకు 7 రైల్వేస్టేషన్లను దక్షిణ కోస్తా రైల్వే జోన్లోకి మారుస్తూ విడుదల చేసిన రైల్వే శాఖ ఉత్తర్వులు జారీ చేసింది.

# నేరాల నియంత్రణ. ప్రజల్లో భద్రత భావాన్ని పెంచడమే లక్ష్యం: కడప పోలీసుల గస్తీ

కడప ఏప్రిల్ 3,నేరాల నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్యంగా జిల్లా వ్యాప్తంగా నైట్ పెట్రోలింగ్ ముమ్మరం చేశారు. అసాంఘిక కార్యకలాపాల కట్టడి, ప్రజల్లో భద్రత భావాన్ని పెంపోదించడం కోసం ప్రతీ రోజు నైట్ పెట్రోలింగ్ విధులు కొనసాగుతున్నాయి. లాక్డ్ హౌస్ ( తాళాలు వేసిన ఇళ్లు ) వద్ద దొంగతనాలు జరగకుండా ప్రత్యేకంగా నిఘా ఉంచారు. కింది స్థాయి సిబ్బంది నుండీ ఎస్సైలు, సి.ఐ లు, డీఎస్పీల దాకా రాత్రి వేళ మరింత అప్రమత్తత తో గస్తీ విధులు, పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. బీట్ తనిఖీ అధికారులు, సిబ్బంది వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి రవాణా వివరాలు, కొత్త వ్యక్తుల వివరాలు ఆరా తీసి అక్రమ రవాణాను అరికట్టే చర్యలు తీసుకుంటున్నారు. బీట్ తనిఖీ అధికారులు తరచూ బీట్ పాయింట్స్ తనిఖీ చేసి, సిబ్బందిని అప్రమత్తం చేస్తూ ఎటువంటి నేరాలు జరగకుండా పకడ్బందీగా గస్తీ విధులు నిర్వర్తించేలా చేస్తున్నారు. లాడ్జి రూమ్స్ లో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలు జరగకుండా ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. లాడ్జిలో ఉంటున్న వారి అధార్ కార్డు పరిశీలించి వారు వివరాలు సేకరించారు. లాడ్జిలో అసాంఘిక కార్యక్రమాలు నిర్వహిస్తుంటే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.?? నైట్ పెట్రోలింగ్ ముమ్మరం చేసి అనుమానాస్పద/కొత్త వ్యక్తుల యొక్క వివరాలు ఆరా తీశారు. పాత నేరస్తులు, అనుమానితులు, చెడునడత కలిగిన వారి పై నిఘాను పెడుతున్నారు. మొబైల్ చెక్ డివైస్ ద్వారా అనుమానితులను చెక్ చేస్తున్నారు. దొంగతనాలు, చట్టవ్యతిరేక /అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా ఉంచుతూ కట్టడి చేస్తున్నారు. దేవాలయాలు, ఎటిఎం కేంద్రాలు, ఇతర ముఖ్య వ్యాపార సముదాయాలు వద్ద అప్రమత్తంగా తిరుగుతూ అనుమానాస్పద వ్యక్తులను విచారించి తనిఖీ చేస్తున్నారు. రాత్రి పూట దొంగతనాలు, అల్లర్లు/గొడవలు జరగకుండా, కారణం లేకుండా రాత్రి వేళ తిరిగే ఆకతాయిల పై.... మద్యం సేవించి వాహనాలు నడిపే వారి పై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. తెల్లవారు జామున వెహికిల్ డ్రైవర్లకు స్టాప్ అండ్ వాష్ కార్యక్రమాన్ని పోలీసులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూస్తున్నారు

# రాంగ్ ట్రాక్ లో తమ్ముళ్లు..

## దారికి తెచ్చే పనిలో సీఎం

గుంటూరు, ఏప్రిల్ 3,

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం కొలువుదీరిన తర్వాత ఎమ్మెల్యేలు, అధికారుల మధ్య సమన్వయం కుదరడం లేదన్న విమర్శలు పెరిగిపోతున్నాయి. తాము చెప్పిన పనులు జరగడం లేదని, అధికారుల నుండి సరైన గౌరవం దక్కడం లేదని అధికార పార్టీ ఎమ్మెల్యేలు బహిరంగంగానే అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. తాజాగా పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఏకంగా పది గంటల పాటు ధర్నాకు దిగడం, గదిలో బంధించుకుని నిరసన తెలపడం రాజకీయ వర్గాల్లో పెద్ద చర్చకు దారితీసింది. తాము సిఫార్సు చేసిన వారికే పోస్టింగ్ ఇవ్వాలన్న పట్టుదల, అధికారులపై ఒత్తిడి తేవడం వంటి పరిణామాలు ప్రభుత్వ ప్రతిష్టను దెబ్బతీస్తున్నాయని పార్టీ అధిష్టానం భావిస్తోంది.ఎమ్మెల్యేల ప్రవర్తనపై తీవ్ర అసంతృప్తితో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఈ ఉద్రేకాలకు అడ్డుకట్ట వేసేందుకు సరికొత్త వ్యూహాన్ని తెరపైకి తెచ్చారు. ఎమ్మెల్యేలందరూ తమ భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవాలని, నిరంతరం ఒత్తిడికి గురవుతున్న వారు మెడిటేషన్ చేయాలని ఆయన సూచించారు. గతంలో కూడా చంద్రబాబు తన కేబినెట్ సహచరులకు, అధికారులకు ఈషా ఫౌండేషన్ వంటి ఆధ్యాత్మిక సంస్థల ద్వారా యోగా, ధ్యానం వంటి కార్యక్రమాలను నిర్వహించిన అనుభవం ఉంది. ఇప్పుడు మళ్ళీ అదే పద్ధతిలో ఎమ్మెల్యేల మనసులను ప్రశాంతం చేయాలని, వారు ప్రజల మధ్య సంయమనంతో ఉండేలా చేయాలని బాబు భావిస్తున్నారు.చాలామంది ఎమ్మెల్యేలు తాము గెలిచిన నియోజకవర్గాలకు మేమే కింగులం అనే భావనలో ఉండటం వల్లే ఇలాంటి ఘర్షణలు తలెత్తుతున్నాయని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. అధికారులపై హుకుం జారీ చేయడం, వారి గౌరవానికి భంగం కలిగించడం ద్వారా పనులు జరగవని, అది కేవలం అరాచకానికి దారితీస్తుందని చంద్రబాబు హెచ్చరిస్తున్నారు. పెన్షన్ల పంపిణీ వంటి సేవా కార్యక్రమాల్లో కూడా ఆయన ఇదే విషయాన్ని స్పష్టం చేశారు. అధికారం అంటే బాధ్యత అని, అది అహంకారానికి వేదిక కాకూడదని హితవు పలికారు. ధ్యానం ద్వారా ఎమ్మెల్యేలలో ఉన్న ఆ అహంకారాన్ని తొలగించి, వారిని సేవా మార్గంలోకి మళ్లించడమే బాబు లక్ష్యంగా కనిపిస్తోంది.



చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవడం, పోలీస్ స్టేషన్లు, ఎస్పీ కార్యాలయాల ముందు ధర్నాలు చేయడం వంటి చర్యలు గత ప్రభుత్వం చేసిన తప్పులను గుర్తు చేస్తున్నాయని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అందుకే ఈసారి కేవలం హెచ్చరికలతోనే సరిపెట్టకుండా, ఎమ్మెల్యేల పనితీరుపై నిఘా పెట్టడమే కాకుండా వారికి మానసిక వికాస తరగతులు నిర్వహించాలని ఆలోచిస్తున్నారు. ఒకవేళ ధ్యానం, యోగా వంటి శిక్షణల తర్వాత కూడా ఎమ్మెల్యేల తీరు మారకపోతే, కఠిన చర్యలు తీసుకోవడానికి కూడా వెనుకాడబోమని ఆయన స్పష్టమైన సంకేతాలు పంపారు.ప్రస్తుత రాజకీయాల్లో కేవలం గెలిస్తే సరిపోదు, ప్రజల ముందు ఎలా ప్రవర్తిస్తున్నామనేది కూడా ముఖ్యమని చంద్రబాబు నమ్ముతారు. రాబోయే రోజుల్లో ఎమ్మెల్యేలందరికీ ప్రొఫెషనల్ ట్రైనర్లతో వర్క్‌షాప్‌లు నిర్వహించే అవకాశం ఉంది. నియోజకవర్గాల్లో అభివృద్ధి పనుల కంటే కూడా నాయకుల ప్రవర్తనే ఎన్నికల్లో కీలకం కానుందని, అందుకే ఎమ్మెల్యేలు తమ బాడీ లాంగ్వేజ్ ను మార్చుకుని, అధికారులతో కలిసి పనిచేయాలని అధిష్టానం నిర్దేశించింది. ఈ మెడిటేషన్ మంత్రం ఎంతవరకు ఎమ్మెల్యేలలో మార్పు తెస్తుందో వేచి చూడాలి.

# పర్ఫెక్ట్ ప్లాన్ తో పవన్...

విజయవాడ, ఏప్రిల్ 3, (

ట్టడం ఆయన అభిమానులకు గర్వ కారణం. అయితే పవన్ కళ్యాణ్ కేవలం ఆ పదవి ని అలంకరణ కోసం వాడుకోకుండా, తానూ బాధ్యత చేపట్టిన శాఖలకు నూటికి నూరు శాతం న్యాయం చేస్తున్నాడు. ముఖ్యంగా ఆయన ఆద్వర్యం లో నడుస్తున్న పంచాయితీ రాజ్ శాఖ దేశం లోనే నెంబర్ 1 స్థానం లో నిల్చింది. వైసీపీ పార్టీ ప్రభుత్వ హయాం లో 24 వ స్థానం లో ఉన్న ఈ శాఖ, ఇప్పుడు మొదటి స్థానానికి చేరుకుందంటే పవన్ కళ్యాణ్ పని తీరు ఏ రేంజ్ లో ఉందో అర్థం చేసుకోవచ్చు. గ్రామా సభలు ఏర్పాటు చేసి, గ్రామాల్లోని ప్రజలు చేత వాళ్లకు అవసరమయ్యే పనులన్నీ కలెక్టర్ల దృష్టికి చేర్చి, పల్లె పండుగ పేరుతో రెండు విడతల్లో పవన్ కళ్యాణ్ ఈ స్థాయి ఫలితాలను అందుకున్నాడు.అభిమానులు ఎంతసేపు సినిమా ఫ్యాన్ వార్స్ లో దూరి రికార్డ్స్ కోసం కొట్లాడుకోవడం కాకుండా, ఇలాంటి విషయాలను జనాల్లోకి తీసుకెళ్తే నాయకుడిగా పవన్ కళ్యాణ్ ఇమేజ్ ఎక్కడికో వెళ్తుంది అంటూ సోషల్ మీడియా లో రాజకీయ విశ్లేషకులు కామెంట్స్ చేస్తున్నారు. పూర్తి వివరాల్లోకి వెళ్తే కేంద్ర ప్రభుత్వం ఆద్వర్యం లో ప్రతీ ఏడాది దీనదయాళ్ ఉపాధ్యాయ పంచాయత్ సేతత్ వికాస్ జాతీయ సంస్థ గ్రామీణాభివృద్ధి, నీటి సంరక్షణ , పారిశుద్యం విభాగాల్లో పురస్కారాలను అందిస్తూ ఉంటుంది. కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే పంచాయితీ రాజ్ శాఖ లో అవార్డులు అందుకుంది. ఇప్పుడు వరుసగా రెండవసారి కూడా అవార్డులను అందుకోవడం విశేషం. ఈ సంవత్సరం అయితే పంచాయితీ రాజ్ శాఖ ఏకంగా 5 విభాగాల్లో అత్యుత్తమ ర్యాంక్ అందుకుంది.

# తమ్ముళ్లలో అసంతృప్తి

నెల్లూరు, ఏప్రిల్ 3,

కూటమి ప్రభుత్వం ఏర్పడి 21 నెలలు అయిపోతుంది. పవర్‌లోకి వచ్చాం సరే..పదవుల మాటేమిటని తెలుగు తమ్ముళు ఎదురు చూస్తూనే ఉన్నారు. నామినేటెడ్ పోస్ట్ అయినా, పార్టీ పదవి అయినా..పార్టీ కోసం పనిచేసిన వారికే ఇవ్వాలంటున్నారు. అయితే ఎన్నికలకు ముందు..ఆ తర్వాత వైసీపీతో సహా వివిధ పార్టీల నుంచి వచ్చి టీడీపీలో చేరిన లీడర్లకు..పదవులు దక్కుతుండటం..తెలుగు తమ్ముళ్లకు ఏ మాత్రం మింగుడు పడటం లేదట. అసలే కూటమి పొత్తులో భాగంగా షేరింగ్‌లో పదవులు దక్కడం లేదన్న ఫీలింగ్‌లో ఉంటే..వలస నేతలను పెద్దపీట వేస్తుండటంపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారట.తెలుగు భాషా పాఠాలుమరీ ముఖ్యంగా వైసీపీ లీడర్లకు పదవులు కట్టబెట్టడాన్ని ఏ మాత్రం జీర్ణించుకోలేక ..అధిష్టానంకు ఫిర్యాదులు చేస్తున్నారట. జంపింగ్‌లను నమ్మి పదవులు కట్టబెడితే పార్టీని ముంచేస్తారని చెబుతున్నారట. దీంతో పార్టీ, లోకల్‌గా నామినేటెడ్ పదవుల భర్తీలో టీడీపీ హైకమాండ్ ఒత్తిళ్లు ఫేస్ చేయాల్సి వస్తోందట. ఓవైపు సీనియర్లు..ఇంకోవైపు క్యాస్ట్ ఈక్వేషన్స్, మరోవైపు పార్టీ కోసం కష్టపడ్డోళ్లు, పార్టీని నమ్ముకుని వచ్చిన నేతలు ..ఇలా అందరికి పదవులు ఇవ్వడం ఇబ్బందిగానే ఉందట.టీడీపీ ఆవిర్భావ వేడుకల సందర్భంగా నిర్వహించిన సమావేశంలో..ద్వితీయ శ్రేణి నాయకుల్లో ఉన్న అసంతృప్తి బయటపడిందని అంటున్నారు. ఎన్నికల తర్వాత వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చిన వారికి కీలక పదవులు ఇవ్వడం పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారట సైకిల్ పార్టీ నేతలు. పార్టీలో సంస్థాగతంగా పదిహేను ఏళ్ల నుంచి సేవ చేస్తున్నామని..ఆస్తులను అమ్ముకుని కూడా పార్టీ కోసం ఖర్చు చేసిన నాయకులు ఉన్నారని, అలాంటి వారికి పదవులు ఇవ్వాలని సూచించారట. క్షేత్రస్థాయిలో పార్టీ జిల్లా అధ్యక్షులు, మండల అధ్యక్షులు వంటి పదవులను వైసీపీ నుంచి వచ్చిన కొందరికి ఎమ్మెల్యేలు సిఫారసు చేయటంపై అసంతృప్తి వ్యక్తం చేశారట. తమ ఎమోషన్స్‌కు విలువ ఇవ్వకుండా పదవులు ఇచ్చేస్తే ఎలా అని క్వశ్చన్ చేసినట్లు తెలుస్తోంది.ఒకటి రెండు చోట్ల నుంచి పార్టీకి ఫిర్యాదులు కూడా అందాయట. ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులకు పార్టీపై ప్రేమ ఉంటుందా? లేక పదవులపైనే ప్రేమ ఉంటుందో అధిష్టానం ఆలోచించుకోవాలని కూడా సూచనలు చేశారట. పార్టీని నమ్ముకుని పార్టీ కోసం త్యాగాలు చేసిన వారికి పదవులు ఇవ్వాల్సిన అవసరం ఉందని తేల్చి చెప్పారట. అయితే ఎమ్మెల్యేల సిఫారసులకే పార్టీ అధిష్టానం ప్రాధాన్యం ఇవ్వడంతో సమస్య వచ్చి పడిందంటున్నారు. ఈ క్రమంలోనే కొన్ని పొరపాట్లు జరిగాయని అటు చంద్రబాబు, ఇటు లోకేశ్ అలర్ట్ అయినట్లు టాక్ నడుస్తోంది.ఇక నుంచి అలా జరగదు. మాది భరోసా అంటూ లీడర్లకు భరోసా ఇచ్చారట చంద్రబాబు, లోకేశ్. పార్టీ కోసం పని చేసేవాళ్లకే పదవులు ఇస్తామని, పార్టీ బలోపేతానికి కృషి చేసిన వాళ్లకే ప్రజాప్రతినిధులుగా అవకాశం కల్పిస్తామని స్పష్టం చేశారు టీడీపీ అధినేత. కార్యకర్తలను దూరం పెట్టే నేతలను తాను దూరం పెడతానని తేల్చి చెప్పడం వెనుక కారణం అదేనంటున్నారు. కష్టపడే కార్యకర్తలను, నేతలను గుర్తించే బాధ్యత లోకేశ్‌దేనని చెప్పారు. ఇక వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చే వలసదారుల పట్ల అప్రమత్తంగా ఉండాలని లోకేశ్ హెచ్చరించడం కూడా ఇందులో భాగమేనంటున్నారు. క్యాడర్, లీడర్లే టీడీపీ భవిష్యత్ నాయకులన్న లోకేశ్..గ్రామ స్థాయి నాయకుడు బాగా పనిచేస్తే పొలిట్ బ్యూరోలో కూర్చోబెడుతామంటున్నారు. రాబోయే పొలిట్ బ్యూరోలో మీరు ఆ మార్పును చూడబోతున్నారని కూడా చెబుతున్నారు.మొత్తం మీద లీడర్ల నుంచి వచ్చిన సజీషన్స్‌ను విన్నాకే..వలస నేతలు..ఎస్పెషల్‌గా వైసీపీ నుంచి వచ్చిన లీడర్ల విషయంలో అలర్ట్‌గా ఉండాలని లోకేశ్ సూచించారని అంటున్నారు.

# హిందుత్వ ముద్ర కోసం భూమన ఆరాటం

తిరుపతి, ఏప్రిల్ 3,

ఆధ్యాత్మిక నగరి తిరుపతి రాజకీయాలు ఎప్పుడూ ఆసక్తికరంగానే ఉంటాయి. అయితే, గత కొంతకాలంగా వైసీపీ సీనియర్ నేత, టీటీడీ మాజీ చైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి చుట్టూ తిరుగుతున్న రాజకీయ పరిణామాలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. తనపై ఉన్న 'హిందూ వ్యతిరేకి' ముద్రను చెరిపేసుకునేందుకు భూమన వేస్తున్న అడుగులు, తాజాగా జరిగిన ఒక ముస్లిం దంపతుల మత మార్పిడి ఉదంతం రాజకీయ వర్గాల్లో వేడి పుట్టిస్తోంది.తిరుపతికి చెందిన యాలమూరి శ్రీనివాస్‌రెడ్డి, పుష్ప దంపతులు ఉపాధి కోసం సుమారు 27 ఏళ్ల క్రితం సౌదీ అరేబియా వెళ్లారు. అక్కడ ఉన్న కాలంలో వారు ఇస్లాం మతాన్ని స్వీకరించి, తమ పేర్లను అబ్దుల్లా, అమీనాగా మార్చుకున్నారు. అన్ని అధికారిక పత్రాల్లోనూ అవే పేర్లతో కొనసాగారు. 2015లో భారతదేశానికి తిరిగి వచ్చిన వీరు తిరుపతిలోని పెద్దకాపు వీధిలో నివాసం ఉంటున్నారు.ఈ విషయం తెలుసుకున్న భూమన కరుణాకర్ రెడ్డి, స్వయంగా వారి ఇంటికి వెళ్లి పలుమార్లు చర్చలు జరిపారు. హిందూ ధర్మం విశిష్టతను వారికి వివరించి, తిరిగి స్వధర్మానికి రావాలని ప్రేరేపించారు. ఫలితంగా, భూమన నివాసంలో వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఆ దంపతులు తిరిగి హిందూ మతాన్ని స్వీకరించారు. అబ్దుల్లా మళ్ళీ శ్రీనివాస్‌రెడ్డిగా, అమీనా పుష్పగా తమ మూలాల్లోకి వచ్చారు.వైఎస్ కుటుంబానికి అత్యంత సన్నిహితుడైన భూమనపై ప్రత్యర్థులు మొదటి నుంచీ ఒకే రకమైన దాడి చేస్తున్నారు. ఆయన నాస్తికుడని, దేవుడిని నమ్మరని, లోలోపల క్రైస్తవ మతాన్ని ప్రోత్సహిస్తారని రాజకీయ విమర్శలు నిత్యం వినిపిస్తుంటాయి. ముఖ్యంగా టీటీడీ చైర్మన్‌గా ఉన్న సమయంలోనూ ఆయనపై అనేక ఆరోపణలు వచ్చాయి. ఈ నేపథ్యంలో, ఒక ముస్లిం జంటను హిందూ మతంలోకి తీసుకురావడం ద్వారా తనపై ఉన్న వ్యతిరేక ప్రచారానికి భూమన గట్టి కౌంటర్ ఇచ్చే ప్రయత్నం చేశారని విశ్లేషకులు భావిస్తున్నారు.భూమన కరుణాకర్ రెడ్డి టీటీడీ చైర్మన్‌గా ఉన్న సమయంలో ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు. తిరుమల ఆస్థాన మండపంలో 90 మంది పీఠాధిపతులు, మఠాధిపతులతో నిర్వహించిన వేద విద్వత్ సదస్సులో ఒక తీర్మానం చేశారు. ఇతర మతాల నుంచి హిందూ మతంలోకి రావాలనుకునే వారికి తిరుమల శ్రీవారి సన్నిధినే వేదికగా చేయాలని, శ్రీవారే వారికి దిక్సూచి కావాలని ఆయన సంకల్పించారు. అయితే, ఈ లోపే ప్రభుత్వం మారిపోవడం, తదుపరి వచ్చిన కూటమి ప్రభుత్వం దీనిపై పెద్దగా ఆసక్తి చూపకపోవడంతో ఆ పక్రియ ఆగిపోయింది. ఇప్పుడు వ్యక్తిగత స్థాయిలో ఆయన ఈ కార్యక్రమాలు చేపడుతున్నారు.ప్రస్తుతం తిరుమల లడ్డూ ప్రసాదం నెయ్యి కల్తీ వ్యవహారం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తోంది. ఈ వివాదంలో అప్పటి టీటీడీ బోర్డు పైనా, వైసీపీ ప్రభుత్వం పైనా హిందూ సమాజంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. సరిగ్గా ఇలాంటి క్లిష్ట సమయంలో భూమన ఇలాంటి మత పునఃస్వీకరణ కార్యక్రమాలు చేపట్టడం వెనుక రాజకీయ ప్రయోజనాలున్నాయని రాజకీయ పండితులు అభిప్రాయపడుతున్నారు.వైసీపీపై పడిన 'హిందూ వ్యతిరేక' ముద్రను తొలగించుకోవడానికి భూమన కరుణాకర్ రెడ్డి చేస్తున్న ఈ ప్రయత్నాలు క్షేత్రస్థాయిలో ఎంతవరకు ప్రభావం చూపుతాయన్నది ప్రశ్నార్థకమే. మత మార్పిడి చేసుకున్న దంపతులు భూమన కృషిని కొనియాడుతున్నప్పటికీ.. సాధారణ భక్తులు, రాజకీయ ప్రత్యర్థులు దీనిని కేవలం డ్యామేజ్ కంట్రోల్ చర్యగానే చూస్తున్నారు.

## హర్మ్యూజ్‌ను తెరవడానికి

# 35 దేశాలు ప్రయత్నాలు..

## భారత్‌కు ఆహ్వానంపై స్పందించిన కేంద్రం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3, (

ఇరాన్‌తో తాము చేస్తున్న యుద్ధానికి మద్దతు ఇవ్వడం లేదని నాటో సహా మిత్ర దేశాలపై అమెరికా అధినేత డొనాల్డ్ ట్రంప్ కాలుగాలిన పిల్లిలా చిందులు వేస్తున్నారు. నాటో నుంచి అమెరికా వైదొలగుతుందని ఆయన బెదిరింపులకు దిగారు. బ్రిటన్ మాత్రం ఈ యుద్ధంతో తమకు ఎలాంటి సంబంధం లేదని ఖరాఖండిగా చెప్పింది. అవసరమైతే హర్మ్యూజ్ తెరవడానికి దౌత్య మార్గాల్లో ప్రయత్నిస్తామని ప్రకటన చేసింది. దీంతో 35 దేశాలతో సమావేశం నిర్వహిస్తుండగా.. దీనికి భారత్‌ను ఆహ్వానించింది.పశ్చిమాసియాలో యుద్ధం కారణంగా దాదాపు మూసివేసిన హర్మ్యూజ్ జల సంధిని తెరిపించడానికి యూకే నాయకత్వంలోని 35 దేశాలు ఏర్పాటుచేసిన సమావేశానికి భారత్‌కు ఆహ్వానం అందినట్టు కేంద్ర విదేశాంగ శాఖ వెల్లడించింది. ఆ అధికార ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మీడియాతో మాట్లాడుతూ.. గురువారం జరగబోయే సమావేశంలో భారత్ తరఫున విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ వర్చువల్‌గా హాజరవుతారని ఆయన తెలిపారు. ' హర్మ్యూజ్ జల సంధి అంశంపై చర్చించేందుకు ఏర్పాటుచేసిన సమావేశానికి భారత్ సహా పలు దేశాలను యూకే ఆహ్వానించింది.. భారత తరఫున విదేశాంగ కార్యదర్శి హాజరవుతారు' అని జైస్వాల్ తెలిపారు.చమురు, ఎల్పీజీ, ఎల్ఎన్జీ సహా ఇంధనం మోసుకొచ్చే నౌకల సురక్షిత ప్రయాణం కోసం ఇరాన్, ఇతర దేశాలతో మేము సంప్రదింపులు జరుపుతున్నాం.. గత కొన్ని రోజులుగా జరిపిన చర్చల ఫలితంగా భారత్‌కు చెందిన ఆరు ట్యాంకర్లు హర్మ్యూజ్‌ను సురక్షితంగా దాటాయి.. నిరంతరం సంబంధిత పార్టీలతో సంప్రదింపులు కొనసాగిస్తున్నాం" అని విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి వెల్లడించారు. ప్రపంచ ఇంధన సరఫరాకు హర్మ్యూజ్ అత్యంత కీలకమైంది. దీని ద్వారానే ప్రపంచ ఐదో వంతు ఇంధనం సరఫరా అవుతుండగా.. భారత్ దిగుమతి చేసుకునే చమురులో 40 శాతం, ఎల్ఎన్జీలో 50 శాతం, ఎల్పీజీలో 80 శాతం హర్మ్యూజ్ నుంచే వస్తుంది.ఈ జలసంధిని తిరిగి తెరవడం తన కీలక ప్రాధాన్యతలలో ఒకటని చెబుతూ వచ్చిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం మాట మార్చారు. యూకేతో సహా అమెరికా మిత్రదేశాలను వారి చమురును వారే సమకూర్చుకోవాలని కోరారు. ఇకపై అమెరికా వారికి సహాయం చేయదని ఆయన నొక్కి చెప్పారు. అమెరికాకు అండగా నిలవని దేశాలకు.. తాము కూడా సహాయం చేయబోమని పేర్కొన్నారు. యూకే వంటి దేశాలకు రెండే మార్గాలున్నాయని ఒకటి ఇంధనం పుష్కలంగా ఉన్న తమ నుంచి ఆయిల్ కొనాలని.. రెండు ధైర్యం ఉంటే హర్మ్యూజ్ దగ్గరకు వెళ్లి తెచ్చుకోవాలని బెదిరింపులకు దిగారు.

## కార్పొరేషన్లలో

# పెరుగుతున్న డివిజన్లు

విశాఖపట్టణం, ఏప్రిల్ 3,

ఏపీలోని పలు కార్పొరేషన్లలో భారీగా వార్డులను పెంచుతూ కూటమి ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో ఏపీలో అత్యధిక వార్డులు ఉన్న కార్పొరేషన్ గా మహా విశాఖ నగర పాలక సంస్థ జీవీఎంసీ నిలిచింది. అక్కడ 98 నుంచి ఏకంగా 120 దాకా వార్డులు పెరిగాయి. ఆ తరువాత స్థానంలో విజయవాడ కార్పొరేషన్ ఉండబోతోంది. ఇక్కడ 64 వార్డులు ఉండేవి, వాటిని 86 వార్డులుగా పెంచారు. ఇక మూడవ స్థానంలో గుంటూరు కార్పోరేషన్ ఉంది. ఇక్కడ 57 వార్డులు ఉంటే దానికి 76 వార్డులుగా చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇక ఏపీలో ఉన్న 13 కార్పొరేషన్లలో వరస ప్రకారం చూస్తే పెరిగిన వార్డుల వివరాలు ఇలా ఉన్నాయి. నెల్లూరులో 54 వార్డులు ఉంటే అవి కాస్తా 72 వార్డులు అవుతున్నాయి. కర్నూల్ కార్పోరేషన్ కి 52 వార్డులు ఉంబ్టే 68 వార్డులుగా పెరుగుతున్నాయి. తిరుపతికి 50 వార్డులు ఉంటే 66 వార్డులుగా మారుతున్నాయి. కడపకు 50 వార్డులు ఉంటే అవి 66కి చేరుకున్నాయి. ఏలూరుకి 50 వార్డులు ఉంటే 62 వార్డులుగా చేశారు. అనంతపురం కార్పోరేషన్ కి 50 వార్డులు ఉంటే 62గా చేశారు. ఒంగోలుకి 50 వార్డులు ఉంటే 62గా, విజయనగరంలో 50 వార్డులు ఉంటే 62గా చేశారు. చిత్తూరు కార్పోరేషన్ కి 50 వార్డులు ఉంటే 60గా మచిలీపట్నానికి 50 వార్డులు ఉంటే 60 గా పెంచారు. ఇలా చూసుకుంటే మొత్తం పెరిగిన వార్డులు రాష్ట్రవ్యాప్తంగా 197 గా ఉన్నాయి. దీంతో ఎంతో మంది ఆశావహులకు పోటీ చేసేందుకు అవకాశం లభిస్తోంది. కార్పోరేటర్ గా కీలకమైన పదవులలో వారు కూర్చునేందుకు మహత్తరమైన చాన్స్ గా ఇది ఉండబోతోంది. కేవలం కార్పోరేషన్లకే కాదు మునిసిపాలిటీలకు కూడా వార్డులను రాష్ట్రవ్యాప్తంగా పెంచుతున్నారు. దాంతో వందకు పైగా ఉన్న మునిసిపాలిటీలలో కూడా ఈ పెంపు వల్ల అంతకు నాలుగైదింతలు అవకాశాలు పెరుగుతాయని అంటున్నారు మొత్తం మీద చూస్తే కనుక ప్రస్తుతం పట్టణ స్థానిక సంస్థలలో ఇప్పటిదాకా ఉన్న ప్రజా ప్రతినిధులకు తోడుగా మరో ఇరవై నుంచి పాతిక శాతం అదనంగా చేరుతారు అని అంటున్నారు. కూటమిలో మూడు పార్టీలు ఉన్నాయి. ఎంతో మంది స్థానిక ఎన్నికల్లో పోటీకి తయారుగా ఉన్నారు. ఇపుడు వీరంతా పోటీకి బంగారు అవకాశం లభిస్తోంది. కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం పట్ల రాజకీయ ఆశావహులలో పెద్ద ఎత్తున హర్షం వ్యక్తం అవుతోంది.

===============

# జాతీయ స్థాయిలో వైసీపీ ఏకాకి

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3, (

ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్ట సవరణ బిల్లు-2026 పార్లమెంటులో ఆమోదం పొందడం జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల రాజకీయ వ్యూహానికి తగిలిన కోలుకోలేని దెబ్బ. దేశంలోని ప్రధాన రాజకీయ పక్షాలన్నీ అమరావతికి మద్దతుగా నిలిచాయి. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రం ఒంటరిగా మిగిలిపోయింది. జాతీయ స్థాయిలో ఆ పార్టీకి కనీసం గళం కలిపే మిత్రులు లేకపోవడం జగన్ రాజకీయ పరపతి ఏ స్థాయిలో పడిపోయిందో స్పష్టం చేస్తోంది.గతంలో ఢిల్లీ వేదికగా జగన్ నిర్వహించిన ధర్నాలకు తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే, ఆమ్ ఆద్మీ పార్టీ వంటివి సంఘీభావం తెలిపాయి. కానీ అమరావతి బిల్లు విషయంలో అవే పార్టీలు వైసీపీకి కనీస మద్దతు కూడా ప్రకటించలేదు. రాజ్యసభలో కీలక బిల్లుల సమయంలో బీజేపీకి అండగా నిలిచిన జగన్, అవసరమైనప్పుడు ఇండియా కూటమి నేతలను సంప్రదించడంలో విఫలమయ్యారు. ఈ ద్వంద్వ వైఖరి వల్ల జాతీయ నేతలు జగన్ రెడ్డిని నమ్మకూడదని నిర్ణయించుకున్నారు. ఫలితంగా పార్లమెంటులో వైసీపీ వాదన వినిపించడానికి ఒక్కరు కూడా ముందుకు రాలేదు.మూడు రాజధానుల నినాదంతో ఐదేళ్ల పాటు ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిని అడ్డుకున్నారన్న ఆరోపణలు ఇప్పుడు పార్లమెంటు సాక్షిగా బలపడ్డాయి. అమరావతికి చట్టబద్ధత కల్పించడం ద్వారా జగన్ ప్రతిపాదించిన మూడు రాజధానుల సిద్ధాంతాన్ని దేశవ్యాప్త పార్టీలు ఏకగ్రీవంగా తిరస్కరించినట్లయింది. వైసీపీ ఎంపీలు సభలో నిలబడి తమ వాదన వినిపించే ధైర్యం చేయలేకపోయారు. చర్చ నుంచి వాకౌట్ చేసి పారిపోవడం జగన్ పంతానికి ఎదురైన పరాజయంగా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.రాజకీయాల్లో విశ్వసనీయత చాలా ముఖ్యం. కాంగ్రెస్ నుండి బయటకు వచ్చిన తర్వాత జగన్ తన అవసరాలకు తగ్గట్టుగా అటు బీజేపీకి, ఇటు విపక్షాలకు చేరువయ్యే ప్రయత్నం చేశారు. ఈ క్రమంలో ఏ పక్షానికీ ఆయన పూర్తిస్థాయి మిత్రుడు కాలేకపోయారు. అమరావతి బిల్లు రూపంలో ఒక స్పష్టమైన వైఖరి తీసుకోవాల్సిన సమయం వచ్చేసరికి ఏ ఒక్క పార్టీ కూడా వైసీపీ పక్షాన నిలబడలేదు. ఒకప్పుడు చక్రం తిప్పాలని భావించిన నేతకు ఇప్పుడు ఢిల్లీలో కనీసం మాట వినే నాథుడు లేని స్థితి రావడం ఆశ్చర్యకరం.అమరావతి బిల్లు ఆమోదం పొందడం ద్వారా జగన్ ఐదేళ్ల పాలన, ఆయన రాజకీయ చాణక్యం రెండూ విఫలమయ్యాయని తేలిపోయింది. ఇది కేవలం రాజధాని అంశం మాత్రమే కాదు, భవిష్యత్తులో వైసీపీ జాతీయ రాజకీయాల్లో ఎదుర్కోబోయే గడ్డు పరిస్థితులకు ముందస్తు హెచ్చరిక. రాష్ట్రంలో అధికారం కోల్పోయి, కేంద్రంలో మిత్రులు లేక వైసీపీ ఇప్పుడు దిక్కుతోచని స్థితిలో పడిపోయింది. సొంత పార్టీ నేతలు సైతం జాతీయ స్థాయిలో ఎదురైన ఈ అవమానాన్ని చూసి నిర్వేదంలో మునిగిపోయారు. ఇతర రాష్ట్రాల ఎంపీలు సైతం ఏపీకి ఒకే రాజధాని ఉండాలని, అమరావతికి న్యాయం జరగాలని కోరడం జగన్ రెడ్డికి వ్యక్తిగతంగా పెద్ద ఎదురుదెబ్బ. ప్రజల మనోభావాలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకుంటే జాతీయ స్థాయిలో కూడా మద్దతు లభించదని ఈ పరిణామం రుజువు చేసింది. ఐదేళ్ల పాటు సాగించిన వింత ప్రయోగాలు ఏపీ ప్రతిష్ఠను దిగజార్చడమే కాకుండా, వైసీపీని రాజకీయంగా ఏకాకిని చేశాయి.

=================

# మైనార్టీలే గెలుపు డిసైడ్...

తిరువనంతపురం, ఏప్రిల్ 3,

కేరళ జనాభాలో ముస్లింలు సుమారు 26 శాతం, క్రైస్తవులు సుమారు 18 శాతం... కలిపి దాదాపు 45 శాతం పైగా ఉన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు తరచుగా హిందూ-ముస్లిం ధ్రువీకరణ చుట్టూ తిరుగుతుంటే, కేరళలో మాత్రం ఈ రెండు మైనారిటీ వర్గాల మొగ్గు ఎటువైపు ఉంటే ఆ కూటమి అధికార పీఠాన్ని అధిరోహిస్తుంది. దశాబ్దాలుగా యునైటెడ్ డెమోక్రటిక్ ఫ్రంట్ కు ఈ వర్గాలే కొండంత అండగా ఉంటూ వస్తున్నాయి. ముఖ్యంగా ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ వంటి పార్టీలు కాంగ్రెస్ కూటమిలో ఉండటం వల్ల ముస్లిం ఓట్లు గంపగుత్తగా యూడీఎఫ్‌కే పడేవి.ఉత్తర కేరళలోని మలప్పురం , వయనాడ్ జిల్లాలు మైనారిటీ రాజకీయాలకు కేంద్రబిందువులు. మలప్పురంలో ముస్లిం జనాభా అధికంగా ఉండటంతో ఇక్కడ ముస్లిం లీగ్ తిరుగులేని శక్తిగా ఎదిగింది. అలాగే వయనాడ్ వంటి చోట్ల ముస్లిం, క్రైస్తవ ఓటర్ల కలయిక అభ్యర్థుల గెలుపోటములను శాసిస్తుంది. ఈ జిల్లాల్లో మెజారిటీ స్థానాలను సాధించకుండా ఏ కూటమి కూడా తిరువనంతపురంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడం అసాధ్యం. గత ఎన్నికల్లో రాహుల్ గాంధీ వయనాడ్ నుండి పోటీ చేయడం కూడా ఈ మైనారిటీ సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని చేసిన వ్యూహమే. ప్రస్తుతం ప్రియాంకాగాంధీ వయనాడ్ ఎంపీగా ఉన్నారు. గతంలో మైనారిటీ ఓట్లు కేవలం కాంగ్రెస్ సొత్తని భావించేవారు, కానీ ఇటీవలి కాలంలో ఎల్డీఎఫ్ ఈ కోటలోకి చొచ్చుకెళ్లింది. మతతత్వ శక్తులను అడ్డుకోగల ఏకైక శక్తి కమ్యూనిస్టులేననే ప్రచారంతో ముస్లిం యువతను ఎల్డీఎఫ్ ఆకట్టుకుంది. అలాగే కేరళ కాంగ్రెస్ ఎం వంటి క్రైస్తవ ప్రాధాన్యత గల పార్టీని తమ కూటమిలోకి చేర్చుకోవడం ద్వారా మధ్య కేరళలోని క్రైస్తవ ఓటు బ్యాంకులో ఎల్డీఎఫ్ పట్టు సాధించింది. 2021లో ఎల్డీఎఫ్ వరుసగా రెండోసారి గెలవడానికి ఈ మైనారిటీ ఓట్ల చీలిక , మళ్లింపు ప్రధాన కారణం.ఒకప్పుడు కాంగ్రెస్‌కు వెన్నెముకలా ఉన్న క్రైస్తవ ఓటర్లలో ఇప్పుడు స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. చర్చిల్లో ఉన్న వివిధ వర్గాల మధ్య ఉన్న అంతర్గత సమస్యలు వారి ఓటింగ్ సరళిని ప్రభావితం చేస్తున్నాయి. జేకోబైట్ చర్చి వంటి వర్గాలు ఎల్డీఎఫ్‌కు మద్దతు తెలపడం యూడీఎఫ్‌కు గట్టి దెబ్బ. అదే సమయంలో, బీజేపీ కూడా క్రైస్తవ నాయకులతో మంతనాలు జరుపుతూ వారిని తమ వైపు తిప్పుకోవడానికి మైనారిటీల మధ్య అసమానతలు వంటి అంశాలను వాడుకుంటోంది.కేరళలో ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా, మైనారిటీల ప్రయోజనాలను విస్మరించడం సాధ్యం కాదు. విద్యా సంస్థలు, మతపరమైన హక్కులు , సంక్షేమ పథకాల కేటాయింపులో ఈ వర్గాలకు ఇచ్చే ప్రాధాన్యతపైనే ఆయా పార్టీల మనుగడ ఆధారపడి ఉంటుంది. ముస్లిం లీగ్ వంటి పార్టీలు యూడీఎఫ్‌లో కింగ్ మేకర్లుగా వ్యవహరిస్తుంటే, ఎల్డీఎఫ్ తనదైన సోషల్ ఇంజనీరింగ్ ద్వారా మైనారిటీ మద్దతును కూడగడుతోంది. కేరళలో మైనారిటీ ఓటు అనేది కేవలం ఒక సంఖ్య కాదు, అది ఆ రాష్ట్ర రాజకీయ సుస్థిరతను నిర్దేశించే ఒక బలమైన శక్తి. రాబోయే ఎన్నికల్లో కూడా మలప్పురం నుండి కొట్టాయం వరకు ఈ వర్గాల మనసు గెలుచుకున్న వారే కేరళ ముఖ్యమంత్రి పీఠాన్ని అధిష్టిస్తారు.

# టార్గెట్ హరీష్ రావు...

హైదరాబాద్, ఏప్రిల్ 3,



తెలంగాణ రాజకీయాల్లో ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు మాజీ మంత్రి హరీష్ రావు చుట్టూ తిరుగుతున్నాయి. నిన్నటి వరకు కేటీఆర్, కవితలపైనే విమర్శనాస్త్రాలు సంధించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఇప్పుడు తన రూటు మార్చి హరీష్ రావును టార్గెట్ చేయడం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. గతంలో ఎన్నడూ లేని విధంగా హరీష్ రావుపై భూకబ్జా ఆరోపణలు చేయడం, వ్యక్తిగత విమర్శలకు దిగడం వెనుక పెద్ద రాజకీయ వ్యూహమే ఉందన్న విశ్లేషణలు వినిపిస్తున్నాయి.రేవంత్ రెడ్డి నేరుగా పేరు ఎత్తకపోయినా, హరీష్ రావును ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలు రాజకీయంగా కలకలం రేపాయి. ముఖ్యంగా కన్న తండ్రిని పట్టించుకోని వారు.. ప్రజలను ఏం పట్టించుకుంటారు అనే అర్థం వచ్చేలా రేవంత్ చేసిన ఆరోపణలు హరీష్ రావును తీవ్రంగా ఇబ్బంది పెట్టేవిగా ఉన్నాయి. రాజకీయాల్లో ట్రబుల్ షూటర్‌గా పేరున్న హరీష్ రావుపై ఇలాంటి వ్యక్తిగత , అవినీతి ఆరోపణలు రావడం ఆయన ఇమేజ్‌కు పెద్ద సవాల్‌గా మారింది. ప్రభుత్వం ఇప్పటికే హరీష్ అనుచరులు, ఆయనకు సంబంధించిన భూ వ్యవహారాలపై విచారణకు ఆదేశించడం ఆయనను మరింత ఒత్తిడిలోకి నెట్టింది.ఈ పరిణామాల మధ్య కేంద్ర మంత్రి బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు కొత్త ట్విస్ట్‌ను ఇచ్చాయి. రేవంత్ రెడ్డి కావాలనే హరీష్ రావును ఒంటరిని చేస్తున్నారని, కేటీఆర్ మరియు కవితలతో రేవంత్ కున్న రహస్య ఒప్పందంలో భాగంగానే ఈ వ్యూహం నడుస్తోందని సంజయ్ ఆరోపించారు. అంటే, బీఆర్ఎస్ పార్టీని హరీష్ రావు చేతుల్లోకి వెళ్లకుండా అడ్డుకోవడానికి, కల్వకుంట్ల కుటుంబంలోని అంతర్గత విభేదాలను రేవంత్ తనకు అనుకూలంగా మార్చుకుంటున్నారన్నది బీజేపీ వాదన. ఈ ఆరోపణల్లో నిజమెంత ఉన్నా, రేవంత్ రెడ్డి ఒక్కసారిగా హరీష్ పై పడటం వెనుక బీఆర్ఎస్ కేడర్‌ను గందరగోళానికి గురిచేసే ప్లాన్ స్పష్టంగా కనిపిస్తోంది.ప్రస్తుతానికి పరిస్థితులు హరీష్ రావుకు వ్యతిరేకంగా మారుతున్నట్లు కనిపిస్తున్నాయి. అటు ప్రభుత్వపరంగా విచారణలు, ఇటు రాజకీయంగా సొంత పార్టీలోనే ప్రాధాన్యత తగ్గిపోతోందన్న ప్రచారం ఆయనను ఆత్మరక్షణలో పడేశాయి. కేటీఆర్ అమెరికా పర్యటనలో ఉన్న సమయంలోనే హరీష్ రావుపై ఈ స్థాయిలో దాడులు జరగడం యాదృచ్ఛికం కాదని రాజకీయ పండితులు భావిస్తున్నారు. హరీష్ రావుకు ఉన్న మాస్ ఇమేజ్‌ను దెబ్బతీయడం ద్వారా బీఆర్ఎస్‌ను బలహీనపరచవచ్చని రేవంత్ రెడ్డి భావిస్తున్నారు.ఎన్నికల సమయంలో లేదా పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు సంక్షోభాలను చక్కదిద్దే హరీష్ రావు, ఇప్పుడు తన సొంత రాజకీయ ఉనికిని కాపాడుకోవాల్సిన పరిస్థితి ఎదురైంది. రేవంత్ రెడ్డి విసురుతున్న సవాళ్లను ఆయన ఎలా ఎదుర్కొంటారన్నది ఆసక్తికరంగా మారింది. ఇప్పటికే హరీష్ రావు తనపై వస్తున్న ఆరోపణలను ఖండిస్తూ, ప్రభుత్వం వద్ద ఆధారాలు ఉంటే బయటపెట్టాలని సవాల్ విసిరారు. కానీ, అటు కాంగ్రెస్ ప్రభుత్వం, ఇటు బీజేపీ నేతల విమర్శల మధ్య ఆయన తన పట్టును ఎలా నిలుపుకుంటారో చూడాలి.రేవంత్ రెడ్డి వర్సెస్ హరీష్ రావు పోరు రాబోయే రోజుల్లో మరింత ముదిరే అవకాశం ఉంది. ఒకవైపు ప్రజా సమస్యలపై పోరాడుతూనే, మరోవైపు తనపై వస్తున్న అవినీతి మరకలను తొలగించుకోవాల్సిన బాధ్యత హరీష్ పై ఉంది. రేవంత్ రెడ్డి చేస్తున్న ఈ మైండ్ గేమ్ ' బీఆర్ఎస్‌లో చీలిక తెస్తుందా లేక హరీష్ రావును మరింత బలమైన నేతగా మారుస్తుందా అనేది కాలమే నిర్ణయించాలి.

# కాంగ్రెస్ లో గొంతు లేస్తోంది...

హైదరాబాద్, ఏప్రిల్ 3,

కాంగ్రెస్ పార్టీ అంటే సాధారణంగా ఒక అభిప్రాయం అందరికీ ఉంది. అదే అపరిమితమైన స్వేచ్ఛ ఆ పార్టీలో ఉంటుంది. ఎవరైనా తమ సొంత అభిప్రాయాలను ఏ వేదిక మీద అయినా హాయిగా చెప్పవచ్చు. అది కాంగ్రెస్ పార్టీలొ ప్లస్ అదే మైనస్ కూడా. అంతర్గత ప్రజాస్వామ్యంలో కాంగ్రెస్ ని మించిన పార్టీ వేరొకటి లేదు. అయితే అసంతృప్తులు అయినా అయినా పార్టీ వేదికల మీద నాలుగు గోడల మధ్యన చెబితేనే బాగుంటుంది. కానీ బాహాటం అయితే పార్టీ ప్రభుత్వం రెండూ ఇబ్బందుల్లో పడతాయని అంటున్నారు. ఈసారి బడ్జెట్ సెషన్ లో కాంగ్రెస్ కి కొంత ఇరకాటం ఏర్పడే విధంగా సన్నివేశాలు కనిపించాయి. అసెంబ్లీలో నల్గొండ జిల్లా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అయితే ఏకంగా ప్రభుత్వం మీద విమర్శలు చేశారు. ఖమ్మం జిల్లాతో పాటు సీఎం సొంత నియోజకవర్గంలో పనులు చేసిన కాంట్రాక్టర్లకు మాత్రమే బిల్లులు చెల్లిస్తున్నారని అదే ఇతర ప్రాంతాలలో కాంట్రాక్టర్లకు పెండింగులో పెడుతున్నారని వాపోయారు. అంతే కాదు ఎమ్మెల్యేలు గెలవకపోతే సీఎం కానీ మంత్రులు కానీ ఎక్కడ అని లాజిక్ పాయింట్ లేవదీశారు. అంతటితో ఊరుకోలేదు, తన నియోజకవర్గాలలో అభివృద్ధి పనులు సాగడం లేదని అచ్చం విపక్షం గొంతుకతో విమర్శలు చేశారు. ఎమ్మెల్యేలకు నియోజకవర్గం నిధులు ఇవ్వకపోతే ఎలా అని ఆయన ప్రశ్నించారు. ఒక విధంగా కోమటిరెడ్డి మాటలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పూర్తిగా డిఫెన్స్ లో పడేశాయని అంటున్నారు ఇక శాసనమండలిలో చూస్తే ఎమ్మెల్సీ విజయశాంతి కాంగ్రెస్ ప్రభుత్వం మీద తనదైన శైలిలో విమర్శలు చేశారు. ఉద్యమ కారులకు ప్రభుత్వం చేసిన న్యాయం ఏమిటని సూటిగా ప్రశ్నించారు. వారికి ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చామని రెండేళ్ళు అవుతున్నా ఇంకా వాటిని నెరవేర్చలేదని ఆమె విమర్శించారు. ఉద్యమంలో అమరులైన కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇస్తామని చెప్పారని అలాగే ఉద్యమ కారులకు నెలకు పాతిక వేల రూపాయల గౌరవ భృతి ఇస్తామని హామీ ఇచ్చారని ఆమె గుర్తు చేశారు. ఉద్యమకారులు లేకపోతే సీఎం అయినా మంత్రులు అయినా ఉండేవారా అని ఆమె నిలదీసినంత పని చేశారు. ఈ విధంగా కాంగ్రెస్ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ ఇద్దరూ తమ సొంత ప్రభుత్వం మీద విమర్శలు గుప్పించడంతో కొంత ఇబ్బందికరమైన పరిస్థితిలో ప్రభుత్వం పడింది అని అంటున్నారు. జీవన్ రెడ్డితో మొదలు : ఇక సీనియర్ మోస్ట్ కాంగ్రెస్ లీడర్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి కాంగ్రెస్ మీద తీవ్ర విమర్శలు చేసి పార్టీ వదిలి వెళ్లారు. పార్టీలో ఉంటూ ఈ ఇద్దరూ ఒకింత అసంతృప్తితోనే ప్రభుత్వం మీద విమర్శలు చేశారు అని అంటున్నారు. ఇంకా చాలా మంది తమలోపల అసంతృప్తిని దాచుకున్నారు అని అంటున్నారు. ఇప్పటిదాకా ఒక ఎత్తు ఇక మీదట మరో ఎత్తు అన్నట్లుగానే ఈ పరిస్థితి కాంగ్రెస్ లో ఉందని అంటున్నారు. అయితే ఈ అసంతృప్తిని తగ్గించే ప్రయత్నం చేయాలి. అలాగే బహిరంగ విమర్శలు చేయకుండా చూసుకోవాలి. ఇప్పటి నుంచే డ్యామేజ్ కంట్రోల్ చేసుకోకపోతే విపక్షాలకు ఇది ఆయుధంగా మారుతుందని గతానుభవాలను చూసిన వారు కాంగ్రెస్ లో పెద్దలుగా ఉన్న వారు హితైషులు చెబుతున్నారు

# మళ్లీ 3వ వారంలో పార్లమెంట్ సెషన్స్...

న్యూఢిల్లీ, ఏప్రిల్ 3

కేంద్ర ప్రభుత్వం మహిళా రిజర్వేషన్ల అమలును వేగవంతం చేసేందుకు ఏప్రిల్ 16 నుంచి 18 వరకు మూడు రోజుల పాటు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలను నిర్వహించాలని నిర్ణయించింది. 2023లో ఆమోదం పొందిన ఈ చట్టం.. కొత్త జనగణన, నియోజకవర్గాల పునర్విభజన తర్వాతే అమల్లోకి వస్తుందని గతంలో పేర్కొన్నారు. అయితే, తాజా సవరణల ద్వారా ఈ నిబంధనలను సడలించి, 2029 సార్వత్రిక ఎన్నికల నాటికే 33 శాతం మహిళా కోటాను అమలు చేయాలన్నది ప్రభుత్వ ప్రధాన వ్యూహం.ఈ ప్రత్యేక సెషన్‌లో ప్రవేశపెట్టబోయే ప్రతిపాదనల్లో అత్యంత కీలకమైనది లోక్‌సభ స్థానాల పెంపు . ప్రస్తుతం ఉన్న 543 స్థానాలను 816కు పెంచాలని ప్రభుత్వం యోచిస్తోంది. దీనివల్ల పెరిగిన స్థానాల్లో సుమారు 273 సీట్లను మొత్తం స్థానాల్లో మూడో వంతు మహిళలకు కేటాయించే అవకాశం ఉంటుంది. ఇలా చేయడం వల్ల ప్రస్తుతం ఉన్న పురుష ఎంపీల ప్రాతినిధ్యానికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా, అదనపు స్థానాల ద్వారా మహిళా రిజర్వేషన్లను అమలు చేయవచ్చని కేంద్రం భావిస్తోంది. ఇదే తరహా మార్పులను రాష్ట్ర అసెంబ్లీల్లో కూడా ప్రవేశపెట్టనున్నారు. అమలు ప్రక్రియలో ఉన్న ప్రధాన అడ్డంకిని తొలగించేందుకు ప్రభుత్వం ఒక వినూత్న మార్గాన్ని ఎంచుకుంది. కొత్త జనగణన కోసం వేచి చూడకుండా, 2011 జనాభా లెక్కల ఆధారంగానే నియోజకవర్గాల పునర్విభజన చేపట్టేందుకు వీలుగా డీలిమిటేషన్ చట్టాన్ని సవరించనున్నారు. దీనివల్ల జనాభా నియంత్రణ పాటించిన దక్షిణాది రాష్ట్రాల సీట్ల సంఖ్య తగ్గకుండా, అన్ని రాష్ట్రాల్లోనూ దాదాపు 50 శాతం మేర సీట్లు పెరిగేలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఇందుకోసం ఒక రాజ్యాంగ సవరణ బిల్లుతో పాటు సాధారణ బిల్లును కూడా సభలో ప్రవేశపెట్టనున్నారు.

# హైదరాబాద్ కు మరో డాల్బీ థియేటర్

హైదరాబాద్, ఏప్రిల్ 3,

రెండు వారాల కిందట హైదరాబాద్‌లో ప్రారంభమైన అల్లు సినిమాస్ డాల్బీ థియేటర్ ఇప్పుడు నగరానికే ఓ స్పెషల్ అట్రాక్షన్. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ ఫ్యామిలీ పేరుతో దేశంలోనే అతిపెద్ద డాల్బీ స్క్రీన్‌ను హైదరాబాద్‌కు తీసుకొచ్చింది. ఇప్పుడు సూపర్ స్టార్ మహేష్ బాబు కూడా హైదరాబాద్‌కు మరో డాల్బీ థియేటర్‌ను తీసుకురాబోతున్నారు. మహేష్‌కు థియేటర్లు కొత్తకాదు.. ఆయన చాలా ఏళ్లుగా ఈ బిజినెస్‌లోనే ఉన్నారు. ఇప్పుడు మహేష్ కూడా హైదరాబాద్‌కు డాల్బీ తెస్తున్నారు.సూపర్ స్టార్ మహేష్‌బాబు చాలా ఏళ్ల కిందటి నుంచి వివిధ రకాల బిజినెస్‌లలో ఉన్నారు. అందులో ముఖ్యమైంది మూవీస్. ప్రముఖ ఎగ్జిబిటర్, డిస్ట్రిబ్యూటర్ ఆసియన్ సునీల్ భాగస్వామ్యంతో మహేశ్‌బాబు ఎఎంబీ సినిమాస్‌ను ప్రారంభించారు. ఈ బ్యానర్ కింద వివిధ నగరాల్లో మల్టిప్లెక్స్‌లు ఉన్నాయి.

అల్లు సినిమాస్ ఈ మధ్యన హైదరాబాద్‌లో డాల్బీ థియేటర్‌ను ప్రారంభించింది కానీ.. అసలు సౌత్ ఇండియాలో మొట్టమొదటి డాల్బీ థియేటర్‌ను ఇంట్రడ్యూస్ చేసింది మహేష్ బాబే. ఈ జనవరి 16న బెంగళూరులోని లో సౌత్ ఇండియాలోనే మొట్టమొదటి డాల్బీ థియేటర్‌ను మహేష్ ప్రారంభించారు. 9 స్క్రీన్‌లు ఉన్న ఆ మల్టిప్లెక్స్‌లో 588 సీట్లు ఉన్న పెద్ద థియేటర్‌ను డాల్బీగా మార్చారు. ఇప్పుడు అదే క్రమంలో హైదరాబాద్‌కు ఆయన డాల్బీ థియేటర్‌ను తెస్తున్నారు.

హైదరాబాద్ సినిమా కూడలి అయిన ఆర్టీసీ క్రాస్ రోడ్స్ ని సుదర్శన్ థియేటర్‌ను మహేష్‌బాబు భాగస్వామ్యంలో ఆసియన్ సంస్థ ఏఎంబీ క్లాసిక్ పేరుతో మల్టిప్లెక్స్‌గా మారుస్తోంది. పాత థియేటర్ స్థానంలో మొత్తం 7 స్క్రీన్ల మల్టిప్లెక్స్ అక్కడ వస్తోంది. ఇప్పుడు అందులో ఓ ఆడిటోరియంను డాల్బీ థియేటర్‌గా మారుస్తున్నారు. 4ఐ లేజర్ ప్రొజెక్షన్‌తో డాల్బీ విజన్ స్క్రీన్ అందుబాటులోకి వస్తోంది. ఇప్పటికే కోకాపేటలో దేశంలోనే అతిపెద్ద డాల్బీ స్క్రీన్ అందుబాటులోకి వచ్చింది. ఇది వెస్ట్ హైదరాబాద్‌లో ఉంటే.. మహేష్ డాల్బీ థియేటర్ హైదరాబాద్ నడిబొడ్డున రానుంది. పైగా క్రాస్‌రోడ్ అంటే సినిమా జంక్షన్. సో నగరవాసులకు అందుబాటులోకి స్క్రీన్ వస్తోంది. ఈ ఏడాది చివరి నాటికి క్లాసిక్ డాల్బీ రెడీ కానుంది. మహేష్‌బాబు సినిమానే కాదు... హైదరాబాద్‌లో అతి తొందరలోనే మరో డాల్బీ సినిమా అందు?టులోకి వస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీస్ జీడిమెట్ల రంగా థియేటర్‌ను తీసుకుని దానిని పూర్తిగా ఆధునీకరిస్తోంది.

ఈ థియటర్‌కూడా డాల్బీ విజన్ స్క్రీన్‌తో సిద్ధమవుతున్నట్లు సమాచారం. అది ఈ ఏడాది జూన్ నాటికే రెడీ అవుతుందంట.. అయితే ఇక హైదారబాద్ వాసులకు పండుగే. ఈ ఏడాది చివరినాటికి మొత్తం మూడు డాల్బీ థియేటర్లు హైదరాబాద్‌లో అందుబాటులో ఉంటాయి. అలాగే నగరంలోని పెద్ద స్క్రీన్, థియేటర్ అయిన ప్రసాద్సు కూడా ఆధునీకరించారు. లేటెస్ట్.. ప్రొజెక్షన్ అందుబాటులోకి తెచ్చారు. ఇక హైదరాబాద్‌కు ఉన్న లోటు స్క్రీన్. ఒకప్పుడు ప్రసాద్స్‌లో ఉన్న ఐ మ్యాక్స్ సేవలు నిలిచిపోవడంతో ఆ లోటు అలాగే మిగిలిపోయింది.

ఇప్పుడు మన సినిమాలు భారీ విజువల్ ఎఫెక్ట్స్‌తో వస్తున్నాయి. భారీ స్క్రీన్‌లపై వాటిని అనుభూతి చెందితే ఆ థ్రిల్లే వేరు. వారణాసి, రామయణ్ లాంటి ఇండియన్‌మూవీస్‌ను ఇప్పుడు ఐమాక్స్ ఫార్మాట్‌లో చిత్రీకరించారు. మరికొన్ని భారీ సినిమాలు కూడా వస్తాయి. అయితే హైదరాబాద్‌లో స్క్రీన్ కూడా మహేష్‌బాబునే తీసుకొచ్చే అవకాశం ఉంది. ఆసియన్ భాగస్వామ్యంతో హకీంపేట్ వద్ద భారీ థియేటర్‌ను నిర్మిస్తున్నారు. ఇందులో ఓ స్క్రీన్ ఐమాక్స్ అవుతుందనే ప్రచారం జరుగుతోంది కానీ.. దానిని వాళ్లు అధికారికంగా ధ్రువీకరించలేదు.

===============

# అడ్డూ, అదుపు లేకుండా ఫీజులు....నిద్రౌతున్న విద్యాశాఖ

నల్గొండవరంగల్, ఏప్రిల్ 3,

జూన్ లో కొత్త విద్యాసంవత్సరం ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ఫీజులు ఎలా ఉంటాయన్న ఆందోళన విద్యార్థుల తల్లిదండ్రుల్లో మొదలైంది. ఇప్పటికే ప్రయివేటు, కార్పొరేట్ స్కూళ్లో ఫీజులు పెంచుతున్న సంకేతాలు యాజమాన్యాల నుంచి తల్లిదండ్రులకు అందాయి. పరిస్థితులు ఎలా ఉన్నా యాజమాన్యాలు ఏడాది కోసారి 20 నుంచి 30 శాతం ఫీజులు పెంచేస్తున్నాయి. నియంత్రించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి. ఫీజుల భారం లేకుండా చేస్తామని గత సర్కార్ కమిటీల పేరిట సాగదీసింది. ప్రస్తుత ప్రభుత్వం గద్దెనెక్కి రెండేం డ్లు దాటినా ఫీజుల దోపిడీని అరికట్టలేకపోయింది. ఇది వచ్చే విద్యాసంవత్సరానికైనా అమల్లోకి వస్తుందా అన్నది సంశయంగానే ఉంది. దీనిపై స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే. రాష్ట్రంలో విద్యా సంవత్సరం అంటే ఫీజుల దోపిడీ అన్నట్టుగా మారింది. ఇంజినీరింగ్ విద్యకు అత్యధిక వార్షిక ట్యూషన్ ఫీజు రూ.1.83 లక్షలు. అదే పాఠశాల విషయానికి వస్తే కార్పొరేట్ స్కూళ్లలో రూ.5 లక్షలు! పటాన్చెరు ప్రాంతానికి చెందిన ఓ పాఠ శాల కొద్దిరోజుల క్రితం పాఠ్యపుస్తకాల ధరలను రూ.18 వేలకు పెంచింది. అలాగే పేరొందిన ప్రముఖ విద్యా సంస్థలు ఆరో తరగతి ఫీజును అమాంతం 30 వేల రూపాయలు అదనంగా పెంచాయి! దీన్ని సాకుగా చూపెడుతూ కొన్ని యాజమాన్యాలు మా దగ్గర ఫీజు తక్కువగా ఉంది. బయట చూడండి మీకే తెలుస్తుంది అంటూ ఏదో తక్కువ చేస్తున్నట్టు నటి స్తూ అందినకాడికి దండుకుంటున్నాయి. ఇలాగైతే సామా న్యుల పిల్లలకు విద్య అందేనా? ఈ దోపిడీకి కళ్లెమెప్పుడు? ఈ ప్రశ్నే తల్లిదండ్రుల గుండెలో ఇప్పుడు ఒక ఆందోళనగా ఉంటోంది. ఇంత బహిరంగంగా ఫీజుల్ని పెంచుతుంటే, ప్రభుత్వ పెద్దల కట్టడి చేసే చర్యలు మాటలకే పరిమితం కావడం శోచనీయం. ప్రభుత్వం ఏడాది క్రితమే ఫీజుల నియంత్రణకు చట్టం తెచ్చేందుకు బిల్లు నమూనా సిద్ధమైనప్పటికీ, దాని పై ఇంకా స్పష్టమైన నిర్ణయం తీసుకోలేదు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో అనేక అంశాలపై బిల్లులు ఆమోదం పొంది నా ఫీజుల బిల్లును మాత్రం ఆమోదానికి పెట్ట లేదు. దీని వెనుక అంతర్య మేంటి? వ్యక్తిగత అంశాలపై సవాల్ విసురు కునేందుకు సమయం కేటాయించిన అధికార, ప్రధాన ప్రతిపక్షసభ్యులు లక్షల మందికి ఉపయోగపడే బిల్లు గురించి ఎందుకు మాట్లాడలేదు? కావాలనే పక్కన పడేశారా అన చర్చ ఇప్పుడు నడుస్తోంది. దీనికి జవాబు పాలకులే చెప్పాలి. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం పాఠశాలల ఫీజుల నియంత్రణ చట్టాన్ని తీసుకురావాలని 2022 జనవరి 17న జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆనాటి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కానీ, ఆచరణలో అడుగు కూడా ముందుకు పడలేదు. ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రస్తుత సర్కార్ రుసుములను కట్టడి వేసేందుకు కమిటీని ఏర్పాటు చేస్తామని 2024 సెప్టెంబర్లో ప్రకటించింది. రాష్ట్ర విద్యాకమిషన్ కూడా దీనికోసం చట్టం తీసుకురా వాలని స్పష్టంగా సిఫార్సు చేసింది. అయినప్పటికీ అమల్లోకి రాకపోవడం ప్రభుత్వ చిత్తశుద్ధిపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఒకవైపు విద్య వంటి ప్రాథమిక హక్కు విషయంలో ఇలా ఆలస్యం చేయడం అనేక అనార్థాలకు దారితీస్తుందని మేధావులు, విద్యావేత్తల అభిప్రాయం. ఇంకోవైపు, అందరికీ అందుబా టులో నాణ్యమైన విద్య అనే నినాదం ప్రజలను ఆకర్షించేలా ఉన్నప్పటికీ, వాస్తవ పరిస్థితులు దానికి విరుద్ధంగా కనిపిస్తున్నాయి. ముఖ్యమంత్రి స్థాయిలో విద్యకు ప్రాధాన్యత ఇస్తున్నామనే ప్రకటనలు వినిపిస్తున్నాయి. యంగ్ ఇండియా వంటి పేర్లతో కొత్త ప్రభుత్వ పాఠశాలల ప్రచారం జరగడం ఒకవైపు ఆశాజనకంగా కనిపించినా, టెక్నో, గ్లోబల్, ఒలింపియాడ్ వంటి పేర్లతో ప్రయివేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు అధిక ఫీజులతో దోచుకుంటున్నాయి. ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేస్తూ ఫీజులు పెంచుకునేందుకు పాలకవర్గాలే అవకాశం కల్పిస్తున్నాయి. కొన్ని పాఠశాలలు అదనపు ఫీజులు, ప్రత్యేక కార్యక్రమాల పేరుతో మరింత భారాన్ని మోపుతు న్నాయి. దీనివల్ల మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి కుటుంబాలు తీవ్ర ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. విద్యను వ్యాపారంగా మార్చే ధోరణి పెరుగు తున్నప్పుడు, ప్రభుత్వ నియంత్రణ ఉండాలి. కానీ, లేకపోవడం బాధాకరం. విద్య అనేది లాభాపేక్షతో నడిచే రంగం కాకూడదు. అది సమాజ అభివృద్ధికి పునాది. అందరికీ సమాన అవకాశాలు కల్పించడం ప్రభుత్వ బాధ్యత. దీన్ని నిర్వర్తించడంలో ఆలస్యం చేయడమంటే భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టినట్టే. ఇలాంటి పరిస్థితుల్లో మాటలు కాకుండా చర్యలు అవసరం. ఇప్పటికైనా ఫీజుల నియంత్రణకు ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకురావాలి. ఆ చట్టంలో ప్రతి పాఠశాల ఫీజుల నిర్మాణం పారదర్శ కంగా ఉండేలా నిబంధనలు పెట్టాలి. నియంత్రణ సంస్థను ఏర్పాటు చేసి, ఫీజుల పెంపుపై పర్యవేక్షణ చేయాలి.

# కబ్జా కోరల్లో చెరువులు

వరంగల్, ఏప్రిల్ 3,

చినుకు పోనుకోకపోతే గత ఏడాది వర్షాకా లంలో పడ్డ తిప్పలు మళ్ళీ పడాల్సిన పరిస్థితి ఎదురవక తప్పదు. ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా వందలాది చెరువులు, కుంటలు, నాళాలు కబ్జా కోరల్లో చిక్కిపోయాయి. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా నాలుగు వేలకు పైగా చెరువులు, కుంటలు ఉండగా అందు లో వెయ్యికి పైగా చెరువులు, కుంటలు అధిక విస్తీర్ణంలో కబ్జాలకు గురైనట్లు ఆరోపణలు వస్తున్నాయి. పట్టణాల్లో ఉన్న చెరువులను ఆక్రమించిన కొందరు అందులో అక్రమ నిర్మాణాలు చేపట్టడం, గ్రామస్థాయిలో ఉన్న చెరువులు, కుంటలు ఆక్రమించిన వారు అందులో వ్యవసాయం చేయడం వల్ల చెరువులు, కుంటలు నీటి నిలువ సామర్థ్యం తగ్గిపోయి రోజు రోజుకు కుంచించుచకుపోతున్నానే విమర్శలు వస్తున్నాయి. అలాగే వరద (నాళాలు) కాలువలను ఆక్రమించడం వల్ల వర్షం నీరు కుంటలు, చెరువుల్లోకి చేరే పరిస్థితి లేకుండా పోయిందనే విమర్శలు వస్తున్నాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రధాన చెరువులుగా గుర్తించిన వాటిని సైతం ఆక్రమిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. చెరువులు, కుంటల బఫర్ జోన్, ఫుల్ ట్యాంక్ లెవెల్ (ఎఫ్ టి ఎల్) పరిధిలను దాటేసి కూడా కొందరు చెరువుల్లోకి చొరబడి చెరువులను చెరబడుతున్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రభుత్వంలోని వివిధ శాఖల పరిధిలో ఉ న్న చెరువులు, కుంటలకు నిర్ణీత దూరంలో బఫర్ జోన్, ఎఫ్ టీ ఎల్ ఉండాల్సి ఉండగా, ఎక్కడ కూడా అటువంటి పరిస్థితి లేదనే విమర్శలు వస్తున్నాయి. కుంటలు, చెరువుల ఆక్రమణ రోజురోజుకు పెరిగిపోయి పట్టణాలు, పల్లెలో వర్షాకాలం వరదల ముంపు తీవ్రత పెరగడానికి కారణంగా మారిందని ఆరోపిస్తున్నారు. గత ఏడాది అక్టోబర్ లో కురిసిన భారీ వర్షాలకు త్రీ నగరి గా పేరుగాంచిన వరంగల్ రోడ్లన్నీ నదులుగా మారడం, ఎక్కడి నీరు అక్కడే తిష్ట వేసి అనేక కాలనీలు రోజుల తరబడి జలదిగ్బంధంలో చిక్కుకొని భారీగా ఆస్తులు నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. రైళ్ల రాకపోకల తో పాటు, రోడ్డు రవాణా కూడా పూర్తిగా స్తంభించిపోయింది. అయినప్పటికీ ఇప్పటివరకు అధికార వర్గాలు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చెరువులు, కుంటలు, నాళాలు ఆక్రమణకు గురవుతున్నా పట్టించుకోకపోవడం, దీనికి తోడు అక్రమ నిర్మాణాలను క్రమబద్ధీకరించడం, ఆక్రమించిన చెరువులు, కుంటలు, నాళాల్లో నిర్మించిన అక్రమ నిర్మాణాలకు రోడ్లు, విద్యుత్తు, డ్రైనేజీ సౌకర్యం కల్పించడం విమర్శలకు తావిస్తోంది. దీనివల్ల చెరువులు, కుంటలు, నాళాల విస్తీర్ణం రోజురోజుకు కూచించుకుపోయి, భవిష్యత్తులో చెరువులు, కుంటలు, నాళాలు పూర్తిగా కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడనుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చెరువులు, కుంటలు ఆక్రమించడం వల్ల వర్షాకాలంలో వరద నీరు చెరువుల్లోకి వెళ్లకుండా, దిగువకు వెళ్ళిపోయి భూగర్భ నీటిమట్టం స్థాయి తగ్గుతుందనే విమర్శలు వస్తున్నాయి. హైదరాబాద్ మహానగరంలో చెరువులు, కుంటలు, నాళాల ఆక్రమణలను తొలగించడానికి 'హైడ్రా' ఏర్పాటుచేసిన విధంగా ప్రతి జిల్లాలో కూడా చెరువులు, కుంటలు, నాళా లు, ఇతర అక్రమ నిర్మాణాలను కట్టడి చేయడానికి ప్రత్యేక సంస్థను ఏర్పాటు చేయాలనిప్రజలు కోరుతున్నారు. ఇప్పటికే చెరువులు, కుంటలు, నాళాలు ఆక్రమించిన వారిని తొలగించాలని, భవిష్యత్తులో మళ్లీ ఆక్రమణ లు జరగకుండా పటిష్టమైన కార్యాచరణ చేపట్టి చెరువులు, కుంటలు, నాళాల రక్షణకు ప్రభుత్వం కృషి చేయాలి.

చెరువులు, కుంటలు, నాళాల ఆక్రమణ వల్ల రైల్వే శాఖకు కూడా భారీగా నష్టాన్ని తెచ్చిపెడుతోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో రైల్వే ట్రాక్ వెంట ఉన్న చెరువులు, కుంటలు, నాళాలు ఆక్రమించడం వల్ల భారీ వర్షాలకు ఒక్కసారిగా వరద ఉప్పొంగి ప్రవహించడం వల్ఎక్కడైనా చెరువు తెగితే రైల్వే ట్రాక్ పూ ర్తిగా నీట మునిగి రైళ్ల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. అక్టోబర్ 2025లో కురిసిన భారీ వర్షాలకు కాజీపేట నుండి డోర్నకల్ సెక్షన్లో కొన్ని కుంటలు తెగిపోవడంతో భారీ వరద రైల్వే ట్రాక్ ను ముం చెత్తింది. దీనితో ఒకరోజు పూర్తిగా దక్షిణాది నుండి ఉత్తరాదికి రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. రైల్వే స్టేషన్లన్నీ కూడా చెరువులను తలపించాయి. అలాగే వర్షాకాలంలోకురిసిన భారీ వర్షానికి కేసముద్రం ఇంటికన్నె రైల్వే స్టేషన్ల మధ్య రైల్వే ట్రాక్ కొట్టుకుపోయింది. దీనితో రోజులపాటు రైళ్ల రాకపోకలు స్తంభించాయి. రైల్వే శాఖ 'ట్రాక్ ఎఫెక్టెడ్ ట్యాంక్స్' ను గుర్తించి వాటి నుండి వరద ముప్పు నివారణకు కూడా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఇరిగేషన్, పంచాయతీరాజ్, రెవెన్యూ శాఖలు స్పందించి ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో ఉన్న చెరువులు, కుంటలకు, నాళా ల ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ సర్వే నిర్వహించి , హద్దులు నిర్ణయించి ఎఫ్ టీ ఎల్ పరిధిలో నిర్మించిన నిర్మాణాలను తొలగించి, చెరువులు, కుంటలు, నాళాలను పరిరక్షించే కార్య క్రమాలను చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. చెరువులు, కుంటలు, నాళాలు ఆక్ర మణకు గురైతే సంబంధిత శాఖల అధికారులపై చర్యలు తీసుకునే విధంగా ప్రభుత్వం నిబంధనలు రూపొందించాల్సిన అవసరం ఉందని డిమాండ్ చేస్తున్నారు. అలాగే ఎప్పటికప్పుడు చెరువులు, కుంటలు, నాళాలు ఆక్రమణలకు గురికాకుండా నిరంతర పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# వేముల వర్సెస్ కోమటిరెడ్డి





హైదరాబాద్, ఏప్రిల్ 3,

తెలంగాణలో హ్యామ్ రోడ్డు టెండర్ల చుట్టూ అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య మాటల యుద్ధం ముదిరింది. రూ. 8 వేల కోట్ల స్కామ్ జరుగుతోందని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపించగా.. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వాటిని తీవ్రంగా ఖండించారు. టెండర్లు అన్నీ కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారమే పారదర్శకంగా జరుగుతున్నాయని.. తనపై బురద చల్లడం మానుకోవాలని కోమటిరెడ్డి హెచ్చరించారు. ఈ వివాదం ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారిందితెలంగాణ రాజకీయాలు హాట్ హాట్‌గా సాగుతున్నాయి. ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ సభ్యుల మధ్య మాటల యుద్ధం తారాస్థాయికి చేరుకుంది. రాష్ట్రంలో అభివృద్ధి, పలు శాఖల్లో అవినీతిపై సభ్యులు విమర్శలు గుప్పించుకున్నారు. ఇక తాజాగా.. రాష్ట్ర రాజకీయం రోడ్ల అభివృద్ధి, హ్యామ్ టెండర్ల చుట్టూ తిరుగుతోంది. తనపై, ప్రభుత్వంపై మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి చేస్తున్న అవినీతి ఆరోపణలను రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. తన వ్యక్తిత్వాన్ని, పనితీరును ఉ ద్దేశించి మంత్రి కీలక కామెంట్స్ చేశారు. తన సుదీర్ఘ రాజకీయ ప్రస్థానంలో ఎప్పుడూ అవినీతికి తావివ్వలేదన్నారు. తాను నిప్పు లాంటి వ్యక్తినని.. తన రాజకీయ జీవితంలో ఇప్పటివరకు ఎలాంటి అవినీతి మరకలు లేవన్నారు. కనీసం ఆరోపణలు కూడా రాలేదని.. అలాంటిది తన శాఖపై బురద చల్లాలని చూడటం హాస్యాస్పదంగా ఉందని కోమటిరెడ్డి మండిపడ్డారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ పద్ధతిలో చేపడుతున్న రోడ్డు పనుల్లో భారీ స్కామ్ జరుగుతుందన్న విమర్శలను కోమటిరెడ్డి ఖండించారు. హ్యామ్ రోడ్ల టెండర్లలో ఎలాంటి అవినీతి జరగలేదని అన్నారు. పారదర్శకంగానే రోడ్ల నిర్మాణం జరుగుతోందని వివరించారు. ఈ టెండర్లన్నీ కేంద్ర ప్రభుత్వానికి చెందిన నేషనల్ హైవేస్ అథారిటీ నిబంధనల ప్రకారమే ఖరారు చేసినట్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదని, తప్పుడు ప్రచారాలు నమ్మవద్దని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి రోడ్ల నిర్మాణం, నిబంధనల గురించి ఏమాత్రం అవగాహన లేదని విమర్శించారు. రోడ్ల గురించి, టెండర్ల ప్రక్రియ గురించి వేముల ప్రశాంత్ రెడ్డికి కనీస జ్ఞానం లేదన్నారు. గత పదేళ్లలో రాష్ట్రంలో రోడ్లను అధ్వాన్నంగా మార్చిన వారు ఇప్పుడు తమపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందని కోమటిరెడ్డి ఎద్దేవా చేశారు. కాగా, రోడ్ల అభివృద్ధి పేరిట తీసుకొస్తున్న హ్యామ్ రోడ్స్ విధానంలో రూ.8 వేల కోట్ల స్కాం జరుగుతుందని వేముల ప్రశాంత్ రెడ్డి ఇటీవల ఆరోపించారు. 6 వేల కిలోమీటర్ల హ్యామ్ మోడల్ రోడ్లకు రూ. 13 వేల కోట్లతో టెండర్ల పిలిచారన్నారు. మొబిలైజేషన్ కింద 10 శాతం అంటే రూ. 1300 కోట్లు ముందే ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమయ్యిందని ఆరోపించారు. ఈ టెండర్‌లో ఎక్సెస్ టెండర్ వేసుకోవాలని ప్రభుత్వమే సలహాలు ఇవ్వటాన్ని ఆయన తప్పుబట్టారు. హ్యామ్ మోడల్ రోడ్ల విషయంలో రేవంత్ ప్రభుత్వం మరోసారి రివ్యూ చేసుకోవాలని సూచించారు. ఈ రోడ్లను జేఇంఫ్రా , బృందా ఇంఫ్రా కంపెనీలకు ఇచ్చేందుకు సిద్ధమయ్యాని.. ఈ కంపెనీలకు అనుభవం లేదని.. ఆర్అండ్‌బీలో పనులు చేసిన దాఖలాలు లేవని అన్నారు. దీనిపై విజిలెన్స్‌కు ఫిర్యాదు చేస్తామని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రశాంత్ రెడ్డి చేసిన ఈ ఆరోపణలకు తాజాగా కోమటిరెడ్డి కౌంటర్ ఇచ్చారు.

# మీ సేవ కేంద్రాల ఛార్జీల విషయంలో కీలక మార్పులు

హైదరాబాద్, ఏప్రిల్ 3,

తెలంగాణ రాష్ట్రంలో పౌర సేవలను డిజిటల్ రూపంలో ప్రజలకు చేరవేసే మీ సేవ కేంద్రాల ఛార్జీల విషయంలో ప్రభుత్వం కీలక మార్పులు చేసింది. 15 ఏళ్లుగా ఉన్న పెంపు డిమాండ్‌ను ఇన్ని రోజులు నెరవేర్చారు. ఇప్పుడు పెరిగిన ఛార్జీల ప్రకారం ఏయే సర్టిఫికెట్లకు ఎంత వసూలు చేస్తారో చూద్దాం. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే. రామకృష్ణారావు ఉత్తర్వుల మేరకు, బుధవారం నుంచి అన్ని రకాల పౌరసేవలపై వినియోగ ఛార్జీలు పెరిగాయి. గతంలో కేవలం వినియోగ ఛార్జీలు మాత్రమే ఉండగా, ఇప్పుడు ప్రభుత్వం వీటికి 18 శాతం జీఎస్టీని అదనంగా చేర్చింది. మీ సేవలో అందించే సేవలను ప్రధానంగా రెండు కేటగిరీలుగా విభజిస్తారు. కేటగిరి ఏలో ఉండే డాక్యుమెంట్ స్కాన్ లేదా సంబంధిత విభాగాల విచారణ అవసరం లేని సేవలు ఉంటాయి. గతంలో దీనికి 35 రూపాయలు వసూలు చేసే వారు. ఇప్పుడు దీన్ని 62 రూపాయలకు పెంచారు. కేటగిరి బీలో వివిధ శాఖల విచారణ లేదా పరిశీలిన తర్వాత అందించే సేవలు వస్తాయి. ఈ కేటగిరి కింద అందించే సేవలకు 45 రూపాయలు తీసుకునే వాళ్లు. ఇప్పుడు దాన్ని 80 రూపాయలకు పెంచారు. వాస్తవానికి ప్రభుత్వం ప్రకటించిన పెంపు 50శాతమే అయినప్పటికీ జీఎస్టీని కూడా పరిగణలోకి తీసుకుంటే ఈ భారం 77 శాతం నుంచి 78 వరకు పెరుగుతుంది. ఈ ధరల పెంపు ముఖ్యంగా సర్టిఫికెట్లు కోసం మీ సేవ కేంద్రాలకు వెళ్లి వారిపై ప్రభావం చూపనుంది. ఇప్పటి వరకు కుల ధ్రువీకరణ పత్రం తీసుకునే వారు కేవలం 45 రూపాయలు చెల్లిస్తే సరిపోతుంది. ఇప్పుడు ఆ సర్టిఫికెట్ కోసం 80 రూపాయలు చెల్లించాలి. గతంలో దరఖాస్తుతోపాటు నాలుగు కంటే ఎక్కువ పేజీలు స్కాన్ చేయాల్సి వస్తే పేజీకి రెండు రూపాయలు వసూలు చేసే వాళ్లు ఇప్పుడు అది 2.50కు పెంచారు. ప్రజలపై భారం వేసిన ప్రభుత్వం మీ సేవ కేంద్రాల నిర్వాహకులకు ఊరట కల్పించింది. వారి కమిషన్లు పెంచింది. కేటగిరి ఏలో సేవలకు గతంలో 13 రూపాయల కమీషన్ ఉండేది. దీన్ని ఇప్పుడు 40.34 రూపాయలకు పెంచారు. కేటగిరి బీ సేవలకు 52.10 రూపాయాల కమిషన్ ఇస్తారు.

ఎక్కువ తీసుకుంటే ఎవరికి ఫిర్యాదు చేయాలి?


ప్రభుత్వం నిర్ణయించిన ఈ కొత్త ధరల కంటే మీ సేవ కేంద్రాల నిర్వాహకులు అదనంగా వసూలు చేయడానికి లేదు. అలా ఎవరైనా వసూళ్లకు పాల్పడిదే 1100 లేదా 18004251110 నెంబర్లకు ఫోన్ చేయవచ్చు లేదా. కు మెయిల్ చేయవచ్చు.

==================

# అమరావతి బిల్లును లోకసభ రాజ్యసభ లో ఆమోదించడం పై హర్షం మాజీ జిల్లా ఉపాధ్యక్షులు మాధవస్వామి

నందవరం ఏప్రిల్ 3,

అమరావతి రాజధాని బిల్లు ను లోకసభ,రాజ్యసభ లో బిల్లు ఆమోదించడం పై మాజీ జిల్లా ఉపాధ్యక్షులు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాధవస్వామి హర్షం వ్యక్తం చేశారు. స్వగృహం లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో



వారు మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగు పడాలంటే రాజధాని అవసరం అని చంద్రబాబు ప్రజా రాజధాని గా అమరావతి ని ఏర్పాటు చేస్తే వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత మూడు ముక్కులు ఆట ఆడి రాజధాని నాశనం చేశారని ఏదేవా చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారం లోకి వచ్చాక రాజధాని బిల్లు ను లోకసభ, రాజ్యసభ లో బిల్లు ఏమోదించడం పై ఆమోదం పై హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే బి.వి.జయ నాగేశ్వర్ రెడ్డి చేనేత కార్మికుల సంక్షేమం కోసం చేస్తున్న కృషిని ఓర్వలేకనే మాజీ ఎంపీ బుట్టా రేణుక అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని విమర్శిస్తూ రూపొందించిననియోజకవర్గ ఎమ్మెల్యే బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి ప్రతిష్టను దెబ్బతీసేలా మాజీ ఎంపీ బుట్టా రేణుక నిరాధారమైన ఆరోపణలు చేయడం సరికాదని స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు తీవ్రంగా ఖండించారు. కేవలం రాజకీయ ఉనికి కోసమే ఆమె చేనేత సొసైటీ అంశాన్ని తెరపైకి తెచ్చి బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని వారు మండిపడ్డారు. ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి పదవిలోకి వచ్చినప్పటి నుండి చేనేత కార్మికుల అభివృద్ధి కోసం, వారికి రావాల్సిన బకాయిలు మరియు కొత్త పథకాల అమలు కోసం నిరంతరం శ్రమిస్తున్నారని నాయకులు గుర్తు చేశారు. ఎమ్మెల్యేకు పెరుగుతున్న ఆదరణను చూసి తట్టుకోలేక, పస లేని ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టించాలని బుట్టా రేణుక చూస్తున్నారని వారు విమర్శించారు. సొసైటీ అభివృద్ధి: గతంలో ఎన్నడూ లేని విధంగా చేనేత సొసైటీల బలోపేతానికి ఎమ్మెల్యే కృషి చేస్తుంటే, వాటిపై అసత్యాలు ప్రచారం చేయడం కార్మికుల ప్రయోజనాలను దెబ్బతీయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు."జయ నాగేశ్వర్ రెడ్డి హయాంలో చేనేత కార్మికులకు జరుగుతున్న మేలు కళ్ళముందే కనిపిస్తోంది.

# శ్రీరాముని ఆశీస్సులతో ధర్మపాలన : ముఖ్యమంత్రి చంద్రబాబు

## -ఒంటిమిట్టలో సీతారాముల కళ్యాణ మహోత్సవం
## -పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి దంపతులు



ఒంటిమిట్ట, ఏప్రిల్ 3(భారత శక్తి ) : శ్రీరాముని ఆశీస్సులతో ధర్మాన్ని అనుసరించి ధర్మపాలన అందిస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. రాముడు పేరు వినగానే గుర్తొచ్చేది రామరాజ్యం సుపరిపాలన అని వ్యాఖ్యానించారు. ఒంటిమిట్ట సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం సందర్భంగా స్వామి వారికి సతీసమేతంగా పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను సమర్పించారు. ముఖ్యమంత్రికి ఆలయ పండితులు స్వామి వార్ల చిత్రపటాన్ని అందించి ప్రసాదాలను అందించారు. అనంతరం జై శ్రీరామ్ నినాదంతో ప్రసంగాన్ని ప్రారంభించారు.

రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి

'మనందరికీ ఈ రోజు చాలా పవిత్రమైనది. సీతారాముల వారి కళ్యాణోత్సవంలో పాల్గొనడం మనందరి అదృష్టం. వేంకటేశ్వరస్వామి కూడా మన రాష్ట్రంలోనే కొలువై ఉండటం గొప్పవరం. రాష్ట్రం ఎప్పుడూ సుభిక్షంగా ఉండాలని, రాముడు రామరాజ్యాన్ని అందించినట్లుగానే కూటమి పాలన సాగేలా ఆశీర్వదించాలని ఆకాంక్షిస్తున్నా. ప్రజలకు సందప, ఆరోగ్యం, ఆనందం ఇవ్వాలని శ్రీరాముణ్ని ప్రార్థించా. సమైక్య రాష్ట్రంలో భద్రాచలంలో శ్రీరామనవమి జరుపుకునేవాళ్లం. విభజన తర్వాత ఒంటిమిట్టను టీటీడీలో విలీనం చేసి ఏటా ఘనంగా బ్రహ్మోత్సవాలు జరుపుకుంటున్నాం. ఈ రోజు లోక్‌సభలో అమరావతి రాజధానిగా ప్రవేశపెట్టిన బిల్లు ఆమోదం పొందింది. నాడు అమరావతి రాజధానిగా దేవేంద్రుడు పాలిస్తే నేడు ప్రజారాజధానిగా అమరావతి ఉంది. రాముడు రామరాజ్యాన్ని ఇచ్చినట్లుగానే రాముడి ఆశీస్సులతో ధర్మాన్ని పాటించి మీకు అండగా ఉంటాం' అని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు.

# జిల్లా కలెక్టర్ కు ముఖ్యమంత్రి కితాబు

## ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డును పొందేందుకు కృషి చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి



వైయస్సార్ కడప, ఏప్రిల్ 3(భారత శక్తి ):

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా నాణ్యమైన, రుచికరమైన,సాంకేతికంగా, పారదర్శకంగా భోజనంను అందించేందుకు వైఎస్ఆర్ కడప జిల్లాలో వినూత్నంగా ప్రారంభించిన స్మార్ట్ కిచెన్ విధానానికి జాతీయస్థాయిలో స్కోచ్ అవార్డు పొందడం అభినందనీయమని ఇందుకు కృషిచేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా అభినందించారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జిల్లా పర్యటనలో భాగంగా ఒంటిమిట్ట టిటిడి అతిథి గృహంలో జిల్లాకు స్మార్ట్ కిచెన్ గాను అందిన స్కోచ్ అవార్డు జ్ఞాపికను జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి వారు ముఖ్యమంత్రి కి చూపించి జిల్లా లో స్మార్ట్ కిచెన్ విధానం అమలవుతున్న తీరును వివరించారు. అవార్డును తిలకించిన ముఖ్యమంత్రి సంతోషాన్ని వ్యక్తం చేసి కలెక్టర్ ను ఇతర అధికార యంత్రాంగాన్ని ప్రశంసించారు.జిల్లా లో అమలు చేస్తున్న స్మార్ట్ (సేఫ్, మోడ్రన్, ఆటోమేటెడ్, రిలైబుల్, ట్రాన్స్‌పరెంట్) కిచెన్ ప్రాజెక్టు ఈ అవార్డు వరించింది.

ఈ ప్రాజెక్ట్ ద్వారా ఆహార భద్రత,పారదర్శకత, ఆధునిక సాంకేతికత వినియోగం వంటి అంశాలు మెరుగుపడినట్లు స్కోచ్ సంస్థ తెలిపింది.స్కోచ్ అవార్డు ప్రభుత్వాలు, సంస్థలు అభివృద్ధి, పరిపాలన రంగాల్లో చేసిన విశిష్ట సేవలకు ఇవ్వబడే అత్యున్నత స్వతంత్ర గౌరవంగా గుర్తింపు.ఈ అవార్డు లభించడం ద్వారా కడప జిల్లా పరిపాలనకు జాతీయ స్థాయిలో గుర్తింపు లభించింది.

జిల్లా లో ప్రస్తుతం ఐదు స్మార్ట్ కిచెన్ ల ద్వారా విద్యార్థులకు నాణ్యమైన,రుచికరమైన, సాంకేతిక పరిజ్ఞానం ద్వారా పారదర్శకంగా భోజనం అందిస్తున్నామని, మరో 33 స్మార్ట్ కిచెన్లు నిర్మాణ దశలో ఉన్నాయని,ఇందు లో 7 స్మార్ట్ కిచెన్లు వారంలోపు పూర్తి చేస్తామని,మిగిలిన 26 స్మార్ట్ కిచెన్ లు నిర్మాణ పనులను ఏప్రిల్ నెలాఖరు లోపు పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్టు జిల్లా కలెక్టర్ రాష్ట్ర ముఖ్యమంత్రి కి వివరించారు..

ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ డాక్టర్ నిధి మీనా,రాజంపేట సబ్ కలెక్టర్ భావన పాల్గొన్నారు.

# మాధపురం ప్రాథమిక పాఠశాలలో వైభవంగా వార్షికోత్సవం



జనగామ, భారత శక్తి ప్రతినిధి, ఏప్రిల్ 03: దేవరుప్పుల మండలంలోని ఎంపిపిఎస్ మాధపురం పాఠశాల వార్షికోత్సవ ప్రధానోపాధ్యాయురాలు నల్ల లలిత అధ్యక్షతన వైభవంగా నిర్వహించారు. సాంస్కతిక ప్రదర్శనలలో భాగంగా ఆర్మీ, సంప్రదాయ నాట్యం, తెలంగాణ పల్లె సంస్కతులను ప్రతిబింబిస్తూ చిన్నారులు ముచ్చటైన వేషధారణలో అందరినీ అలరించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈవో డా. జి. కళావతి మాట్లాడుతూ, మాధపురం ప్రాథమిక పాఠశాలకు మండలంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నదని, అక్కడి ప్రధానోపాధ్యాయులు రాలు ఎన్. లలిత మరియు ఉపాధ్యాయుల కృషి వల్ల బోధనాభ్యసనలో గుణాత్మక మార్పు తీసుకురావాలిగారని, అనునిత్యం పాఠశాలలో వినూత్న కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజం దష్టిని ఆకర్షించారని అన్నారు. ముఖ్యంగా మాధపురం గ్రామంలోని యువకులైన తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల యొక్క ప్రాధాన్యతను గుర్తించి ప్రైవేటు లో చదువుతున్న 60 మంది విద్యార్థులను ఒకేసారి అక్కడ చేర్పించి అన్ని గ్రామాలకు ఆదర్శంగా నిలిచారని చెబుతూ ఉపాధ్యాయ బందంతో పాటు ఆ తల్లిదండ్రులందరినీ అభినందించారు. ఉపాధ్యాయులు సమాజంతో సమన్వయం చెందుతూ అంకిత భావంతో పనిచేసిన చోట ప్రభుత్వ పాఠశాలలు ప్రకాశిస్తాయని, అందుకు మాధపురం ప్రాథమిక పాఠశాల ఒక ఉదాహరణగా నిలిచిందని అన్నారు. చిన్నారి బాలబాలికలకు పాఠశాల వార్షికోత్సవం ఒక మంచి జ్ఞాపకంగా ఉంటుందని, ఈనాటి ఈ చిన్నారులు సరైన విద్య ద్వారా రేపు గొప్ప స్థానాల్లో నిలబడతారని ఆశాభావం వ్యక్తం చేసారు. పాఠశాల అభివద్ధికి ఆర్థిక, హార్దిక తోడ్పాటునందిస్తున్న బిల్ల ఫౌండేషన్ బాధ్యుడు మరియు ప్రధానోపాధ్యాయులురాలు ఎన్. లలిత భర్త బిల్ల రమేశ్ ను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఆధునిక భారతదేశంలో బాలికల, దళితుల, వెనుకబడిన వర్గాల విద్య కోసం జీవితాంతం కృషి చేసిన సావిత్రీబాయి పూలే కు ఎంఈవో జోహార్లర్పించారు. పాఠశాలల్లో విద్యార్థుల చదువు కోసం తపనతో, నిబద్ధతగా పనిచేసే మహిళా ఉపాధ్యాయులలో సావిత్రీబాయి పూలే కనిపిస్తుందని పేర్కొన్నారు.

మరొక ముఖ్య అతిథి ఎస్సై సజన్ కుమార్ మాట్లాడుతూ, మాధపురం పాఠశాల జిల్లాలో మంచి పేరు పొంది, అవార్డులు సాధించిందని గుర్తు చేసారు. అక్కడి ప్రధానోపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయులు చేస్తున్న సమిష్టి కృషిని అభినందించారు. పిల్లలను బాగా చదివించాలని గ్రామస్థులకు సూచించారు. రోడ్డు భద్రతా నియమాలను, డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రజలందరూ కలిసి చేయవలసిన కషిని హాజరైన ప్రజలకు వివరించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ పంజాల శ్రీధర్ మాట్లాడుతూ పాఠశాలకు పూర్వ వైభవం తీసుకొస్తున్న ఉప్యాధ్యాయుల కృషికి సార్ధకతగా త్వరలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సహకారంతో ఆదనపు తరగతి గదులు, మౌలిక వసతులు మరింత మెరుగుపడేలా పాటుపడుతామన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎన్. లలిత మాట్లాడుతూ, పాఠశాలలో 'ఎఎక్స్ఎల్ ఎఐ' ద్వారా డిజిటల్ విద్యను అందిస్తున్నామని, స్పోకెన్ ఇంగ్లీష్, జికె, డ్రాయింగ్, రీడ్ ప్రోగ్రాం, యోగా, మెడిటేషన్, హెల్త్ ఎడ్యుకేషన్, సాంస్కతిక అంశాలు, లైఫ్ స్కిల్స్, క్రమశిక్షణ, వివిధ పండుగలు, ప్రత్యేక దినాలను శ్రద్ధతో నిర్వహిస్తున్నామని వివరించారు. సహకరిస్తున్న తల్లిదండ్రులకు, గ్రామస్థులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం విద్య,సాంస్కృతిక, క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు జ్డాపికలను అందజేశారు.

కార్యక్రమంలో మాధాపురం,లాకావత్‌తండా(ఎం) సర్పంచ్‌లు పంజాల శ్రీధర్, భాగ్యనాయక్, దుబ్బతండా ఉపసర్పంచ్ యాకుబ్, స్కూల్ అభివృద్ధి ప్రదాత బిల్లా రమేష్, కోలుకొండ స్కూల్ కాంప్లెక్సు హెచ్‌ఎం వెంకన్న, పీఎస్‌హెచ్‌ఎం అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి బుర్ర రమేష్, జిల్లా గౌరవ అధ్యక్షుడు మర్యాల రమేష్, అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు చంద్రయ్య, శంకరయ్య, పీఆర్‌టియు మండల అధ్యక్షుడు గోలి తిరుపతిరెడ్డి, సోమరాజు జర్నలిస్టులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

రా

# స్టార్టప్ కడప" ఎంటర్ ప్రెన్యూర్షిప్ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్.



కడప, ఏప్రిల్ 3(భారత శక్తి ) : కడప ఆర్ట్స్ కాలేజ్ సమీపంలో నిర్మాణంలో ఉన్న పి-4 "స్టార్టప్ కడప" ఎంటర్ ప్రెన్యూర్షిప్ సెంటర్ నిర్మాణ పనుల పురోగతిని జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి పరిశీలించారు.

జిల్లాకు తలామాణికంగా అధునాతన సంకేతికతతో రూపుదిద్దుకుంటున్న స్టార్టప్ కడప భవన నిర్మాణ పనులను నాణ్యతలో ఎలాంటి రాజీలేకుండా, వేగవంతంగా నిర్ణీత సమయంలోగా పూర్తిచేయాలని సంబందిత ఇంజనీరింగ్ అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. కార్యక్రమంలో కలెక్టర్ వెంట హౌసింగ్ పీడి రాజారత్నం, కాంట్రాక్టు ఏజెన్సీలు, ఇంజినీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మునగ ప్రపంచంలోనే అత్యంత శక్తివంతమైన పోషక విలువలు అధికంగా ఉన్న కూరగాయలలో ఒకటి డాక్టర్. యమున

కరీంనగర్

డాక్టర్. యమున తెలుపుతూ అసాధారణమైన ఆరోగ్య ప్రయోజనాల వల్ల శతాబ్దాలుగా ఇది సంప్రదాయ ఆహారాల్లో వైద్యంలో కీలక పాత్ర పోషిస్తోంది.అత్యవసర విటమిన్లు, ఖనిజాలు, యాంటీ ఆక్సిడెంట్లు,మరియు వృక్ష ఆధారిత ప్రోటీన్‌తో నిండిన మునగ ఆధునిక శాస్త్రం నిర్ధారించే చాలా ముందేఒక సహజ సూపర్‌ఫుడ్‌గా గుర్తింపు పొందింది.మునగ చెట్టులోని ప్రతి భాగం పోషక విలువ కలిగి ఉన్నప్పటికీ,ప్రత్యేకంగా మునగకాయలు, మరియు ఆకులు అత్యంత పోషకసాంద్రత కలిగి ఉంటాయి.వీటిలో విటమిన్ సి. విటమిన్ ఏ,కాల్షియం, పొటాషియం, ఇనుము, మాగ్నీషియంపుష్కలంగా ఉంటాయి.అలాగే మునగలో ఉన్న యాంటీ ఆక్సిడెంట్లువాపును తగ్గించడంలో,రోగ నిరోధక శక్తిని పెంచడంలో,ఆక్సిడేటివ్ స్ట్రెస్ నుంచి శరీరాన్ని కాపాడడంలోముఖ్యమైన పాత్ర పోషిస్తాయి. దీంతో దీర్ఘకాలిక ఆరోగ్యానికి ఇది ఎంతో ఉపయోగకరం.మునగ యొక్క గొప్ప ప్రయోజనాల్లో ఒకటిహానికరమైన స్టిమ్యులెంట్లపై ఆధారపడకుండా శక్తి, ఉత్సాహాన్ని పెంచడం.

ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో,హృదయ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో,జీర్ణక్రియను సరిచేయడంలో,ఎముకలను బలపరచడంలో సహాయపడుతుంది.అలసట, పోషక లోపాలు,లైఫ్‌స్టైల్‌కు సంబంధించిన ఆరోగ్య సమస్యలతో బాధపడేవారికిమునగ ఒక సహజ పునరుజ్జీవకంలా పనిచేస్తుందిమరియు జీవన నాణ్యతను మెరుగుపరుస్తుంది.

# ఏప్రిల్ 6న ఘనంగా అన్ని బూత్ లలో బిజెపి ఆవిర్భావ దినోత్సవం: వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్



(భారతశక్తి) మెదక్ జిల్లా, ఏప్రిల్ 3: ఏప్రిల్ 6న ఘనంగా అన్ని బూత్ లలో బిజెపి ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బిజెపి జెండాను ఎగురవేయాలని మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ అన్నారు.

ఈ కార్యక్రమంలో ప్రజలను కూడా భాగస్వామ్యం చేసుకోవాలని తెలిపారు.అదేవిధంగా అసెంబ్లీ సమావేశాలలో ప్రజల సమస్యలను ప్రస్తావించకుండా కేవలం వ్యక్తిగత దూషణలతో ఒకరినొకరు తిట్టుకోవడం తప్ప ఒరిగింది ఏమీ లేదని తెలిపారు. బీసీ , ఎస్ సి , ఎస్ టి, లకు బడ్జెట్లో 20 శాతం విధించి మోసం చేసింది ఈ కాంగ్రెస్ పార్టీ. కేంద్రం లోని మోడీ ప్రభుత్వం వల్ల మాత్రమే ఈరోజు గ్రామాలు, మున్సిపాలిటీలకు నిధుల ద్వారా అభివృద్ధి జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం కాశీనాథ్, జిల్లా నాయకులు లోకేష్, అల్లం మధు, సుంకోజ్ రాజు, శ్రీనివాస్, పాపన్నపేట మండలం అధ్యక్షులు సంతోష్ చారి, ప్రధాన కార్యదర్శులు లక్మన్, భూషణం, బీజేపీ నాయకులు నగేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మాధపురం ప్రాథమిక పాఠశాలలో వైభవంగా వార్షికోత్సవం

భారతశక్తి ప్రతినిధి,జనగామ, ఏప్రిల్ 03: దేవరుప్పుల మండలంలోని ఎంపిపిఎస్ మాధపురం పాఠశాల వార్షికోత్సవ ప్రధానోపాధ్యాయురాలు నల్ల లలిత అధ్యక్షతన వైభవంగా నిర్వహించారు. సాంస్కతిక ప్రదర్శనలలో భాగంగా ఆర్మీ, సంప్రదాయ నాట్యం, తెలంగాణ పల్లె సంస్కతులను ప్రతిబింబిస్తూ చిన్నారులు ముచ్చటైన వేషధారణలో అందరినీ అలరించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఈవో డా. జి. కళావతి మాట్లాడుతూ, మాధపురం ప్రాథమిక పాఠశాలకు మండలంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నదని, అక్కడి ప్రధానోపాధ్యాయులు రాలు ఎన్. లలిత మరియు ఉపాధ్యాయుల కృషి వల్ల బోధనాభ్యసనలో గుణాత్మక మార్పు తీసుకురావాలిగారని, అనునిత్యం పాఠశాలలో వినూత్న కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సమాజం దష్టిని ఆకర్షించారని అన్నారు. ముఖ్యంగా మాధపురం గ్రామంలోని యువకులైన తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల యొక్క ప్రాధాన్యతను గుర్తించి ప్రైవేటు లో చదువుతున్న 60 మంది విద్యార్థులను ఒకేసారి అక్కడ చేర్పించి అన్ని గ్రామాలకు ఆదర్శంగా నిలిచారని చెబుతూ ఉపాధ్యాయ బందంతో పాటు ఆ తల్లిదండ్రులందరినీ అభినందించారు. ఉపాధ్యాయులు సమాజంతో సమన్వయం చెందుతూ అంకిత భావంతో పనిచేసిన చోట ప్రభుత్వ పాఠశాలలు ప్రకాశిస్తాయని, అందుకు మాధపురం ప్రాథమిక పాఠశాల ఒక ఉదాహరణగా నిలిచిందని అన్నారు. చిన్నారి బాలబాలికలకు పాఠశాల వార్షికోత్సవం ఒక మంచి జ్ఞాపకంగా ఉంటుందని, ఈనాటి ఈ చిన్నారులు సరైన విద్య ద్వారా రేపు గొప్ప స్థానాల్లో నిలబడతారని ఆశాభావం వ్యక్తం చేసారు. పాఠశాల అభివద్ధికి ఆర్థిక, హార్దిక తోడ్పాటునందిస్తున్న బిల్ల ఫౌండేషన్ బాధ్యుడు మరియు ప్రధానోపాధ్యాయులురాలు ఎన్. లలిత భర్త బిల్ల రమేశ్ ను ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. ఆధునిక భారతదేశంలో బాలికల, దళితుల, వెనుకబడిన వర్గాల విద్య కోసం జీవితాంతం కృషి చేసిన సావిత్రీబాయి పూలే కు ఎంఈవో జోహార్లర్పించారు. పాఠశాలల్లో విద్యార్థుల చదువు కోసం తపనతో, నిబద్ధతగా పనిచేసే మహిళా ఉపాధ్యాయులలో సావిత్రీబాయి పూలే కనిపిస్తుందని పేర్కొన్నారు.

మరొక ముఖ్య అతిథి ఎస్సై సృజన్ కుమార్ మాట్లాడుతూ, మాధపురం పాఠశాల జిల్లాలో మంచి పేరు పొంది, అవార్డులు సాధించిందని గుర్తు చేసారు. అక్కడి ప్రధానోపాధ్యాయురాలు మరియు ఉపాధ్యాయులు చేస్తున్న సమిష్టి కృషిని అభినందించారు. పిల్లలను బాగా చదివించాలని గ్రామస్థులకు సూచించారు. రోడ్డు భద్రతా నియమాలను, డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రజలందరూ కలిసి చేయవలసిన కషిని హాజరైన ప్రజలకు వివరించారు.

ఈ సందర్భంగా సర్పంచ్ పంజాల శ్రీధర్ మాట్లాడుతూ పాఠశాలకు పూర్వ వైభవం తీసుకొస్తున్న ఉప్యాధ్యాయుల కృషికి సార్దకతగా త్వరలో పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి సహకారంతో ఆదనపు తరగతి గదులు, మౌలిక వసతులు మరింత మెరుగుపడేలా పాటుపడుతామన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎన్. లలిత మాట్లాడుతూ, పాఠశాలలో 'ఎఎక్స్ఎల్ ఎఐ' ద్వారా డిజిటల్ విద్యను అందిస్తున్నామని, స్పోకెన్ ఇంగ్లీష్, జికె, డ్రాయింగ్, రీడ్ ప్రోగ్రాం, యోగా, మెడిటేషన్, హెల్త్ ఎడ్యుకేషన్, సాంస్కతిక అంశాలు, లైఫ్ స్కిల్స్, క్రమశిక్షణ, వివిధ పండుగలు, ప్రత్యేక దినాలను శ్రద్ధతో నిర్వహిస్తున్నామని వివరించారు. సహకరిస్తున్న తల్లిదండ్రులకు, గ్రామస్థులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం విద్య,సాంస్కృతిక, క్రీడా విభాగాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు జ్ఞాపికలను అందజేశారు.

కార్యక్రమంలో మాధాపురం,లాకావత్తండా(ఎం) సర్పంచ్లు పంజాల శ్రీధర్, భాగ్యనాయక్, దుబ్బతండా ఉపసర్పంచ్ యాకుబ్, స్కూల్ అభివృద్ధి ప్రదాత బిల్లా రమేష్, కోలుకొండ స్కూల్ కాంప్లెక్సు హెచ్ఎం వెంకన్న, పీఎస్హెచ్ఎం అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి బుర్ర రమేష్, జిల్లా గౌరవ అధ్యక్షుడు మర్యాల రమేష్, అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు చంద్రయ్య, శంకరయ్య, పీఆర్టియు మండల అధ్యక్షుడు గోలి తిరుపతిరెడ్డి, సోమరాజు జర్నలిస్టులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కాళీయమర్దన అలంకారంలో రామచంద్రుని కరుణామృతం

కడప, భారత శక్తి ప్రతినిధి, ఏప్రిల్ 03:

ఒంటిమిట్టలోని శ్రీ కోదండరామస్వామివారి శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 8వ రోజైన శుక్రవారం ఉదయం స్వామివారు కాళీయమర్దన అలంకారంలో భక్తులను కటాక్షించారు.

ఉదయం 7.30 నుండి 9.30 గంటల వరకు జరిగిన వాహన సేవలో భజన బృందాలు భక్తిరసభరితంగా భజనలు, కోలాటాలు నిర్వహించగా, స్వామివారు పురవీధుల్లో విహరిస్తూ భక్తులను ఆనందింపజేశారు.

వాహనసేవ అనంతరం ఉదయం 11 గంటలకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం వంటి పవిత్ర ద్రవ్యాలతో శ్రీ సీతాలక్ష్మణ సమేత శ్రీ కోదండరాముల ఉత్సవమూర్తులకు విశేష అభిషేకం చేశారు.

రాత్రి 7 నుండి 9 గంటల వరకు స్వామివారు అశ్వవాహనంపై భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి ఎ. ప్రశాంతి, సూపరింటెండ్ శ్రీ హనుమంతయ్య, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ నవీన్తో పాటు పలువురు అధికారులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.



ఏప్రిల్ 4న చక్రస్నానం


శ్రీ కోదండరామస్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం 10.30 నుండి 11.15 గంటల వరకు చక్రస్నానం వైభవంగా జరుగనుంది. అదే రోజు రాత్రి 7 గంటలకు ధ్వజావరోహణంతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

ఏప్రిల్ 5న పుష్పయాగం

ఆదివారం సాయంత్రం 6 నుండి రాత్రి 9 గంటల వరకు ఆలయంలో పుష్పయాగం వైభవంగా నిర్వహించనున్నారు.

# కలెక్టరేట్ లో ఘనంగా దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు.

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 03(భారత శక్తి): శుక్రవారం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆర్డీవో రత్న కళ్యాణి పాల్గొన్నారు. ముందుగా దొడ్డి కొమరయ్య చిత్రపటానికి అధికారులు, పలువురు కుల సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అధికారులు నాయకులు మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య గొప్పతనాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, జిల్లా కురుమ సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# భూ లక్ష్మమ్మ గుడి ఏర్పాటుకు సంపూర్ణ సహకారం: టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

సంగారెడ్డి,భారత శక్తి ప్రతినిధి, ఏప్రిల్ 3:

జాతీయ రహదారి విస్తరణలో భాగంగా పండ్ల దుకాణాలు డబ్బాలు టిఫిన్ బండ్లు పెట్టుకునే స్థలాలు కోల్పోయిన వారికి అన్ని విధాల అండగా ఉంటామని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. రోడ్డు విస్తరణలో తొలగించిన భూ లక్ష్మమ్మ గుడిని తిరిగి రోడ్డు పక్కనే నిర్మించేందుకు కృషి చేస్తామన్నారు. గుడి నిర్మాణంతోపాటు వ్యాపార సముదాయాలు తొలగించబడిన బాధితులకు అన్ని విధాల అండగా ఉంటామని ధైర్యంగా ఉండాలని సూచించారు. స్థలాలు నష్టపోయిన వారికి ధైర్యం కల్పించారు. ఉపాధి కోల్పోయిన బాధితులు టిపిసిసి జనరల్ సెక్రెటరీ తోపాజీ అనంత కిషన్ మున్సిపల్ చైర్మన్ కూన సంతోష్ వైస్ చైర్మన్ షఫీ ఆఫీస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జార్జి వద్దకు వెళ్లి వివరాలు



అందించాలని జగ్గారెడ్డి సూచించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 6న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర పర్యటన

## -ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది: రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి.

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 03 (భారత శక్తి): బాసర ఆలయాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుందని ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అన్నారు. ఈనెల 6వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాసర పర్యటన సందర్భంగా, ఆయన, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ రాష్ట్ర ఉర్దూ ఆకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్ లతో కలిసి బాసరలో ఏర్పాట్లను పరిశీలించారు.

ముందుగా బాసరకు చేరుకున్న ప్రభుత్వ సలహాదారు, తదితరులకు కలెక్టర్ అభిలాష అభినవ్ పూల ముక్కలు అందించి స్వాగతం పలికారు.

దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసి, ముఖ్యమంత్రి ఆలయంలో పూజలు నిర్వహించే ప్రాంతం, అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసే ప్రాంతాలు పరిశీలించారు. ఏర్పాట్లపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు.



అనంతరం ఆలయ అతిథిగృహంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం బాసర ఆలయ అభివృద్ధికి చిత్తశుద్ధితో ఉందని అన్నారు. బాసర తో పాటు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆలయాలు అన్ని అభివృద్ధిపరిస్తుందని పేర్కొన్నారు. ఇందులో భాగంగానే ఈ నెల అరవ తేదీన ముఖ్యమంత్రి ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయనున్నారని చెప్పారు. దేశం నలుమూలల నుంచి బాసరకు ఎంతో మంది భక్తులు వస్తారని, ఆ భక్తులకు ఇబ్బందులు కలుగకుండా, దర్శనాలు సౌకర్యవంతంగా పూర్తయ్యేలా తగిన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ముఖ్యమంత్రి బాసర పర్యటనకు అధికారులంతా సమన్వయంతో పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని తెలిపారు.

ఈ కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఆలయ ఈవో విజయరామారావు, తహసిల్దార్ పవన్ చంద్ర, నిర్మల్ మున్సిపల్ వైస్ చైర్మన్ అప్పాల గణేష్ చక్రవర్తి, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చౌదరిగూడెంలో ఘనంగా బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవం

## - ప్రత్యేక పూజలు నిర్వహించిన చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, జి. వెంకటేశం గౌడ్

గడ్డపోతారం మున్సిపల్, ఏప్రిల్ 03 (భారత శక్తి న్యూస్):సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం మున్సిపల్ పరిధిలోని చౌదరిగూడెంలో గ్రామస్తులు బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, జిన్నారం వెంకటేష్ గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.




ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ దేవతల ఆశీర్వాదాలతో గ్రామ ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖశాంతులతో, పాడి పంటలతో సుభిక్షంగా జీవించాలని ఆకాంక్షించారు. గ్రామ దేవాలయ అభివృద్ధి కోసం తమ వంతు సహకారంగా రూ.50,000/- విరాళాన్ని అందజేశారు.

కార్యక్రమంలో కౌన్సిలర్ కృష్ణ, డా.నల్లగండ్ల అశోక్ కుమార్ పటేల్,ఇంద్రసేనారెడ్డి,పెంటేష్, సత్యనారాయణ,నాయకులు నాయి కోటి రాజేష్,రవీందర్, ఆది రామకృష్ణ, శ్రీనివాస్, సదానంద రెడ్డి,గ్రామస్తులు పాల్గొన్నారు.

# సినిమా

## సాయి దుర్గ తేజ్ 'యోధుడు'.. క్రేజీ పోస్టర్!




సుప్రీం హీరో, మెగా మేనల్లుడు సాయి దుర్గ తేజ్ తన కెరీర్‌లో 19వ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించారు. #SDT19 అనే వర్కింగ్ టైటిల్‌తో రానున్న ఈ సినిమాకు సంబంధించిన కాన్సెప్ట్ పోస్టర్‌ను చిత్ర బృందం సోషల్ మీడియాలో విడుదల చేసింది. ఈ పోస్టర్ సినిమాపై ఒక్కసారిగా అంచనాలను పెంచేసింది. యుగాల నాటి రహస్యాలు, ఊహకందని శక్తుల నేపథ్యంలో ఈ చిత్రం ఉండబోతోందని స్పష్టమవుతోంది. విడుదలైన పోస్టర్‌లో సాయి తేజ్ ఒక దట్టమైన అటవీ ప్రాంతంలో శక్తివంతమైన యోధుడిలా నిలబడి ఆకాశం వైపు చూస్తూ కనిపించారు. ఆకాశంలో వింత మేఘాలు, ఒక రహస్య పర్వతం, కాంతి పుంజాలు ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. దీనికి 'యుగాల నాటి రహస్యాలు.. ఊహకు అందని అపరిమితమైన శక్తి' అనే క్యాప్షన్ జోడించడంతో ఇదొక మైథలాజికల్ టచ్ ఉన్న కాస్మిక్ అడ్వెంచర్ డ్రామా అని తెలుస్తోంది. ఇటీవల 'క' చిత్రంతో విజయం సాధించిన యువ దర్శకులు సుజిత్, సందీప్ ఈ ప్రాజెక్ట్‌కు దర్శకత్వం వహించనున్నారు. ఈ సినిమాతో సాయి తేజ్ నిర్మాతగా కూడా మారుతుండటం విశేషం. తన తల్లి పేరు మీద 'విజయదుర్గ ప్రొడక్షన్స్' అనే బ్యానర్‌ను స్థాపించి, ఈ చిత్రానికి నిర్మాణ భాగస్వామిగా వ్యవహరిస్తున్నారు. ప్రముఖ నిర్మాణ సంస్థ షైన్ స్క్రీన్స్ పతాకంపై సాహు గారపాటి ఈ చిత్రాన్ని భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. త్వరలోనే నటీనటులు, ఇతర సాంకేతిక నిపుణుల వివరాలను వెల్లడిస్తామని చిత్ర యూనిట్ తెలిపింది.

## గ్లామర్ డోస్ పెంచిన ఎస్తేర్



హైదరాబాద్: 'దృశ్యం' సినిమాతో బాలనటిగా అందరికీ సుపరిచితురాలైన ఎస్తేర్ అనిల్, ఇప్పుడు స్టైల్ ఐకాన్‌గా అవతరిస్తోంది. సోషల్ మీడియాలో యాక్టివ్‌గా ఉండే ఈ మలయాళ ముద్దుగుమ్మ, తాజాగా పోస్ట్ చేసిన ఫోటోలు నెటిజన్లను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

హుందాతనం.. ఆత్మవిశ్వాసం!


ఫెలిసియా డిజైనర్ వేర్ రూపొందించిన ప్రత్యేకమైన దుస్తుల్లో ఎస్తేర్ చాలా హుందాగా, అదే సమయంలో ఎంతో కాన్ఫిడెంట్‌గా కనిపిస్తోంది.

- ఫోటోగ్రఫీ: జితిన్ జార్జ్ తన కెమెరా కటకంతో ఎస్తేర్ అందాన్ని అత్యంత సహజంగా, ఆత్మీయంగా బంధించారు.
- మేకప్ & హెయిర్: షోషానా బై అంజన చేసిన మేకప్ ఎస్తేర్ ముఖ వర్ఛానికి మరింత మెరుగును అద్దింది.

బాలనటి స్థాయి నుండి నేడు ఫ్యాషన్ స్ఫూర్తిగా ఎదుగుతున్న ఎస్తేర్ ప్రయాణం ఈ ఫోటోలలో స్పష్టంగా కనిపిస్తోంది. సమకాలీన శైలిని, సాంప్రదాయ హుందాతనాన్ని మేళవించడంలో ఆమె చూపిస్తున్న ప్రతిభను అభిమానులు ప్రశంసిస్తున్నారు. నటిగానే కాకుండా, ఫ్యాషన్ ప్రపంచంలోనూ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపును ఎస్తేర్ సంపాదించుకుంటోంది.

## మంచు లక్ష్మి ఆగ్రహం

### లింగ వివక్షపై సూటి ప్రశ్న



ప్రముఖ సినీ నటుడు మంచు మోహన్ బాబు తనయగా కాకుండా, నటిగా, నిర్మాతగా తనకంటూ ఒక ప్రత్యేక ముద్ర వేసుకున్న మంచు లక్ష్మి ప్రస్తుతం వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ఇటీవల 'ఆదిపర్వం', 'దక్ష' చిత్రాలతో అలరించిన ఆమె, మార్చి చివరి వారంలో 'లేచింది మహిళా లోకం' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె, మన సమాజం మహిళలను చూసే దృక్పథంపై నిప్పులు చెరిగారు. సమాజం మహిళలను జడ్జ్ చేసే విధానాన్ని లక్ష్మి తప్పుబట్టారు. "మగవాళ్లు ఏదైనా బోల్డ్ నిర్ణయాలు తీసుకుంటే అది గొప్ప అని ప్రశంసిస్తారు. అదే ఆడవాళ్లు చేస్తే మాత్రం రకరకాలుగా మాట్లాడుకుంటారు. 'మేము చేస్తే సంసారం.. మీరు చేస్తే ఆ వ్యవహారం' అనే విధంగా ఉంటుంది. ఆ సామెతను నా నోటితో పూర్తిగా చెప్పను కానీ, మీకు అర్థమైందని అనుకుంటున్నాను" అని ఆమె చమత్కరిస్తూనే గట్టి కౌంటర్ ఇచ్చారు. ఆడవాళ్లు ఇలాగే ఉండాలి, ఇలాగే ప్రవర్తించాలి అని రూల్స్ రాసింది ఎవరని ఆమె ప్రశ్నించారు. తన వ్యక్తిగత జీవితానికి సంబంధించి ఒక ఆసక్తికర విషయాన్ని లక్ష్మి పంచుకున్నారు. "నా పెళ్లి సమయంలోనే నా భర్తకు ఒక మాట చెప్పాను. నువ్వు ఏ పని చేస్తావో.. అదే పని నేను కూడా చేయగలను అని గుర్తుంచుకోమన్నాను" అని తెలిపారు. తన మాటల ప్రభావమో ఏమో కానీ, తన భర్త ఏదైనా చేయడానికి జంకుతారని, తను చేస్తే లక్ష్మి కూడా చేస్తుందనే భయం ఆయన మనసులో ఉంటుందని ఆమె సరదాగా పేర్కొన్నారు.


## స్ట్రైప్డ్ లుక్‌లో మృణాల్ మెరుపులు



సొగసు, ఆత్మవిశ్వాసంల మేళవింపుతో కూడిన తన తాజా అద్భుతమైన లుక్‌తో మృణాల్ ఠాకూర్ తాను ఎందుకు నిజమైన ఫ్యాషన్ ఐకాన్ అని మరోసారి నిరూపించుకున్నారు. స్టైలిష్ చారల దుస్తులలో, ఈ నటి తన ధైర్యమైన ఇంకా హుందా అయిన స్టైలింగ్‌తో అలవోకగా అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. మృదువైన పాస్టెల్ చారలు మరియు ఆకట్టుకునే సిల్హౌట్‌తో కూడిన ఈ దుస్తుల సముదాయం, ఆధునిక ట్రెండ్‌లతో ప్రయోగాలు చేస్తూనే క్లాసీగా ఉండే ఆమె అద్భుతమైన అభిరుచిని, సామర్థ్యాన్ని హైలైట్ చేస్తుంది. "చారలు మరియు స్టైల్! మృణాల్ ఠాకూర్ తన లుక్‌తో ఫ్యాషన్ పరంగా గొప్ప ఆదర్శంగా నిలుస్తున్నారు," ఈ మాట ఎంతమాత్రం తప్పులేదు. చక్కటి ఫిట్ నుండి ప్రవహించే డిజైన్ వరకు, ఆమె దుస్తులలోని ప్రతి వివరం హుందాతనాన్ని ప్రతిబింబిస్తుంది. ఆమె సున్నితమైన మేకప్, ఒత్తైన జుట్టు మరియు నిలకడైన హావభావాలు మొత్తం రూపాన్ని మరింత పెంచి, ఈ లుక్‌ను గ్లామరస్‌గా మరియు అందరికీ నచ్చేలా చేశాయి. మృణాల్ ఫ్యాషన్ ప్రయాణం ఎప్పుడూ సౌకర్యం మరియు ఫ్యాషన్‌ను సమతుల్యం చేయడమే, మరియు ఈ లుక్ కూడా అందుకు మినహాయింపు కాదు. అది రెడ్ కార్పెట్ గ్లామర్ అయినా లేదా క్యాజువల్ చిక్ అయినా, ఆమె అభిమానులను మరియు ఫ్యాషన్ ప్రియులను ఒకేలా ప్రేరేపిస్తూనే ఉన్నారు. తక్కువ ఆభరణాలు మరియు సొగసైన హీల్స్ ఆమె దుస్తులకు మరింత అందాన్ని చేకూరుస్తూ, దృష్టి అంతా ఆ డ్రెస్ యొక్క ఆకర్షణీయమైన డిజైన్‌పైనే ఉండేలా చేస్తున్నాయి. ఆమె అధికారిక ఇన్‌స్టాగ్రామ్ (cr mrun althakur / IG) నుండి తీసుకున్న ఈ లుక్, ఇప్పటికే ఆన్‌లైన్‌లో సంచలనం సృష్టిస్తోంది. అభిమానులు ఆమె సహజమైన ఆకర్షణను, స్టైల్‌ను ప్రశంసిస్తున్నారు.



## అభిషేక్ ఐశ్వర్య నా ఇగో వల్లే ఇలా..



బాలీవుడ్ స్టార్ జంట అభిషేక్ బచ్చన్, ఐశ్వర్యరాయ్ బంధంపై ఎప్పటినుంచో రకరకాల ఊహాగానాలు వస్తూనే ఉన్నాయి. వీరిద్దరూ విడిపోతున్నారని, విడాకులు తీసుకోబోతున్నారంటూ సోషల్ మీడియాలో తరచూ ప్రచారం జరుగుతుంటుంది. ఈ నేపథ్యంలో తన భార్య ఐశ్వర్యతో ఉన్న బంధం, కూతురు ఆరాధ్య పెంపకం గురించి అభిషేక్ బచ్చన్ తాజాగా ఓ ఇంటర్వ్యూలో మనసు విప్పి మాట్లాడారు. ఐశ్వర్యతో తన విజయవంతమైన భాగస్వామ్యానికి తన అహమే కారణమని చెప్పి అందరినీ ఆశ్చర్యపరిచారు. లిల్లీ సింగ్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ... "నా తల్లిదండ్రులు పెళ్లి చేసుకున్నప్పుడు, మా నాన్న కంటే మా అమ్మే పెద్ద స్టార్. అందుకే భార్య విజయవంతంగా ఉండటం నాకు కొత్తేమీ కాదు. మా బంధం ఎప్పుడూ ఒక భాగస్వామ్యం లాంటిదే. కెరీర్ ప్రారంభం నుంచే నాకు ఐశ్వర్య తెలుసు. మేం మొదట్లో మంచి స్నేహితులం మాత్రమే" అని గుర్తు చేసుకున్నారు. 'అహం' అనే పదాన్ని ఆయన నెగటివ్ అర్థంలో వాడలేదు. "నేను గెలవాలంటే నా భాగస్వామి పరుగు ఆపాల్సిన అవసరం లేదని నేను నమ్ముతాను. నా భర్తృత్వాన్ని నిరూపించుకోవడానికి నా భార్య తన పనిని ఆపేయాల్సిన అవసరం లేని బంధం నాకు కావాలి. అదృష్టవశాత్తు ఐశ్వర్య కూడా అలా ఆలోచించదు. అందుకే మా బంధానికి నా అహమే కారణం అన్నాను" అని అభిషేక్ వివరించారు. తన తండ్రి అమితాబ్ బచ్చన్ తనను లాంచ్ చేయలేదని, కానీ తర్వాత తన కోసం 'పా' చిత్రాన్ని నిర్మించారని గుర్తుచేశారు. తమ కుమార్తె ఆరాధ్య బచ్చన్ పెంపకం గురించి మాట్లాడుతూ, అభిషేక్ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. "తల్లిదండ్రులలో తండ్రులు చాలా చెత్త టీచర్లు. ఎందుకంటే మా భావోద్వేగాలు అడ్డువస్తాయి. మహిళల్లో ఉండే సున్నితత్వం మాలో ఉండదు. మగవాళ్లు ఎక్కువగా చేతల ద్వారా తమను తాము నిరూపించుకోవాలనుకుంటారు" అని తెలిపారు. "మా ఇంట్లో, ఆరాధ్యకు మేమిద్దరం ఉత్తమ ఉదాహరణగా నిలవాలని ప్రయత్నిస్తాం.

## ధనుష్ సెట్‌లో చాలా నిశ్శబ్దంగా ఉంటాడు



మలయాళ చిత్ర పరిశ్రమ నుండి వచ్చి, టాలీవుడ్‌లో వరుస విజయాలతో 'గోల్డెన్ లెగ్'గా గుర్తింపు తెచ్చుకున్న అందాల నటి... సంయుక్త మీనన్. బింబిసార, విరూపాక్ష వంటి చిత్రాలతో తెలుగు పరిశ్రమలో ఆమె స్టార్ హీరోయిన్‌గా ఎదిగింది. పవర్ స్టార్ పవన్ చిత్రం 'భీమ్లా నాయక్'తో సంయుక్త రేంజ్ నెక్స్ట్ లెవెల్ కి వెళ్లింది. తమిళనాడులో కూడా సంయుక్తకు భారీ ఫాలోయింగ్ ఉంది. తాజాగా ఒక ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ... ధనుష్ సరసన 'సార్' (తమిళంలో వాతి) చిత్రంలో నటించిన అనుభవాన్ని ఆమె పంచుకుంది. "ధనుష్ తో పనిచేయడం నాకు ఒక గొప్ప పాఠం లాంటిది. ఆయన సెట్‌లో చాలా నిశ్శబ్దంగా ఉంటారు. కానీ కెమెరా ముందుకు రాగానే అద్భుతమైన శక్తిని ప్రదర్శిస్తారు. ఆయన కథను ఎంచుకున్నారంటే అందులో కచ్చితంగా ఏదో ఒక ప్రత్యేకత ఉంటుంది" అని సంయుక్త ప్రశంసించింది. భవిష్యత్తులో మళ్ళీ ఆయనతో కలిసి నటించాలనే కోరికను ఆమె వ్యక్తం చేసింది. వెంకీ అట్లూరి దర్శకత్వంలో వచ్చిన 'సార్' చిత్రం విద్యా వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతూ రూ. 100 కోట్లకు పైగా వసూళ్లను సాధించింది. ఇందులో మీనాక్షి అనే బోటనీ లెక్చరర్ పాత్రలో సంయుక్త ఒదిగిపోయింది. కేవలం గ్లామర్ పాత్రలకే పరిమితం కాకుండా, కథాబలమున్న సినిమాలను ఎంచుకోవడమే తన విజయ రహస్యమని ఆమె స్పష్టం చేసింది.

# చౌదరిగూడెం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవంలో ప్రత్యేక పూజలు

గడ్డపోతారం మున్సిపల్, ఏప్రిల్ 03 (భారత శక్తి న్యూస్): సంగారెడ్డి జిల్లా గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధిలోని చౌదరిగూడెం గ్రామంలో బొడ్రాయి, గ్రామ దేవతల ప్రతిష్ట మహోత్సవం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై భక్తి పరవశంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ముఖ్య అతిథిగా హాజరై దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమె గ్రామ ప్రజలతో కలిసి కార్యక్రమంలో పాల్గొని, గ్రామ అభివృద్ధి ఐక్యతకు ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు దోహదపడతాయని తెలిపారు. మహోత్సవంలో వేదపండితులు మంత్రోచ్ఛారణల మధ్య ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించగా, గ్రామమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో




నిండిపోయింది. అతిథులు జిన్నారం మండల మాజీ ఎంపీపీ దమ్మ గోని రవీందర్ గౌడ్, జిన్నారం మండల మాజీ వైస్ ఎంపీపీ మద్ది వీరారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఈ కార్యక్రమ నిర్వాహకులు డా, నల్లగండ్ల అశోక్ కుమార్ పటేల్, ఫర్టిలైజర్ కృష్ణ, ఫర్టిలైజర్ శ్రీనివాస్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో మూడు రోజుల పాటు

# మోస్తరు వర్షా లు

హైదరాబాద్, ఏప్రిల్ 3(భారత శక్తి ప్రతినిధి): తెలంగాణ రాష్ట్రంలో రానున్న మూడు రోజుల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని పేర్కొంది. రాష్ట్రంలోని పలు జిల్లాలకు హైదరాబాద్ వాతావరణ కేంద్రం ఎల్లో అలర్ట్ జారీ చేసింది. శుక్రవారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. శనివారం ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్, మెదక్, జగిత్యాల, సిరిసిల్ల, జనగామ జిల్లాల్లో వర్షం పడవచ్చని, ఆదివారం ఉమ్మడి ఆదిలాబాద్,



నిజామాబాద్, మెదక్, జగిత్యాల, సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి, జనగామ జిల్లాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని అధికారులు పేర్కొన్నారు.

# తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో దొడ్డి కొమరయ్య పాత్ర కీలకం

**: మంత్రి దామోదర రాజనర్సింహ**

సంగారెడ్డి, ఏప్రిల్ 3(భారత శక్తి ప్రతినిధి): దొడ్డి కొమరయ్య త్యాగం తెలంగాణ చరిత్రలో చిరస్మరణీయమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర రాజనర్సింహ పేర్కొన్నారు. రైతుల హక్కుల కోసం, అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడిన ఆయన ధైర్యసాహసాలు నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు.దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా శుక్రవారం వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి, ఎమ్మెల్యే చింత ప్రభాకర్, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోతిరెడ్డిపల్లిలోని దొడ్డి కొమరయ్య విగ్రహానికి మంత్రి, కలెక్టర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ ఉద్యమానికి




నాంది పలికిన అమరవీరుడు,రైతాంగ గళంగా నిలిచిన గొప్ప నాయకుడు దొడ్డి కొమరయ్య కొనియాడారు.యువత ఆయన జీవితం నుంచి ప్రేరణ పొందుతూ సమాజానికి సేవ చేయాలని సూచించారు. ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ మాట్లాడుతూ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ సమానత్వం, న్యాయం, సౌభ్రాతృత్వం అనే విలువలను పాటిస్తూ సమాజ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంగారెడ్డి, ఇస్నాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ లు కూన వనిత, సుమలత శ్రీకాంత్,జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీశ్, కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు గడ్డం మల్లయ్య, జనరల్ సెక్రటరీ తాటిపల్లి పాండు, బీసీ సంఘం యూత్ ప్రెసిడెంట్ రమేష్ కుమార్, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సులువుగానే పోతాయి... కానీ!



**హెయిర్‌స్ప్రే:** దుస్తులమీద పెన్ను గీతలు పడుతుంటాయి. ఇంకూ చిమ్ముతుంది. ముఖ్యంగా లేత రంగు దుస్తుల్లో ఇవి మరీ కొట్టొచ్చినట్లు కనిపిస్తాయి. అలాంటప్పుడు వెంటనే అక్కడ కాస్త హెయిర్‌స్ప్రే చేసి టిష్యూతో అద్దండి. మరక పోయేవరకూ... ఇలా మూడు నాలుగు సార్లు చేస్తే సరిపోతుంది.

**నిమ్మరసం:** మరకల్ని వదిలించాలనే ఆలోచనతో వెంటనే వేణ్నీళ్లు ఉపయోగించి శుభ్రం చేయొద్దు. ఇవి వాటిని మరింత మొండిగా మారుస్తాయి. పసుపు రంగుని తొలగించడానికి నిమ్మరసం, ఉప్పుని చల్లి... అరగంట తర్వాత అక్కడ బ్రష్‌తో రుద్దాలి. ఆపై చల్లటి నీటితో ఉతకండి. ఒక్కసారిగా పోదు కానీ... మళ్లీ మళ్లీ ప్రయత్నిస్తే ఫలితం ఉంటుంది. ఈ రెండింటినీ కలిపి దుస్తులపై తుప్పు మరకలు పడిన చోట రాసి ఉతికినా వదిలిపోతాయి.

**వైట్ వెనిగర్:** పట్టు చీరలు, లేత రంగు దుస్తులపై చెమట మరకలు స్పష్టంగా కనిపిస్తాయి. అలానే డియోడరెంట్ మరకలూ అంతే! మరక పడిన ప్రాంతంలో వైట్ వెనిగర్ చల్లి, పైన కాస్త బేకింగ్ సోడా రాసి... ఓ పదినిమిషాలు వదిలేయాలి. తర్వాత మృదువుగా రుద్ది, కుంకుడు రసంతో ఉతకండి. వదిలిపోతాయి.

**పనిచేస్తున్నప్పుడో, అనుకోకుండానో ఒక్కోసారి దుస్తులపై మరకలు పడుతుంటాయి. అవి మొండిగా మారకముందే సులువుగా వదిలించేయొచ్చు. అదెలాగంటే...**





# పాటతో మొదలైన నా ప్రయాణం..

## సక్సెస్ స్టోరీ మానసి పరేఖ్



సింగింగ్‌తో మొదలైన ఆమె కెరీర్.. యాక్టింగ్‌తో కొత్త మలుపు తీసుకుంది. ఇప్పుడు రెండింటిలోనూ సక్సెస్‌ఫుల్‌గా దూసుకెళ్తోంది. లేటెస్ట్‌గా 'జమ్‌కుడి' అనే సినిమాతో ఆడియెన్స్ ముందుకొచ్చింది. ఈ సినిమా కోసం ఆమె టైటిల్ ట్రాక్ కూడా పాడింది. ఇంతకీ ఆమె ఎవరంటే... గుజరాతీ యాక్ట్రెస్ మానసి పరేఖ్. "ఇంతకుముందు కూడా నా సినిమాలకు నేను పాడా. 'కచ్ ఎక్స్‌ప్రెస్'లో 'కంగ్రాచ్యులేషన్స్' అనే పాట. నేను నటించిన సినిమాలో పాట కూడా పాడడం చాలా హ్యాపీగా అనిపిస్తుంది" అంటోంది మానసి పరేఖ్. ఆమె సక్సెస్‌ఫుల్ జర్నీ గురించి మరిన్ని ముచ్చట్లు తెలుసుకుందాం.

నేను పుట్టింది గుజరాత్‌లో. పెరిగింది ముంబైలో. కాబట్టి రెండింటితో నాకు చాలా కనెక్షన్ ఉంటుంది. చిన్నప్పటి నుంచే మ్యూజిక్ అంటే ప్యాషన్. దాంతో అప్పుడే పాటలు పాడడంలో శిక్షణ తీసుకోవడం మొదలుపెట్టా. స్కూల్ ఈవెంట్స్, రియాలిటీ షోలు వంటి వాటిల్లో యాక్టివ్‌గా పార్టిసిపేట్ చేశా. దాంతో మంచి పేరొచ్చింది. ఒకసారి ఒక షోకి సెలక్ట్ అయితే, అక్కడి నుంచి మరో అవకాశం దక్కేది. అలా వరుసగా ఎనిమిది టీవీ షోల్లో పార్టిసిపేట్ చేశా. వాటితోపాటు అడ్వర్టైజ్‌మెంట్స్‌లో కూడా కనిపించేదాన్ని. ఒకసారి ఫేమ్ వచ్చిందంటే.. వాళ్లు ఒక రంగంలోనే కాదు. వివిధ రంగాల్లో తమ టాలెంట్ ప్రూవ్ చేసుకునే అవకాశం కూడా వస్తుంది. నా విషయంలోనూ అదే జరిగింది. హిందీ, గుజరాతీ సినిమాలు, షార్ట్ ఫిల్మ్స్ ద్వారా నటనలోకి అడుగుపెట్టా. నాకు నటనలో నా స్కిల్స్ పెంచుకోవడానికి టీవీ షోలు ఉపయోగపడ్డాయి. అది కాకుండా నేను న్యూయార్క్‌లోని 'లీ స్ట్రాస్‌బర్గ్ థియేటర్ అండ్ ఫిల్మ్ ఇనిస్టిట్యూట్'లో

### 20 ఏండ్ల అనుబంధం

టెలివిజన్ ఇండస్ట్రీతో నాకు 20 ఏండ్ల అనుబంధం ఉంది. అక్కడ ఎన్నో విలువైన పాఠాలు నేర్చుకున్నా. టీవీలో పనిచేసేవాళ్లు ఎలాంటి పరిస్థితుల్లోనైనా తమ పని పూర్తి చేయాల్సి ఉంటుంది. వాళ్ల ఎమోషన్స్ అన్నీ పక్కన పెట్టి నటించాలి. అదెలా ఉంటుందంటే.. మిలిటరీ ట్రైనింగ్లా ఉంటుంది అనిపించింది నాకు. ఎన్ని పనులున్నా, ఎలాంటి సమస్యలున్నా ప్రతి రోజూ షూటింగ్‌కి వెళ్లాల్సిందే. ఎలాంటి సిచ్యుయేషన్‌లో అయినా స్థిరంగా ఉండడం టెలివిజన్ నాకు నేర్పించింది. నాకున్న స్కిల్స్‌ను నేను రకరకాలుగా ఉపయోగించుకున్నా. టీవీలో నేను చాలా సవాళ్లు ఎదుర్కొన్నా. నేను 'గులాల్' అనే పాపులర్ షో చేశాను. ఆ షో సెట్ మా ఇంటికి గంటన్నర జర్నీ దూరంలో ఉంటుంది. అంటే, నేను అక్కడికి వెళ్లిరావడానికి జర్నీకి మూడు గంటలు టైం పట్టేది. సెట్లో 14 గంటలు ఉండాల్సి వచ్చేది. మొత్తంగా ప్రతిరోజు నేను 17 గంటలు కష్టపడేదాన్ని. ఏడు గంటలు మాత్రమే నిద్రపోయేదాన్ని. అలా ఒక సంవత్సరం పాటు చేశాను. అయితే, ఆరునెలలు గడిచాక ఒత్తిడి వల్ల హెల్త్ పాడయ్యింది. డాక్టర్ దగ్గరకి వెళ్తే నా ప్రొఫెషన్ గురించి అడిగారు. ఎందుకంటే అప్పటికీ నా కళ్ల చుట్టూ డార్క్ సర్కిల్స్ ఉన్నాయి. కాళ్లు వాచిపోయాయి. చెప్పాలంటే నా ప్రొఫెషన్‌కి నేను ఇలా ఉంటే పనిచేయలేను. అలాంటి సిచ్యుయేషన్‌ని దాటుకుని ఇక్కడి వరకు వచ్చా.

### కూతురుకి అంతే ఇంపార్టెన్స్ ఇస్తా

వర్క్‌ని, పర్సనల్ లైఫ్‌ని బ్యాలెన్స్ చేయడం చాలా కష్టం అనుకునేదాన్ని. ఇప్పుడు నా ప్రియారిటీలు ఏంటీ? అనేది నాకు తెలుసు కాబట్టి ఆ విధంగా మెయింటెయిన్ చేస్తున్నా. నా వర్క్‌కి ఎంత ఇంపార్టెన్స్ ఇస్తానో, నా కూతురుకి అంతే ఇంపార్టెన్స్ ఇస్తా. అమ్మ అంటే ఇంట్లో కూర్చుని పిల్లల్ని మాత్రమే చూసుకోవాల్సిన పనిలేదు. నేను సినిమాల్లోకి వచ్చి ఏడున్న ఏండ్లు అవుతుంది. నా కూతురు పుట్టాక, నేను ఏడు సినిమాల్లో నటించా. అంటే, ఏడాదికొక సినిమా చేశా అనుకోవచ్చు. అలా నేను వర్క్, ఫ్యామిలీ రెండింటినీ సమానంగా చూస్తా.

### 'జమ్‌కుడి'.. మర్చిపోలేని సక్సెస్

జమ్‌కుడి సినిమాలో నాది లీడ్ రోల్. అయితే మ్యూజిక్ డైరెక్టర్ ఒక పాట నువ్వు పాడాలని చెప్పారు. పాట అంటే నాకు ఎప్పుడూ ఇష్టమే కాబట్టి ఒప్పుకున్నా. సినిమాలో నటించడం, పాడడం వల్ల నేను క్యారెక్టర్‌కి బాగా కనెక్ట్ అయ్యా. పాటకు ఆడియెన్స్ నుంచి వస్తున్న రెస్పాన్స్ చూస్తే చాలా హ్యాపీగా అనిపిస్తుంది. గ్లోబల్‌గా వైరల్ అవ్వడం మరింత ఉత్సాహాన్నిస్తోంది. ఇవన్నీ చేయగలుగుతున్నా కాబట్టి నా జర్నీ సంతృప్తికరంగా ఉంది. ఈ సినిమాని మా ఆయన పార్థివ్ గోహిల్ ప్రొడ్యూస్ చేశారు. తను నాలాగే యాక్టర్, సింగర్ కూడా. ఈ సినిమా కథ విన్నప్పుడే నా క్యారెక్టర్ డిసైడ్ చేశారు. ఆ సినిమా హిట్ అవుతుంది అనుకున్నాం. కానీ గుజరాతీ సినిమాల్లో ఈ ఏడాది బెస్ట్‌గా నిలుస్తుంది అనుకోలేదు. పది రోజుల్లో 8.5 కోట్లు కలెక్ట్ చేసింది. గుజరాతీ సినిమా గొప్పదనం ఏంటో నిరూపించింది అని గర్వంగా చెప్తా.

## బ్యూటీ

# ముఖ సౌందర్యం కోసం..





### కీరా – అలోవెరాతో..

ఒక టేబుల్ స్పూన్ అలోవెరా జెల్‌లో పావు టీస్పూన్ కీరదోస తురుము వేసి బాగా కలపాలి. ఆ ప్యాక్‌ని ముఖం, మెడ భాగాలకు పూసుకోవాలి. పావుగంట తర్వాత గోరువెచ్చని నీటితో ముఖం కడుక్కుంటే కాంతివంతంగా ఉంటుంది.



### పాలు–తేనెలతో..

ఒక టీస్పూన్ తేనెలో రెండు టీస్పూన్లు పచ్చి పాలు కలపాలి. ఆ రెండూ బాగా మిక్స్ అయ్యేలా కలపాలి. ఆ మిశ్రమాన్ని ముఖానికి పట్టించి రెండు లేదా మూడు నిమిషాలు మర్దన చేయాలి. ఆ తర్వాత గోరు వెచ్చని నీళ్లతో ముఖాన్ని కడగాలి. పాలు, తేనెల ఫేస్‌వాష్ వాడితే స్కిన్ కాంతివంతంగా మారుతుంది. జిడ్డు తొలగిపోతుంది. సెన్సిటివ్ స్కిన్ ఉన్న వాళ్లకు ఇది చాలా బాగా పనిచేస్తుంది.



# ముఖ్యమంత్రి బాసర పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

- * కుంభమేళా తరహాలో గోదావరి పుష్కరాలు నిర్వహిస్తాం
- * రాష్ట్ర ప్రొహిబిషన్ & ఎక్సైజ్ శాఖ మంత్రి (జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి) జూపల్లి కృష్ణారావు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 03 (భారత శక్తి): రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ఈ నెల 6వ తేదీన బాసర పర్యటనకు సంబంధించి ఏర్పాట్లను రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి లు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో కలిసి శుక్రవారం పరిశీలించారు. ముందుగా బాసర చేరుకున్న మంత్రులకు జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎస్పీ జానకి షర్మిలతో పాటు అధికారులు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జ్ఞాన సరస్వతి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం వేద పండితులు మంత్రులకు ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, ఆలయ అభివృద్ధి పనులు చేపట్టబోయే ప్రాంతాల వివరాలను మంత్రులకు వివరించారు. ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేయనున్న ప్రదేశాలను మంత్రులు పరిశీలించి, అధికారులకు కీలక సూచనలు చేశారు. సీఎం పర్యటనకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. అనంతరం రాజన్న అతిథి గృహంలో నిర్వహించిన సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బాసర అభివృద్ధి పనులకు సంబంధించి రూ.300 కోట్లతో దేవాలయాన్ని ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరుస్తామని తెలిపారు. దేశం నలుమూలల నుంచి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. అలాగే గోదావరి పుష్కరాలను కుంభమేళా తరహాలో ఘనంగా నిర్వహించేలా చర్యలు చేపడతామని వెల్లడించారు. ఈ నెల 6న ముఖ్యమంత్రి చేతుల మీదుగా అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరుగనున్నాయని తెలిపారు. అధికారులు సమన్వయంతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముధోల్, ఖానాపూర్ ఎమ్మెల్యేలు పవార్ రామారావు పటేల్, వెడ్మా బొజ్జు పటేల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఏఎస్పీలు సాయి కిరణ్, ఉపేంద్ర రెడ్డి, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, భైంసా మున్సిపల్ చైర్మన్ దత్తాత్రి, ఆలయ ఈవో విజయరామారావు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , డాక్టర్, బాబు జగ్జీవన్ రామ్ మహనీయుల జయంతి ఉత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించాలి

: **దళిత రత్న అవార్డు గ్రహీత శాఖమూరి యాదగిరి హోళియదాసరి**



నర్సాపూర్( భారతశక్తి ) న్యూస్ ఏప్రిల్ 03: భారతదేశ మొదటి ఉప ప్రధాని సంఘసంస్కర్త సామాజిక న్యాయం కోసం అనేక పోరాటాలు చేసిన రాజకీయ నాయకుడు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు , భారత రత్న డాక్టర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ వేడుకలు ఘనంగా ప్రతి గ్రామపంచాయతీలో , మండలం లో, నియోజకవర్గం లో , జిల్లా కేంద్రం లో జయంతి ఉత్సవాలు,వేడుకలు కార్యక్రమాలు అధికారికంగా నిర్వహించాలని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారులు ,జిల్లా కలెక్టర్ కి పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. డా.బాబు జగ్జీవన్ రామ్ కు భారత రత్న అవార్డు ఇవ్వాలని, డా.బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని ఓం శ్రీ మెడికల్ షాప్ ( గతంలో డా.అంజిరెడ్డి హాస్పిటల్ ముందర) ఉండెను కనుక అక్కడనే ఏర్పాటు చేయాలని హోళియదాసరి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు శాఖమూరి యాదగిరి హోళియదాసరి డిమాండ్చేశారు. అలాగే డాక్టర్ బి ర్ అంబేద్కర్ విగ్రహం ను నర్సాపూర్ పట్టణం లో నర్సాపూర్ ఎక్స రోడ్ చౌరస్తా లో గతం లో ఉన్న స్థలం లోనే వెంటనే రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా అధికారులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఎస్ వి ఆర్ హాస్పిటల్ డాక్టర్లపై దాడి ఘటనపై ఖండన

## నిందితుల అరెస్ట్‌తో కఠిన చర్యలు ప్రారంభం



నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 03( భారత శక్తి):నిర్మల్ పట్టణంలో వైద్యుల భద్రతపై ఆందోళన కలిగించిన ఘటనలో పోలీసులు వేగంగా స్పందించి నలుగురు నిందితులను అరెస్ట్ చేయడం జరిగింది. SVR చిన్నపిల్లల ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ సంతోష్ రాజ్ పై మరియు సిబ్బంది పై జరిగిన ఈ దాడి వైద్య వర్గాల్లో తీవ్ర ఆగ్రహాన్ని రేకెత్తించింది. ఈ ఘటన ఈ నెల 26న చోటుచేసుకుంది. ఒక చిన్నారి చికిత్స అనంతరం డిశ్చార్జ్ అవుతున్న సమయంలో, ఇన్సూరెన్స్ క్లెయిమ్ కోసం ఆసుపత్రి బిల్లును ఎక్కువగా చూపించాలని నిందితులు డాక్టర్‌ను ఒత్తిడి చేశారు. అయితే డాక్టర్ దీనికి నిరాకరించడంతో, వారు అసభ్య పదజాలంతో దూషించి, అనంతరం పథకం ప్రకారం భౌతిక దాడికి పాల్పడ్డారు. ఆసుపత్రి యాజమాన్యం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, సీసీటీవీ ఫుటేజీలు మరియు సాక్ష్యాధారాల ఆధారంగా నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. అరెస్ట్ అయిన వారిలో మహమ్మద్ సల్మాన్ హుస్సేన్, మహమ్మద్ షౌకత్, షాబాద్ అలీ, మహమ్మద్ ఆజాద్ హుస్సేన్ ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల మాట్లాడుతూ, వైద్యులపై దాడులు చేయడం తీవ్రమైన నేరమని హెచ్చరించారు. ప్రజల ప్రాణాలను కాపాడే వైద్యులపై దాడులు అసహనీయమని, ఇలాంటి చర్యలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఎవరినీ ఉపేక్షించబోమని ఆమె అన్నారు. ఈ ఘటనను నిర్మల్ జిల్లాలోని డాక్టర్లు తీవ్రంగా ఖండిస్తూ, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. రాత్రి పగలు తేడా లేకుండా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే వైద్యులు సమాజంలో దేవతాసమానులు అని పేర్కొంటూ, వారికి భద్రత కల్పించడం ప్రభుత్వ మరియు సమాజ బాధ్యతగా భావించాలన్నారు. ఈ కేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ డాక్టర్ జానకి షర్మిల అభినందించారు.



## నారాయణ హైస్కూల్లో

# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

సూర్యాపేట(భారత శక్తి జిల్లా ప్రతినిధి)ఏప్రిల్ 03: సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులోని నారాయణ హైస్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఎస్పీ ప్రసన్నకుమార్, పట్టణ సీఐ వెంకటయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండే సక్రమమైన మార్గంలో మంచి విద్యను అభ్యసించడం వల్ల ఉన్నతమైన స్థానాలను అధిరోహిస్తారని తెలిపారు. విద్యార్థులకు చిన్నతనం నుంచే నైతిక విలువలు, క్రమశిక్షణ, శ్రద్ధ వంటి లక్షణాలను నేర్పుతూ ఉత్తమ పిల్లలుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులు తీసుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులకు మెరిట్ సర్టిఫికేట్ లను అందజేశారు.విద్యార్థులు చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఏజీఎం గుత్తికొండ రమేష్ రెడ్డి, ప్రిన్సిపల్ శ్వేత, అకాడమిక్ ఏడి లు నాగరాజు, వెంకన్న, వైస్ ప్రిన్సిపల్స్ గీత, వైష్ణవి, కోఆర్డినేటర్స్ సభ, మహేశ్వరి, ఏవోలు రహీముద్దీన్, శంకర్, ఉపాధ్యాయులు ఇటుకల సైదులు,రవీందర్, ప్రభాకర్, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డికి

# ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు ఐరేని సందీప్ కుమార్ బహిరంగ లేఖ



కామారెడ్డి జిల్లా (భారత శక్తి ప్రతినిధి) ఏప్రిల్ 03: గౌరవ ఎమ్మెల్యే గత కొంతకాలంగా కామారెడ్డిలో జరుగుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూములు అన్యక్రాంతానికి సంబంధించిన విషయంలో పత్రికాముఖంగా, ప్రజాముకంగా అనేక వాదోపవాదాలు మీకు, నాకు మధ్య జరిగిన విషయం విధితమే. చివరిగా 23 ఫిబ్రవరి 2026 నాడు తమరు నన్ను జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద ప్రభుత్వ డిగ్రీ కళాశాల భూములలో జరిగిన అవకతవకలపై ఆధారాలతో వస్తే, నా ఎమ్మెల్యే పదవికి రాజీనామా సమర్పిస్తానని చెప్పి , నా వద్ద ఉన్న ఆధారాలను పరిశీలించకుండానే మీరు మొత్తం కళాశాల భూములకు సంబంధించిన ఆర్ టి ఐ దరఖాస్తును కలెక్టర్ కార్యాలయంలో సమర్పించి వెళ్ళినారు.

- * **అట్టి సమాచారాన్ని నేను కూడా పరిశీలించడం జరిగింది.**

నా పరిశీలనలో అరోరా ఇంజనీరింగ్ కళాశాలకు సంబంధించిన విస్తుపోయే నిజాలు బయటపడటం జరిగింది.కామారెడ్డి పట్టణంలోని డిగ్రీ కళాశాల భూముల విషయంలో వెలుగులోకి వస్తున్న అంశాలు ప్రజల్లో తీవ్ర అనుమానాలను రేకెత్తిస్తున్నాయి. ఈ వ్యవహారంపై మీరు తప్పనిసరిగా సమాధానం చెప్పాల్సిన బాధ్యత కలిగి ఉన్నారు. మీరు కమిటీ సభ్యుడిగా ఉండటం, మీ తండ్రి కేపీ రాజా రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పనిచేయడం, ఆనాడు భూదస్త్రాలు మీ వద్దనే ఉండటం ఇవి మీ బాధ్యతను మరింత పెంచుతున్నాయి.ప్రభుత్వ డిగ్రీ కళాశాల పేరిట సేకరించిన భూములను వివిధ సంస్థలకు కేటాయించింది మీ కమిటీయే కదా మీరు కేటాయించిన భూములకు సంబంధించి తిరిగి ఆర్ టి ఐ అప్లికేషన్ ద్వారా సమాచారాన్ని కోరడం హాస్యాస్పదంగా ఉంది,

**ప్రధాన ఆరోపణలు;**

డిగ్రీ కళాశాలకు సంబంధించిన సుమారు 26 ఎకరాల భూమి విషయంలో లీజు, తనఖా వివరాలు పరస్పరం భిన్నంగా ఉండటం కామారెడ్డి కాలేజ్ ఎడ్యుకేషన్ సొసైటీ వారు కర్షక్ విద్యా పరిషత్ ,(అరోరా) ఇంజనీరింగ్ కాలేజ్ కు ఇచ్చిన లీజ్ డీడ్‌లో ఉన్న సర్వే నంబర్లు (194, 193/2, 196, 197, 185) విస్తీర్ణం 26 ఎకరాలు యుసిఓ బ్యాంక్‌లో అరోరా ఇంజనీరింగ్ కాలేజీ వారు తనఖా పెట్టిన సర్వే నంబర్లు (201/3, 182/1, 201/5, 203/2, 179) విస్తీర్ణం 26 ఎకరాల 15 గుంటలు, పూర్తిగా వేరుగా ఉండటం. 2015, డిసిఓ విచారణ నివేదికలో ఉన్న అరోరా ఇంజనీరింగ్ కాలేజీ, సర్వే నంబర్లు (195, 192, 184, 190/3, 196) విస్తీర్ణం 26 ఎకరాల 6 గుంటలు కూడా పై వివరాలతో సరిపోకపోవడం మూడు విభాగాల్లో మూడు రకాల భూమి వివరాలు ఉండటం డిగ్రీ కళాశాల ఆస్తులు, భూములు అన్యక్రాంతం జరిగినట్టు స్పష్టంగా కనిపిస్తోంది. ఈ మూడు నివేదికలు వేరువేరుగా చూస్తే కళాశాల భూములు 78 ఎకరాల 21 గుంటలు భూమి అరోరా ఇంజనీరింగ్ కాలేజీల పేరు మీద వివాదాస్పదంగా మారింది. ఈ భూముల లీజు, తనఖా ప్రక్రియకు సంబంధించి జనరల్ బాడీ మీటింగ్ నిర్వహించలేదని డిసిఓ, సర్వే నివేదిక ద్వారా తెలుస్తుంది.

**ఎమ్మెల్యేకు మా డిమాండ్లు**

- * అరోరా ఇంజనీరింగ్ కాలేజీకి కేటాయించిన భూముల అసలు సర్వే నంబర్లు, విస్తీర్ణంపై పూర్తి వివరాలు వెల్లడించాలి.
- * లీజు ఒప్పందం, బ్యాంక్ తనఖా పత్రాలను ప్రజలకు బహిర్గతం చేయాలి
- * 2015, డీసిఓ విచారణపై స్పష్టమైన వివరణ ఇవ్వాలి.
- * ఇందులో 100% అవినీతి జరిగిందని ప్రజలు భావిస్తున్నారు. ఈ మొత్తం వ్యవహారాన్ని పరిశీలిస్తే, అరోరా ఇంజనీరింగ్ కాలేజీ ప్రయోజనాలను కాపాడేందుకు ప్రయత్నాలు జరిగినట్టుగా అనుమానాలు బలపడుతున్నాయి. ఇందులో అవినీతి జరిగినట్టే ప్రజల్లో అభిప్రాయం ఏర్పడుతోంది.
- * గౌరవనీయులైన ఎమ్మెల్యే, ఈ వ్యవహారంపై మీరు మౌనం పాటిస్తే, అది మీపై ఉన్న అనుమానాలను మరింత బలపరుస్తుంది.
- * మీరు వెంటనే స్పందించి నిజాలు వెల్లడించాలి. లేకపోతే ప్రజల ముందు మీ పాత్రపై తీవ్రమైన ప్రశ్నలు తలెత్తుతాయి.
- * ఎమ్మెల్యేకు ఐరేని సందీప్ కుమార్ బహిరంగ లేఖను మెయిల్ ద్వారా, వాట్సాప్ ద్వారా, రిజిస్టర్ పోస్టు ద్వారా లేఖను పంపించడం జరిగిందని తెలిపారు.

# దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు



సూర్యాపేట(భారత శక్తి జిల్లా ప్రతినిధి) ఏప్రిల్ 3: కామ్రేడ్ దొడ్డి కొమురయ్య జయంతి సందర్భంగా సూర్యాపేట జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటరమణ కొమురయ్య చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో తొలి వీరమరణం పొందిన యోధుడిగా దొడ్డి కొమురయ్య చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని, ఆయన ధైర్యం, త్యాగం, సామాజిక న్యాయం కోసం చేసిన పోరాటం మనకు స్ఫూర్తిదాయకం అని అన్నారు. రాజకీయ, సామాజిక రంగాలలో అన్యాయాలకు వ్యతిరేకంగా పోరాడిన కొమురయ్య ఆశయాలు నేటికీ ప్రసంగించు కుంటున్నామని, రైతుల హక్కులు, పేదల సంక్షేమం కోసం ఆయన చేసిన త్యాగం ఎప్పటికీ మరువలేనిదన్నారు. ఈ సందర్భంలో యువత ఆయన జీవితం నుంచి స్ఫూర్తి పొందుతూ సమాజంలో న్యాయం, సమానత్వం కోసం కృషి చేయాలని,ఆయన చూపిన మార్గంలో నడుస్తూ ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాలని అన్నారు. బీసీ వెల్ఫేర్ అధికారి నరసింహులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం జనగాం జిల్లా దేవరుప్పుల మండలంలోని కడవెండి గ్రామంలో సాధారణ గొర్రెల పెంపకం దార్ల కుటుంబంలో జన్మించారు. తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభం మవడానికి భూమి కోసం భుక్తి కోసం, విముక్తి ఉద్యమంగా పోరాటం మారడానికి దొడ్డి కొమరయ్య అమరత్వమే ప్రధాన కారణమని ఆయన అన్నారు.అనంతరం వివిధ సంఘాల నాయకులు దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమం లో డిటిడిఓ శంకర్ వివిధ సంఘాల నాయకులు జి.సత్యనారాయణ, డాక్టర్ రామ్మూర్తి, చిన్న శ్రీరాములు, వి.సత్యనారాయణ, హుస్సేన్, రాజయ్య, లింగయ్య, పి.గామయ్య తదితర నాయకులు పాల్గొన్నారు సంబంధిత అధికారులు, తదితరులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఖాసీంపేట లో గుడ్ ఫ్రైడే హోలీ ఫ్రైడే ఆరాధన

- **మానవాళి పాప పరిహారార్థం సిలువపై ప్రాణాలు అర్పించిన జీసస్**
- **క్రీస్తూ మరణం ప్రేమ క్షమాపణ త్యాగం: బిషప్ దుర్గం హెప్సిబా ప్రభాకర్**



సూర్యాపేట(భారత శక్తి జిల్లా ప్రతినిధి)ఏప్రిల్ 3 : సూర్యాపేట 4వ వార్డు ఖాసీంపేట బేతెస్థ మినిస్ట్రీస్ మెయిన్ చర్చి నందు గుడ్ ఫ్రైడే సందర్భంగా బిషప్ దుర్గం హెప్సిబా ప్రభాకర్ మాట్లాడుతూ క్రీస్తును సిలువ వెయ్యటం, కల్వరి(కపల) కొండ వద్ద అతని మరణం యొక్క జ్ఞాపకాలను గుర్తుచేసుకొనే క్రైస్తవమత విశ్వాసులకి,ప్రపంచ మానవాళికి గొప్ప రక్షణ దినం అని అన్నారు.ఈ పవిత్ర వారం సమయంలో పవిత్రమైన మూడు రోజులలో భాగంగా ఈస్టర్ ఆదివారానికి ముందు వచ్చే శుక్రవారం రోజున యేసు క్రీస్తూ మానవాళి పాపములు క్షమించబడుట కొరకు తన్ను తాను శిలువ మరణం కొరకు తన ప్రాణంను అర్పించుకొన్నాడనీ తెలిపారు. తరచుగా పాసోవర్ పై యూదుల అభిప్రాయంతో సరిగ్గా సరిపోలుతుందనీ దీనిని హోలీ ఫ్రైడే, బ్లాక్ ఫ్రైడే లేదా గ్రేట్ ఫ్రైడే అని కూడా పిలువబడుతుందనీ క్రీస్తు సువార్తల ఆధారంగా క్రీస్తును సిలువ వెయ్యటం శుక్రవారమే జరిగిందనీ అన్నారు. రెండు వేర్వేరు సమూహాలచే గుడ్ ఫ్రైడే యొక్క సంవత్సరం సా.శ. 33 గా అంచనా వెయ్యబడిందనీ వాస్తవానికి బైబిలికల్, జూలియన్ క్యాలెండర్ల మధ్య ఉన్న వ్యత్యాసాలు చంద్రవంక ద్వారా ఐజాక్ న్యూటన్ అనే ఖగోలా శాస్త్ర వేత్తచే సా.శ. 34 గా చెప్పబడింది శిలువ వేసినప్పుడు చంద్రుని కాంతి తగ్గిపోయి చీకటి అవ్వటం, అదే తేదీన అనగా శుక్రవారం ఏప్రిల్ 3, సా.శ. 33 న గ్రహణం ఏర్పడటం 2:20 చట్టాలలో “మూన్ ఆఫ్ బ్లడ్” పై అపోస్తలీక్ పీటర్ యొక్క సూచనతో సంబంధం కలిగి ఉంటుందనీ తెలిపారు.ఈ ఆధారంగా చెప్పబడిన ఒక పూర్తి వైవిధ్యమైన ఖగోళపరమైన విధానం సమస్త మానవాళి చేసిన పాపాల కోసం ఆయన సిలువపై ప్రాణాలు అర్పించారని, సైన్ట్ ఫిక్ గా మరియు బిబిలికల్ గా ఋజువు చేయబడిందని అన్నారు.ఈ కార్యక్రమం లో తీతు, బాబు,ఉపేందర్, బాబు, యేసుపాదం, వెంకన్న,జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమరావతికి దేశమంతా జై.. వైసీపీ ఒక్కటే నై!

ఆంధ్రప్రదేశ్, ఏప్రిల్ 03(భారత శక్తి): ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధానిగా అమరావతికి పార్లమెంట్ ఉభయ సభల్లో చట్టబద్ధత లభించడం చరిత్రాత్మకమని, ఇది ఐదు కోట్ల ఆంధ్రుల విజయమని ముఖ్యమంత్రి చంద్రబాబు అభివర్ణించారు. ఈ సందర్భంగా ఉండవల్లిలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, రాష్ట్ర విభజన నుంచి నేటి వరకు జరిగిన పరిణామాలను వివరించారు. భవిష్యత్తులో ఇలాంటి పొరపాట్లు పునరావృతం కాకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. 2024 జూన్ 2 నుంచి అమరావతి శాశ్వత రాజధానిగా ఉంటుందని, రాష్ట్రపతి ఆమోదంతో ఇది చట్టంగా మారి అమల్లోకి వస్తుందని స్పష్టం చేశారు.

**పార్లమెంట్‌లో ప్రజా విజయం**

అమరావతికి రాజధానిగా చట్టబద్ధత కల్పించే ప్రక్రియలో పార్లమెంట్‌లో దాదాపు అన్ని పార్టీలు ఏకగ్రీవంగా మద్దతు తెలిపాయని చంద్రబాబు వివరించారు. కొన్ని పార్టీలు నేరుగా మద్దతు పలకగా, మిగిలినవి కూడా సహకరించాయని తెలిపారు. ఇది ప్రజా రాజధానికి దక్కిన గౌరవమన్నారు. ఈ చారిత్రాత్మక నిర్ణయానికి సహకరించిన ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, లోక్‌సభ స్పీకర్, రాజ్యసభ చైర్మన్‌తో పాటు మద్దతిచ్చిన అన్ని రాజకీయ పార్టీలకు, ఎంపీలకు ఐదు కోట్ల ప్రజల తరఫున మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.

**ఒక్క వైసీపీ తప్ప.. దేశమంతా ఏకతాటిపై**

దేశంలోని అన్ని పార్టీలు తమ రాజకీయ విభేదాలను పక్కనపెట్టి ఆంధ్రప్రదేశ్ ప్రయోజనాల కోసం, దేశ ప్రయోజనాల కోసం అమరావతికి మద్దతుగా నిలిచాయని చంద్రబాబు అన్నారు. కానీ, ఈ రాష్ట్రంలో ఓట్లు వేయించుకుని గెలిచిన వైసీపీ మాత్రం రాష్ట్రానికి ద్రోహం చేసిందని తీవ్రంగా విమర్శించారు. "దేశమంతా ఒక దారి అయితే, వీళ్లది ఇంకో దారి అయ్యే పరిస్థితి వచ్చింది. దేశ ప్రయోజనాలు అవసరం లేదు, రాష్ట్రం నాశనమైనా పర్వాలేదు, మేమనుకున్నదే జరగాలని పట్టుదలతో ఉన్నారు. మేము అమరావతికి శాసనం చేస్తే, వాళ్లు దానిని నాశనం చేయాలనుకున్నారు" అని చంద్రబాబు ఆరోపించారు.

*** అమరావతి ఆవిర్భావం.. అప్పటి పరిస్థితులు**

2014లో రాష్ట్ర విభజన జరిగినప్పుడు రాజధాని, ఆదాయం లేక తీవ్ర ఆర్థిక కష్టాల్లో ఉన్నామని చంద్రబాబు గుర్తుచేశారు. ఆ క్లిష్ట సమయంలో, తనకున్న అనుభవంతో ఏడు ముంపు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేస్తేనే ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తానని స్పష్టం చేయడంతో, కేంద్రం ఆర్డినెన్స్ ద్వారా ఆ ప్రక్రియను పూర్తి చేసిందన్నారు. అనంతరం, శివరామకృష్ణన్ కమిటీ నివేదిక, ప్రజాభిప్రాయం మేరకు విజయవాడ గుంటూరు మధ్య గ్రీన్ ఫీల్డ్ రాజధానిగా అమరావతిని ఎంపిక చేశామని తెలిపారు. రైతుల త్యాగాలతో, ప్రపంచంలోనే ఆదర్శంగా నిలిచిన ల్యాండ్ పూలింగ్ ద్వారా 29 వేల మంది రైతులు స్వచ్ఛందంగా 34వేల ఎకరాల భూమిని ఇచ్చారని, వారిని అభివృద్ధిలో భాగస్వాములను చేశామని వివరించారు.

*** విధ్వంసం సృష్టించి.. భవిష్యత్తును దెబ్బతీశారు**

గత ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం అమరావతిపై కక్ష కట్టిందని, విధ్వంసకర రాజకీయాలతో రాష్ట్రాన్ని 30ఏళ్లు వెనక్కి నెట్టిందని చంద్రబాబు ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రజావేదికను కూల్చివేయడంతో విధ్వంసానికి నాంది పలికారని, అమరావతి పనులను నిలిపివేశారని మండిపడ్డారు.

# సంజు శాంసన్ రియల్ ప్లేయర్ : పీఎం మోదీ

ఢిల్లీ, ఏప్రిల్ 03(భారత శక్తి): టీమిండియా స్టార్ బ్యాటర్, కేరళ ఆటగాడు సంజూ శాంసన్‌పై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. ఇటీవల ముగిసిన టీ20 ప్రపంచకప్‌లో శాంసన్ కనబరిచిన అద్భుతమైన ఆటతీరును ఆయన కొనియాడారు. కేరళ కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన ప్రధాని, కీలకమైన నాకౌట్ మ్యాచ్‌లలో శాంసన్ చూపిన ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, పట్టుదల అమోఘమని అన్నారు. జట్టుకు అవసరమైనప్పుడు అత్యుత్తమ ప్రదర్శన చేసేవాడే నిజమైన ఆటగాడని ఆయన అభివర్ణించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ... "ప్రస్తుతం క్రికెట్ సీజన్ నడుస్తోంది. కేరళ ప్రజలు కూడా సంజూ శాంసన్ ప్రదర్శన నుంచి నేర్చుకోవాలి. ప్రపంచకప్‌లో శాంసన్ ఆటతీరును మనం చూశాం. టోర్నమెంట్‌లో కీలకమైన నాకౌట్ దశ వచ్చినప్పుడు, అతని ప్రదర్శన అకస్మాత్తుగా శిఖర స్థాయికి చేరింది. టోర్నీ ఆరంభం నుంచి ముగింపు వరకు అతని ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతూనే ఉన్నాయి. జట్టుకు అతని అవసరం అత్యంత ఎక్కువగా ఉన్నప్పుడు, అత్యుత్తమ ప్రదర్శన ఇచ్చాడు. ఇదే నిజమైన ఆటగాడికి ఉండాల్సిన లక్షణం" అని తెలిపారు. 2026 టీ20 ప్రపంచకప్‌లో భారత్ విజేతగా నిలవడంలో సంజూ శాంసన్ కీలక పాత్ర పోషించాడు. ఈ టోర్నీలో మొత్తం 5 ఇన్నింగ్స్‌లలో 80.25 సగటు, 199.37 స్ట్రైక్ రేట్‌తో 321 పరుగులు సాధించి "ప్లేయర్ ఆఫ్ ది టోర్నమెంట్" అవార్డును గెలుచుకున్నాడు. ఇందులో 27 ఫోర్లు, 24 సిక్సులు ఉన్నాయి. ఈ ప్రదర్శనతో ఒకే టీ20 ప్రపంచకప్ ఎడిషన్‌లో అత్యధిక పరుగులు చేసిన భారత ఆటగాడిగా విరాట్ కోహ్లీ (2014లో 319 పరుగులు) రికార్డును శాంసన్ అధిగమించాడు. టోర్నీ ఆరంభంలో రెండు మ్యాచ్‌లలో పెద్దగా రాణించకపోయినా, సూపర్ 8 దశ నుంచి శాంసన్ చెలరేగిపోయాడు. వెస్టిండీస్‌తో జరిగిన కీలక మ్యాచ్‌లో అజేయంగా 97 పరుగులు చేసి జట్టును గెలిపించాడు. ఆ తర్వాత సెమీఫైనల్‌లో ఇంగ్లండ్‌పై 89, ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై మరో 89 పరుగులతో జట్టు విజయంలో ముఖ్య భూమిక పోషించాడు.

# 2047 నాటికి తెలంగాణను టెక్స్‌టైల్ రాజధానిగా మారుస్తాం

హైదరాబాద్, ఏప్రిల్ 03(భారత శక్తి): 2047 నాటికి తెలంగాణను దక్షిణ ఆసియాకు టెక్స్‌టైల్ రాజధానిగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో జరిగిన ఏషియన్ టెక్స్‌టైల్ కాన్ఫరెన్స్ 2026లో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో తయారైన వస్త్రాలను ప్రపంచంలోని ప్రతి దేశంలో ప్రజలు ధరించేలా చేయాలన్నదే తన ఆశయమని అన్నారు. టెక్స్‌టైల్ రంగంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చే వారికి అన్ని రకాలుగా అండగా ఉంటామని సీఎం భరోసా ఇచ్చారు. పెట్టుబడిదారులకు అవసరమైన భూమి, విద్యుత్, నీరు, రాయితీలతో పాటు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని, అనుమతులు కూడా వేగంగా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. "మీకు విజన్ ఉంటే, మీకు సరైన భాగస్వాములం మేమే. కలిసికట్టుగా ప్రపంచాన్ని మార్చగల టెక్స్‌టైల్ వ్యవస్థను నిర్మిద్దాం" అని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ వస్త్రాలకు ఘనమైన చరిత్ర ఉందని, పోచంపల్లి ఇక్కత్, గద్వాల చీరల నుంచి వరంగల్ దర్రీల వరకు ఎన్నో ప్రత్యేకతలు ఉన్నాయని సీఎం గుర్తుచేశారు. దేశంలోనే అత్యధికంగా నాణ్యమైన పత్తిని ఉత్పత్తి చేస్తున్న రాష్ట్రంగా తెలంగాణకు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉందని తెలిపారు. వరంగల్‌లో ప్రపంచ స్థాయి కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ అందుబాటులో ఉందని వివరించారు. హైదరాబాద్ ఫిల్మ్ ప్రొడక్షన్‌కు హబ్‌గా మారుతోందని, నెట్‌ఫ్లిక్స్ వంటి సంస్థలు ఇక్కడ స్టూడియోలు ఏర్పాటు చేస్తున్నాయని సీఎం అన్నారు. బాలీవుడ్‌తో పాటు ఇప్పుడు హాలీవుడ్ కూడా హైదరాబాద్ వైపు చూస్తోందని, సినిమా పరిశ్రమ ఫ్యాషన్ అవసరాలను స్థానికంగానే తీర్చేలా ప్రోత్సహిస్తామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రంలో గ్రీన్ టెక్స్‌టైల్ హబ్‌లను అభివృద్ధి చేస్తామని, యువతకు, ముఖ్యంగా మహిళలకు నైపుణ్య శిక్షణ ఇస్తామని రేవంత్ రెడ్డి వెల్లడించారు.

# వాట్సాప్‌లో తెలంగాణ సర్కార్ సేవలు

హైదరాబాద్, ఏప్రిల్ 03(భారత శక్తి): 2తెలంగాణలో ప్రభుత్వ పాలనను ప్రజలకు మరింత చేరువ చేసే దిశగా రేవంత్ రెడ్డి సర్కార్ ఒక వినూత్న ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ సేవలు, ధ్రువపత్రాల కోసం మీ సేవ, ఇంటర్నెట్ కేంద్రాల చుట్టూ తిరిగే అవసరం లేకుండా, వాటన్నింటినీ అరచేతిలోని సెల్‌ఫోన్‌లోకి తీసుకొచ్చేందుకు 'వాట్సాప్ చాట్‌బాట్' విధానాన్ని ప్రారంభించింది. ఇందుకోసం ప్రత్యేకంగా 80969 58096 అనే వాట్సాప్ నంబర్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ ఒక్క నంబర్‌తోనే రాష్ట్రంలోని దాదాపు అన్ని ప్రభుత్వ సేవలను పొందేలా 'వన్ స్టాప్ షాప్' తరహాలో దీనిని రూపొందించారు. ప్రజలు ఈ వాట్సాప్ నంబర్‌కు 'Hi' అని మెసేజ్ పంపితే చాలు, వివిధ సేవలతో కూడిన ఒక మెనూ ప్రత్యక్షమవుతుంది. ప్రస్తుతం మీసేవ పోర్టల్‌లో లభించే కులం, ఆదాయం వంటి సర్టిఫికెట్లకు దరఖాస్తు చేసుకోవడం, వాటి స్టేటస్ తెలుసుకోవడం, మున్సిపల్ పన్నులు చెల్లించడం వంటి సేవలు అందుబాటులో ఉన్నాయి. వీటితో పాటు రెవెన్యూ, విద్యుత్, పౌరసరఫరాల శాఖలకు సంబంధించిన కీలక సమాచారం కూడా పొందవచ్చు. ఇటీవల ఇంటర్, పదో తరగతి, ఇతర ప్రవేశ పరీక్షల హాల్ టికెట్లను కూడా ఇదే వాట్సాప్ ద్వారా అందించి ప్రభుత్వం విజయవంతంగా పరీక్షించింది. గతంలో వేర్వేరు ప్రభుత్వ శాఖలకు వేర్వేరు వెబ్ పోర్టళ్లు ఉండటంతో ప్రజలు తీవ్ర గందరగోళానికి గురయ్యేవారు. ఈ సమస్యకు పరిష్కారంగా అన్ని సేవలను ఒకే గొడుగు కిందకు తెచ్చే ఈ ఇంటిగ్రేటెడ్ విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ఫిర్యాదుల నమోదు నుంచి సర్టిఫికెట్ల జారీ వరకు అన్నీ ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా పాలనలో పారదర్శకత, వేగం పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. రానున్న రోజుల్లో ఈ వాట్సాప్ చాట్‌బాట్ సేవలను మరింత విస్తరించాలని అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు వంటి ప్రభుత్వ సంక్షేమ పథకాలకు దరఖాస్తు చేసుకోవడం, అర్హతలు తెలుసుకోవడం, రేషన్ కార్డులు, పెన్షన్ల వివరాలు కూడా దీనికి అనుసంధానించనున్నారు. లబ్ధిదారుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేసే నగదు వివరాలను కూడా వాట్సాప్ మెసేజ్ ద్వారా అందించే ఏర్పాట్లు చేస్తున్నారు. అంతేగాక భవిష్యత్తులో రాష్ట్ర స్థాయి ఉద్యోగ నియామక పరీక్షల హాల్ టికెట్లు, ఫలితాలను కూడా ఇదే వేదికగా అందించాలని ప్రభుత్వం యోచిస్తోంది. ప్రభుత్వ అధికారిక సందేశాలు, అలర్ట్‌లు కూడా ఇకపై ఇదే నంబర్ ద్వారా ప్రజలకు చేరనున్నాయి.

# ఇరాన్ 'హిట్ లిస్ట్' గల్ఫ్ దేశాల్లో వణుకు!

టెహ్రాన్/వాషింగ్టన్, ఏప్రిల్ 03, ఇరాన్‌లోని అతిపెద్ద, అత్యంత కీలకమైన వంతెనను అమెరికా ధ్వంసం చేసిందన్న వార్తల నేపథ్యంలో.. ప్రతీకార చర్యలకు దిగుతామంటూ టెహ్రాన్ తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. ఈ క్రమంలో గల్ఫ్ దేశాల్లోని 8 ప్రధాన వంతెనలను లక్ష్యంగా చేసుకున్నట్లు ఓ 'హిట్‌లిస్ట్'ను విడుదల చేసింది. ఇరాన్‌లోని B1 వంతెనపై అమెరికా దాడులు జరిపిందని, అది కూలిపోయిందని వార్తలు వచ్చాయి. ఈ ఘటన తర్వాత అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ "ఇంకా ముందుంది" (More to follow) అని హెచ్చరించడం ఉద్రిక్తతలను మరింత పెంచింది. దీనికి ప్రతిస్పందనగానే ఇరాన్ ప్రభుత్వ మీడియా ఈ హిట్‌లిస్ట్‌ను ప్రకటించింది. ఇరాన్ లక్ష్యంగా చేసుకున్న వంతెనల జాబితాలో గల్ఫ్ ప్రాంతంలోని అత్యంత వ్యూహాత్మకమైన నిర్మాణాలు ఉన్నాయి. వాటిలో సౌదీ అరేబియా బహ్రెయిన్‌లను కలిపే కింగ్ ఫహద్ కాజ్‌వే, అబుదాబిలోని షేక్ జాయెద్ బ్రిడ్జ్, దోహాలోని కతారా బ్రిడ్జ్, కువైట్‌లోని షేక్ జాబర్ అల్‌అహ్మద్ అల్‌సబా కాజ్‌వే ఉన్నాయి. వీటితో పాటు ఒమన్, ఇతర గల్ఫ్ దేశాల్లోని మరికొన్ని కీలక వంతెనలు కూడా ఈ జాబితాలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ వంతెనలపై దాడి జరిగితే గల్ఫ్ దేశాల మధ్య రవాణా వ్యవస్థ స్తంభించిపోవడమే కాకుండా ప్రపంచ చమురు సరఫరా, ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అమెరికా తమ మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకుంటే, తాము కూడా గల్ఫ్‌లోని అమెరికా మిత్రదేశాల వంతెనలను ధ్వంసం చేస్తామని ఇరాన్ పరోక్షంగా హెచ్చరించినట్లయింది.

# కేరళలో రేవంత్ ప్రచారంపై కిషన్ రెడ్డి ఫైర్!

హైదరాబాద్, ఏప్రిల్ 03(భారత శక్తి): ఆరు గ్యారెంటీల విషయంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేరళ ఎన్నికల ప్రచారం సందర్భంగా గొప్పలు పలికారని, ముమ్మందు తెలంగాణలోనూ ఇదే తరహా మాటలు చెప్పే ప్రమాదం ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఇటీవల రేవంత్ రెడ్డి కేరళ ఎన్నికల ప్రచారంలో పాల్గొని, బీజేపీపై విమర్శలు గుప్పించారు. అదే సమయంలో తెలంగాణలో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ఈ నేపథ్యంలో కిషన్ రెడ్డి స్పందిస్తూ, కేరళ ఎన్నికల ప్రచారంలో బీజేపీపై ముఖ్యమంత్రి తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. ఆరు గ్యారెంటీల పేరుతో తెలంగాణలో అధికారంలోకి వచ్చిందని గుర్తు చేశారు. కానీ రెండున్నరేళ్లు కావొస్తున్నా ఎన్ని హామీలు నెరవేర్చిందో చెప్పాలని నిలదీశారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చి ఏం చేశారని రేవంత్ రెడ్డి కేరళకు వెళ్లి గొప్పలు చెప్పుకుంటున్నారని ప్రశ్నించారు. తెలంగాణ వచ్చాక పదేళ్ల పాటు కేసీఆర్ ప్రజలను మోసం చేస్తే, ఇప్పుడు రేవంత్ రెడ్డి కూడా అదే పని చేస్తున్నారని ఆరోపించారు. బీసీలకు ఏదో చేశామని కాంగ్రెస్ పార్టీ చెబుతోందని, అదేమిటో చెప్పాలని ప్రశ్నించారు. హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని దుయ్యబట్టారు.

# ఇంధన కొరతతో 4 గంటలకే ఆఫీస్ క్లోజ్.. బంగ్లాదేశ్ కీలక నిర్ణయాలు

బంగ్లాదేశ్, ఏప్రిల్ 03: ఇంధన కొరత కారణంగా బంగ్లాదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతల నేపథ్యంలో ఇంధన కొరత కొనసాగుతున్నందున దుకాణాలు, షాపింగ్ మాల్స్, బ్యాంకులు, కార్యాలయాల పని సమయాన్ని కుదిస్తూ బంగ్లాదేశ్ ప్రధాని తారిఖ్ రెహ్మాన్ నేతృత్వంలో నిర్వహించిన మంత్రి వర్గ సమావేశం నిర్ణయించింది. అన్ని దుకాణాలు, షాపింగ్ మాల్స్ సాయంత్రం 6 గంటలకే మూసివేయాలని ఆదేశాలు జారీ చేసింది. కార్యాలయాల్లో పని గంటలను కూడా గంట తగ్గించింది. ఇక మీదట సాయంత్రం ఐదు గంటలకు బదులు 4 గంటలకు కార్యాలయాలు మూసివేయాలని ఆదేశించింది. బ్యాంకింగ్ లావాదేవీలు కూడా ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకే నిర్వహిస్తారు. సాయంత్రం 4 గంటలకు బ్యాంకులు మూతబడనున్నాయి. అయితే హోటళ్లు, ఫార్మసీలు, అత్యవసర సేవలు, నిత్యావసర వస్తు మార్కెట్లకు మాత్రమే ఈ ఆంక్షల నుంచి మినహాయింపు ఉంది. ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో బంగ్లాదేశ్‌కు భారత్ 5,000 టన్నుల డీజిల్‌ను సరఫరా చేసింది. రాబోయే నాలుగు నెలల్లో 50,000 మెట్రిక్ టన్నుల డీజిల్‌ను సరఫరా చేయాలని భారత ప్రభుత్వాన్ని బంగ్లాదేశ్ అభ్యర్థించింది. ఆ దేశ విన్నపాన్ని పరిశీలిస్తున్నట్లు భారత్ తెలిపింది.

# కార్బైడ్ మామిడిపై సజ్జనార్ హెచ్చరిక

హైదరాబాద్, ఏప్రిల్ 03(భారత శక్తి): వేసవి వచ్చిందంటే చాలు, పండ్లలో రారాజైన మామిడి పండ్ల కోసం అందరూ ఎదురుచూస్తుంటారు. అయితే, మార్కెట్లో కంటికి ఇంపుగా కనిపించే ఈ పండ్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ హెచ్చరించారు. కాల్షియం కార్బైడ్ వంటి రసాయనాలతో కృత్రిమంగా పండిస్తున్న మామిడి పండ్లతో తస్మాత్ జాగ్రత్త అంటూ ఆయన సోషల్ మీడియా వేదికగా ప్రజలకు కీలక సూచనలు చేశారు. కొందరు స్వార్థపరులైన వ్యాపారులు, కేవలం కాసుల కక్కుర్తితో ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సహజ సిద్ధంగా కాకుండా, కాల్షియం కార్బైడ్ వంటి ప్రమాదకర రసాయనాలను ఉపయోగించి మామిడి కాయలను పండ్లుగా మారుస్తున్నారని ఆరోపించారు. రోడ్డు పక్కన నిగనిగలాడుతూ, ఒకే రకమైన పసుపు పచ్చ రంగులో ఆకర్షణీయంగా కనిపించే పండ్లను చూసి మోసపోవద్దని సూచించారు. సహజంగా పండిన పండు అన్నిచోట్లా ఒకే రంగులో ఉండదని, కానీ రసాయనాలతో పక్వానికి తెచ్చిన పండు పైన పసుపుగా ఉన్నా లోపల పచ్చిగా, రుచిహీనంగా ఉంటుందని వివరించారు. ఇలాంటి కల్తీ పండ్లను తినడం ప్రాణాంతకం కాగలదని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారని సజ్జనార్ తెలిపారు. వీటిని తినడం వల్ల తక్షణమే గొంతు మంట, కడుపులో వికారం, వాంతులు, విరేచనాలు వంటి సమస్యలు వస్తాయని పేర్కొన్నారు. అంతేకాకుండా, ఈ రసాయనాలు శరీరంలోకి చేరడం వల్ల దీర్ఘకాలంలో నాడీ వ్యవస్థ తీవ్రంగా దెబ్బతినే ప్రమాదం ఉందని, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు కూడా తలెత్తవచ్చని వివరించారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే ఇలాంటి కల్తీ వ్యాపారాలపై హైదరాబాద్ పోలీస్ విభాగం ఉక్కుపాదం మోపుతోందని సజ్జనార్ స్పష్టం చేశారు. ఇప్పటికే హెచ్‌ఫాస్ట్ (హైదరాబాద్ ఫుడ్ అడల్టరేషన్ సర్వైలెన్స్ టీమ్) బృందాలు నగరంలో విస్తృతంగా తనిఖీలు నిర్వహిస్తున్నాయని, నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పండ్ల రూపాన్ని చూసి కాకుండా, సహజత్వాన్ని గమనించి కొనుగోలు చేయాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. అసాధారణ రంగు, రసాయన వాసన, వింత రుచి ఉన్న పండ్లకు దూరంగా ఉండాలన్నారు. ఎక్కడైనా కల్తీ మామిడి పండ్లను విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే వెంటనే డయల్ 100కు గానీ, హెచ్‌ఫాస్ట్ వాట్సాప్ నంబర్ 8712661212కు గానీ ఫిర్యాదు చేయాలని కోరారు.

# అమెరికా ఎఫ్–35 యుద్ధ విమానం కూల్చివేత?

అమెరికా, ఏప్రిల్ 03: ఇరాన్ గగనతలంలో తమ ఎఫ్35 ఫైటర్ జెట్ కూలిపోవడంతో, అందులోని పైలట్‌ను కాపాడేందుకు అమెరికా ముమ్మర ప్రయత్నాలు చేస్తోందని ఇరాన్ మీడియా సంస్థ తస్నిమ్ న్యూస్ ఏజెన్సీ వెల్లడించింది. పశ్చిమ ఇరాన్‌లోని కోగిలుయే, బోయర్‌అహ్మద్ ప్రావిన్సులలో అమెరికా దళాలు శుక్రవారం నుంచి గాలింపు చర్యలు చేపట్టాయని తెలిపింది. బ్లాక్ హాక్ హెలికాప్టర్లు, సీ130 హెర్క్యులస్ విమానాలతో గాలిస్తున్నప్పటికీ, ఇప్పటివరకు వారి ప్రయత్నాలు ఫలించలేదని ఈ మేరకు ఓ కథనాన్ని ప్రచురించింది. సెంట్రల్ ఇరాన్‌లో తమ అధునాతన రక్షణ వ్యవస్థతో అమెరికాకు చెందిన రెండో ఎఫ్35 ఫైటర్ జెట్‌ను కూల్చివేసినట్లు ఇరాన్ ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (ఐఆర్జీసీ) శుక్రవారం ప్రకటించింది. లేకెన్‌హీత్ స్క్వాడ్రన్‌కు చెందిన ఈ యుద్ధ విమానం పూర్తిగా ధ్వంసమై కూలిపోయిందని తెలిపింది. అయితే, దాడి నుంచి తప్పించుకున్న పైలట్ పారాచూట్ సాయంతో ఇరాన్ భూభాగంలోనే ల్యాండ్ అయినట్లు సమాచారం. పైలట్ బతికే ఉంటాడని భావిస్తున్న అమెరికా, అతడిని ఇరాన్ సరిహద్దుల నుంచి బయటకు తీసుకురావాలని చూస్తోందని వార్తలు వస్తున్నాయి. అయితే, ఆ పైలట్‌ను ఇరాన్ సైనిక దళాలు ఇప్పటికే అదుపులోకి తీసుకుని ఉండవచ్చని కొన్ని వర్గాలు చెబుతున్నట్లు తస్నిమ్ తన కథనంలో పేర్కొంది. గత వారం కూడా ఓ అమెరికా ఎఫ్16 ఫైటర్ జెట్‌ను, ఎంక్యూ9 రీపర్ డ్రోన్‌ను కూల్చివేసినట్లు ఐఆర్జీసీ ప్రకటించడం తెలిసిందే. ఫిబ్రవరి 28 నుంచి ఇరాన్‌పై అమెరికాఇజ్రాయెల్ సంయుక్తంగా దాడులు చేస్తుండగా, ఇరాన్, దాని మిత్రపక్షాలు కూడా మధ్యప్రాచ్యంలోని అమెరికా, ఇజ్రాయెల్ స్థావరాలపై ప్రతిదాడులకు దిగుతున్నాయి. ఈ క్రమంలోనే తాజా ఘటన చోటుచేసుకుంది.

# మల్కాజిగిరి బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా విశిష్ట సేవలు

**: అడ్వకేట్ సాయి సారిష్ రావుకు సత్కారం**



కాప్రా, ఏప్రిల్ 3 : (భారత్ శక్తి) మల్కాజిగిరి బార్ అసోసియేషన్ తరపున అడ్వకేట్ జి. సాయి సారిష్ రావు గారికి ప్రశంసాపత్రం (అప్రిసియేషన్ అవార్డు) ప్రదానం చేయడం జరిగింది. అసోసియేషన్‌లో ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా ఆయన అందించిన నిబద్ధతతో కూడిన సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం అందజేశారు. న్యాయవృత్తి పట్ల అంకితభావంతో పాటు, సంఘ అభివృద్ధికి ఆయన చేసిన కృషి విశేషమని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. న్యాయవాదుల సంక్షేమం, సమస్యల పరిష్కారం, సంఘ ఐక్యత పెంపొందింపులో ఆయన కీలక పాత్ర పోషించారని కొనియాడారు. యువ న్యాయవాదులకు మార్గదర్శకత్వం వహిస్తూ, సంఘ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించడంలో ఆయన చూపిన నాయకత్వం ప్రశంసనీయం అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గౌరవనీయ అదనపు జిల్లా న్యాయమూర్తి శ్రీ తిరుపతి గారు అవార్డును ప్రదానం చేసి, అడ్వకేట్ సాయి సారిష్ రావు గారి సేవలను అభినందించారు. న్యాయరంగంలో ఆయన మరింత ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ అవార్డు ఆయన సేవలకు లభించిన గౌరవప్రదమైన గుర్తింపుగా నిలుస్తుందని, భవిష్యత్తులో కూడా ఇలాగే సేవలు కొనసాగించాలని అసోసియేషన్ సభ్యులు ఆశాభావం వ్యక్తం చేశారు.



# చైతన్యంతోనే రాజ్యాధికారం సాధ్యం

* **డబ్బు రాజకీయాలను తిప్పికొట్టాలి**
* **తెలంగాణలో అధికంగా నష్టపోయింది బీసీలే: దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణలో మధుయాష్కి గౌడ్.**

ఎల్బీనగర్, ఏప్రిల్ 3 భారత శక్తి: డబ్బు, వ్యాపారమయమైన రాజకీయాలను కేవలం రాజకీయ చైతన్యంతోనే తిప్పికొట్టగలమని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ అన్నారు. ఐక్యత, చైతన్యం ద్వారానే బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా ఎదగగలరని ఆయన పేర్కొన్నారు. కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో ఎల్బీనగర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని శుక్రవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కొమరయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

**పోరాట స్ఫూర్తితో ముందుకు..**

అనంతరం ఎస్కే గార్డెన్స్‌లో జరిగిన సమావేశంలో మధుయాష్కి మాట్లాడుతూ.. నిజాం అరాచక పాలన, దేశ్‌ముఖ్‌ల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణత్యాగం చేసిన దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో బహుజనులు రాజకీయంగా చైతన్యం కావాలని పిలుపునిచ్చారు. "ప్రస్తుత రాజకీయాల్లో డబ్బు ప్రభావం పెరిగిపోయింది. దానిని తట్టుకునే ఆర్థిక స్తోమత బీసీలకు లేదు. అందుకే కేవలం చైతన్యం ద్వారానే రాజ్యాధికారం సాధించుకోవాలి" అని సూచించారు.

**పదేళ్ల పాలనలో బీసీలకు అన్యాయం**

తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర పోరాటంలో ప్రాణాలు కోల్పోయి, అన్ని రకాలుగా నష్టపోయింది బీసీలేనని యాష్కి ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రం వచ్చాక కూడా బీసీలకు ఒరిగింది ఏమీ లేదన్నారు. "గడిచిన పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో బీసీలకు గొర్రెలు, బర్లు ఇచ్చి సరిపెట్టారు. పాలకులు మాత్రం వేల కోట్లు దోచుకున్నారు. చైతన్యం లేకపోవడం వల్లే బీసీలు ఎన్నికల్లో నిలబడితే గెలిపించుకోలేని పరిస్థితులు ఉన్నాయి" అని విమర్శించారు.

* **కుల సంఘాల్లోని దోపిడీదారులను గుర్తించాలి**

కుల సంఘాల్లో ఉండే దోపిడీదారులను గుర్తించి పక్కన పెట్టినప్పుడే సంఘం, కులం బలపడతాయని మధుయాష్కి పేర్కొన్నారు. గతంలో రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ హయాంలో కల్లు దుకాణాలను బంద్ చేస్తే, తాను నిజాం కాలేజీలో సభ పెట్టి పోరాడానని గుర్తుచేశారు. కుల సంఘాల భవనాలను ప్రైవేటు కార్పొరేట్ విద్యాసంస్థలకు ఇవ్వడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇలాంటి వ్యాపార ధోరణిని ప్రతినిధులు చైతన్యంతో అడ్డుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవైసీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేష్ కురుమ, ఎల్బీనగర్ నియోజకవర్గ అధ్యక్షుడు మల్లేష్ కురుమ, బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కనకాల శ్యాం కురుమ, నాయకులు రవికుమార్, గౌడ్ రాజకుమార్, రావుల ఐలయ్య, పాశం అశోక్ గౌడ్, నేలపాటి రామారావు, బుడ్డ సత్యనారాయణ, వేణుగోపాల్ యాదవ్, రేణు గౌడ్, శరత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఐపీఎల్: ఉప్పల్ స్టేడియం రక్షణ చర్యలను సూచించిన ఇన్చార్జి సిపి సుధీర్ బాబు

* **భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన ఇన్-చార్జ్ సీపీ**
* **3 వేల మందితో బందోబస్తు.. అర్ధరాత్రి వరకు మెట్రో సేవలు.**



ఉప్పల్, ఏప్రిల్ 03 (భారత శక్తి) : నగరంలో ఐపీఎల్ 2026 క్రికెట్ కోలాహలం మొదలుకానున్న నేపథ్యంలో ఉప్పల్ వేదికగా సాగే సమరానికి సర్వం సిద్ధమైంది. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో భద్రతా ఏర్పాట్లను ఇన్‌చార్జ్ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు (IPS) స్వయంగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. క్రీడాభిమానులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా, కట్టుదిట్టమైన భద్రత మధ్య మ్యాచ్‌లు నిర్వహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

* **అంచెలంచెలుగా భద్రత.. నిఘా నీడలో మైదానం**



>> స్టేడియం పరిసరాల్లో భద్రతపై సీపీ సుధీర్ బాబు ప్రత్యేక దృష్టి సారించారు. సుమారు 3,000 మంది పోలీసులతో భారీ బందోబస్తును మోహరిస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

>> ప్రత్యేక దళాలు: ఆక్టోపస్, స్పెషల్ బ్రాంచ్, క్రైమ్ టీమ్స్ రంగంలోకి దిగుతున్నాయి.

>> కెమెరా నిఘా: స్టేడియం లోపల, వెలుపల కలిపి మొత్తం 450 సీసీటీవీ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ ఉంటుంది. వీటిని కమాండ్ కంట్రోల్ రూమ్‌కు అనుసంధానించారు.

>> మహిళా రక్షణ: మహిళా ప్రేక్షకుల భద్రత కోసం షీ టీమ్స్ నిరంతరం నిఘా ఉంచుతాయి.

**ప్రయాణ ఇబ్బందులు లేకుండా చర్యలు**

>> ట్రాఫిక్ నియంత్రణపై సీపీ కీలక ఆదేశాలు జారీ చేశారు. మ్యాచ్ ముగిసిన తర్వాత ప్రేక్షకులు క్షేమంగా ఇళ్లకు చేరుకునేలా మెట్రో రైలు సర్వీసులను అర్ధరాత్రి వరకు పొడిగించాలని అధికారులను కోరారు. ప్రేక్షకులు వీలైనంత ముందుగానే స్టేడియానికి చేరుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని విజ్ఞప్తి చేశారు.

**ప్రేక్షకులు గమనించండి.. ఇవి నిషిద్ధం!**

>> స్టేడియంలోకి ప్రవేశించే వారు కింది వస్తువులను వెంట తీసుకురావద్దని సీపీ సుధీర్ బాబు స్పష్టం చేశారు:

>> ఎలక్ట్రానిక్స్: ల్యాప్‌టాప్‌లు, కెమెరాలు, పవర్ బ్యాంకులు.

>> ఆహార పానీయాలు: నీళ్ల సీసాలు, బయటి తినుబండారాలు.

>> అపాయకర వస్తువులు: హెల్మెట్లు, బ్యాగులు, బ్యానర్లు, సిగరెట్లు, లైటర్లు, అగ్గిపెట్టెలు మరియు పదునైన వస్తువులు.

>> "క్రీడా స్ఫూర్తిని చాటుతూ క్రికెట్ అభిమానులు పోలీసులకు సహకరించాలి. భద్రతా తనిఖీలకు లోబడి, ప్రశాంతంగా మ్యాచ్‌లను ఆస్వాదించాలి."


**— సుధీర్ బాబు, ఇన్‌చార్జ్ సి.పి**

# జీహెచ్ఎంసీ వార్షిక టౌన్ ప్లానింగ్ నివేదిక..

* **2025-26లో 17,957 నిర్మాణ, లేఅవుట్ అనుమతులు**
* **రూ.1,172 కోట్ల ఆదాయం.. పెరిగిన పారదర్శకత.**




హైదరాబాద్, ఏప్రిల్ 3 (భారత శక్తి): నగరంలో భవన నిర్మాణ అనుమతుల ప్రక్రియ వేగవంతమైంది. 'బిల్డ్ నౌ' (BuildNow) పోర్టల్ అందుబాటులోకి వచ్చిన తర్వాత అనుమతుల మంజూరులో పారదర్శకత పెరగడమే కాకుండా, జీహెచ్ఎంసీ ఖజానాకు భారీగా ఆదాయం సమకూరింది. 202526 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 17,957 నిర్మాణ, లేఅవుట్ అనుమతులను జారీ చేసినట్లు జీహెచ్ఎంసీ శుక్రవారం ఒక ప్రకటనలో వెల్లడించింది.



**GHMC - TOWN PLANNING**
**PRESS RELEASE**

**FINANCIAL YEAR (2025-2026)**

Issue of building permissions / occupancy certificates and layout (open plots) and gated community are processed through the BuildNow portal. The BuildNow portal was officially launched in the month of March 2025 by the Hon'ble Chief Minister.

The process of applications is done in the following categories:

**Instant Registration:** For all Individual residential buildings of plot area upto 75 sq. yds. and height upto 7 mtrs. (G+1 floor). Post verification is carried thereafter for issue of work commencement letter.

**Instant Approval:** For all Individual residential buildings of plot area above 75 sq. yds. and upto 600 sq. yds. and height upto 10 mtrs., Post verification is carried thereafter for issue of work commencement letter.

**Single Window System:** For all residential building of plot area above 500 sq. mtrs. and/or height above 10 mtrs. and all non-residential buildings (High Rise Buildings, Group Development Schemes, Apartment complexes, Multiplexes, non-residential buildings and other such constructions which require multiple NOCs irrespective of plot area and height).

In the financial year 2025-2026; **17957** building / layout permissions and occupancy certificates have been issued.

**Corporation Wise building / layout permissions and occupancy certificates issued:**

| Category | Number of Approvals |
|---|---|
| GHMC | 5755 |
| CMC | 5403 |
| MMC | 6799 |
| **TOTAL** | **17957** |

**Category wise details of permissions issued are as below:**

| Category | Building Permission Approved |
|---|---|
| Instant Registration | 972 |
| Instant Approval | 12014 |
| Single Window | 2515 |
| Layout with Housing & Open Plots | 29 |
| **TOTAL** | **15536** |

**2427** number of Occupancy Certificates have been issued.

Revenue accrued through permissions / occupancy certificate is **Rs.1172.08 crores** which has surpassed the previous year revenue of Rs.1138.44 crores.

**Corporation Wise Revenue received:**

| Category | Revenue (Rs. in Crores) |
|---|---|
| GHMC | 436.47 |
| CMC | 538.09 |
| MMC | 198.24 |
| **TOTAL** | **1172.08** |

**Place: Hyderabad**
**Date: 03.04.2026**

**Commissioner, GHMC**

* **ఒక్క ఏడాదిలోనే 15 వేలకు పైగా పర్మిషన్లు**

గత ఏడాది మార్చిలో ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభమైన బిల్డ్ నౌ పోర్టల్ ద్వారా అప్లికేషన్లను ఇన్‌స్టంట్ రిజిస్ట్రేషన్, ఇన్‌స్టంట్ అప్రూవల్, సింగిల్ విండో విధానాల్లో పరిశీలించి అనుమతులు ఇస్తున్నారు. మొత్తం నిర్మాణ అనుమతులు: 15,536, ఇన్‌స్టంట్ అప్రూవల్: 12,014, సింగిల్ విండో: 2,515
ఇన్‌స్టంట్ రిజిస్ట్రేషన్: 972
లేఅవుట్ అనుమతులు: 29
రూ. 1,172 కోట్ల ఆదాయం

నిర్మాణ అనుమతులు, ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ల (OC) ద్వారా గత ఆర్థిక సంవత్సరంలో రూ.1,172.08 కోట్ల ఆదాయం లభించింది. 202425 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన రూ.1,138.44 కోట్లతో పోలిస్తే ఇది స్వల్ప వృద్ధిని నమోదు చేసింది. వీటితో పాటు ఏడాది కాలంలో 2,427 ఆక్యుపెన్సీ సర్టిఫికెట్లను కార్పొరేషన్ జారీ చేసింది.

**కార్పొరేషన్ల వారీగా వసూళ్లు (కోట్లలో):**

| కార్పొరేషన్ | వసూలైన మొత్తం |
|---|---|
| సిఎంసీ (CMC) | రూ. 538.09 కోట్లు |
| జీహెచ్ఎంసీ (GHMC) | రూ. 436.47 కోట్లు |
| ఎంఎంసీ (MMC) | రూ. 198.24 కోట్లు |

డిజిటల్ విధానంలో అనుమతులు ఇస్తుండటంతో దళారుల బెడద తగ్గిందని, సామాన్యులకు త్వరితగతిన అనుమతులు లభిస్తున్నాయని అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# భైంసాలో దాడి కేసు

## నలుగురు అరెస్ట్, ముగ్గురిపై కేసు నమోదు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 03 (భారత శక్తి): భైంసా పట్టణంలో శాంతిభద్రతలకు భంగం కలిగించిన దాడి ఘటనలో పోలీసులు వేగంగా స్పందించి నలుగురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. మరో ముగ్గురిపై కేసు నమోదు చేశారు.



**ఘటన వివరాలు:**

పట్టణంలోని ఓ వైన్ షాప్ వద్ద ఇద్దరు నిందితులు మరో ఇద్దరిని పిలిపించుకుని ముగ్గురు వ్యక్తులపై కర్రలు, రాళ్లతో దాడి చేసి గాయపరిచారు.
పోలీసుల దర్యాప్తు:
బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు సీసీటీవీ ఫుటేజ్, సాక్షుల వివరాల ఆధారంగా నిందితులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.

**అరెస్ట్ అయిన నిందితులు:**

* ఎ 1: మొహమ్మద్ ఉసామా (24 సంవత్సరాలు)
* ఎ 2: షేక్ ఆసిఫ్ (21 సంవత్సరాలు)
* ఎ 3: మొహమ్మద్ ఇబ్రాహీం (21 సంవత్సరాలు)
* ఎ 4: సమీరుద్దీన్ (23 సంవత్సరాలు)
* ఎ 5: మొహమ్మద్ ఇర్ఫాన్ A6: మొహమ్మద్ సాహిల్
* ఎ 7: ఎస్.కె. ఉమర్ లను అరెస్ట్ చేశారు.
* మొహమ్మద్ ఇర్ఫాన్, మొహమ్మద్ సాహిల్, ఎస్.కె. ఉమర్‌లపై కేసులు నమోదు చేశారు.

**నమోదైన చట్టపరమైన సెక్షన్లు:**

* ఈ కేసులో నిందితులపై భారతీయ దండన చట్టం (ఐపీసీ ) కింద పలు సెక్షన్లు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. వాటిలో ముఖ్యంగా:
* సెక్షన్ 147 (అల్లర్లు)
* `సెక్షన్ 148 (ప్రాణాంతక ఆయుధాలతో అల్లర్లు)
* సెక్షన్ 324 (ప్రమాదకర ఆయుధాలతో గాయపరిచినట్లు)
* సెక్షన్ 506 (బెదిరింపులు)
* సెక్షన్ 34 (సామూహిక ఉద్దేశం)

**పోలీసుల హెచ్చరిక:**

ఈ సందర్భంగా భైంసా ఇంచార్జి ఏఎస్పీ సాయి కిరణ్ మాట్లాడుతూ, చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిని ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఈ కేసును త్వరితగతిన ఛేదించిన పోలీసు బృందాన్ని జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల అభినందించారు.

### బాసర ఐఐఐటీ విద్యార్థులతో కలిసి భోజనం చేసిన

# జిల్లా ఇంచార్జి మంత్రి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 03 (భారత శక్తి): బాసరలోని ఐఐఐటీ (రాజీవ్ గాంధీ యూనివర్సిటీ ఆఫ్ నాలెడ్జ్ టెక్నాలజీస్)ను సందర్శించిన జిల్లా ఇంచార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్, వైస్ ఛాన్సిలర్ గోవర్ధన్ ఇంకా ఇతర అధికారులు విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.



Printed, Published and Owned by Kesaram Penta Reddy on behalf of Sri Muktheswara Publications, Printed and Published from Sri Muktheswara Publications, Plot No.31, Road No.5, Mallikarjunanagar Colony, Sagar Ring Road Bairamalguda,Hyderabad - 500079, Telangana. Tel: 040-24044446, Fax: 040-24054446, Cell: 9440265569 Email: bharathasakti@gmail.com, RNI No. APTEL/2006/17880, Editor: Kesaram Penta Reddy.